ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తిరుపతి fb.com/vaartha
PUBLISHED FROM TIRUPATHI, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL,ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 347, పేజీలు : 10+4 వెల : 6.50



అంబరాన్నంటిన జల్లి కట్టు సంబరాలు 3లో
షర్మిలకు పిసిసి బాధ్యతతో కాంగ్రెస్‌లో మంచి జోష్ 6లో




Government of India
మరింత సమాచారం కొరకు స్కాన్ చేయండి
మన సంకల్పం వికసిత భారత్
మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
సులభతర వ్యాపార పద్ధతులతో సాధ్యమౌతున్న వేగవంతమైన అభివృద్ధి
అంతర్గత జలమార్గాలపై వస్తు రవాణా 7 రెట్లు పెరిగింది,
ప్రధాన ఓడరేవుల్లో నిర్వహణ సామర్థ్యం రెట్టింపు అయింది

CBC 22201/13/0162/2324


# 'నాసిన్'కు అంతర్జాతీయ ఖ్యాతి

## రామరాజ్యం మనందరికీ ఆదర్శం
## ఐటి చెల్లింపులు సరళం చేశాం
## 503 ఎకరాలలో ఏర్పాటు చేసిన నాసిన్ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ
## హాజరైన కేంద్రమంత్రి సీతారామన్, గవర్నర్ నజీర్, సిఎం జగన్



మంగళవారం 'నాసిన్' ప్రారంభోత్సవ వేదికపై ప్రధానితో చర్చిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగోన్మహన్ రెడ్డి, చిత్రంలో గవర్నర్ నజీర్

**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 16, ప్రభతవార్త ప్రతినిధి:** ధర్మానికి నిస్పక్షపాత విధానాలకు, పరిపాలన దక్షతకు రాముడు మారు పేరని, రామరాజ్యమే మనందరికీ ఆదర్శమని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి పేర్కొన్నారు. మంగళవారం శ్రీసత్యసాయ జిల్లా పాలసముద్రం వద్ద నూతనంగా 503 ఎకరాలలో 1500 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ నాసిన్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కష్టమ్స్, ఇన్‌డైరెక్టర్ ట్యాక్స్ అండ్ నార్కోటిక్స్) కేంద్రాన్ని ప్రధాని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తొలుత మధ్యాహ్నం 12:50 గంటలకు శ్రీసత్యసాయి విమానాశ్రయంలో ప్రధానికి ఘన స్వాగతం లభించింది. అక్కడి నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో లేపాక్షి కేంద్రానికి చేరుకున్నారు. అక్కడ ప్రధానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ప్రధాని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ విశిష్టతలను అడిగి తెలుసుకున్నారు. అటు పిమ్మట నాసిన కేంద్రం ప్రారంభోత్స వానికి ప్రత్యేక హెలీకాప్టర్‌లో చేరుకున్నారు. ఐఎఎస్, ఐపిఎస్‌లకు శిక్షణ ఇచ్చే తరహాలోనే ఈ నాసిన్ కేంద్రం నందు ఐఆర్‌ఎస్‌లకు ఎంపికయ్యే వారికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, శ్రీసత్య సాయి జిల్లాలో మహా స్వతాంత్ర సేనాని పద్మశ్రీ కల్లూరి సుబ్బారావు, ప్రసిద్ధ తోలు బొమ్మల కళాకారుడు దళావాయి చలపతి రావు, విజయనగర సామ్రాజ్యం యొక్క ప్రాశస్త్యాన్ని కొనియాడారు. ప్రముఖులైన అయోధ్యలో రామమందిరం ప్రారంభించే ముందు లేపాక్షిలోని వీరభద్రుని ఆలయాన్ని సందర్శించడం శుభపరిణామమన్నారు. మన అధికారులు రాముడిని ప్రేరణగా తీసుకో వాలన్నారు. ఇప్పుడు దేశమంతా రామమయం అయ్యిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ నాసిన్ కేంద్రం వెలుగొందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అధర్మంగా నాకు అధికారం దక్కినా నేను స్వీకరించనని, అక్రమంగా దక్కే అధికారాన్ని ఎవరైనా కానీ స్వీకరించవద్దని రాముడు చెప్పాడన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌కి నాసిన్ వంటి సంస్థలతో చాలా ప్రయోజనం ఉంటుందన్నారు. అంతర్జాతీయ స్థానంలో భారత్ వాణిజ్య విధానానికి మంచి పేరు ఉందన్నారు. భారతీయ చారిత్రక పురాతన వైభవానికి ప్రత్యక్ష ఆనవాళ్లు లేపాక్షి అద్భుత కళాఖండాలన్నారు. భారతీయపురాతన చారిత్రక, వారసత్వ సంపదను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దృష్టి సారిస్తున్నదన్నారు. 2014లో రెండు లక్షల వరకే ఇన్‌కంట్యాక్స్ లేకుండే ఉండేది, మేము అధికారంలోకి వచ్చాక 2 లక్షల నుండి 7 లక్షల వరకు దాని పరిమితి పెంచామి, తద్వారా దేశ ప్రజలకు 2.50 లక్షల కోట్ల ట్యాక్స్ మిగిలిందన్నారు. ఈ రోజుల దేశం యొక్క ట్యాక్స్ పేయర్ వారి సొమ్ము యొక్క సరైన వాడకం జరుగుతుండడం ≫2


మంగళవారం వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# లేపాక్షి శిల్పకళ మహాద్భుతం

## ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోడీ
## వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలు

**లేపాక్షి, జనవరి 16 ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని మంగళవారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందర్శించారు. పుట్టపర్తి నుండి ప్రత్యేకఇండియన్‌ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్‌లో మధ్యాహ్నం ≫2

# అర్హులందరికి సంక్షేమ పథకాలు

## లబ్ధి చేకూరలేదని ఏ ఒక్కరు అనకూడదు
## ప్రభుత్వాదాయం పెంచాలి: సిఎం జగన్

**విజయవాడ.జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి సంక్షేమపథకం అర్హులందరికి అందాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలు జారీ చేసారు.సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదారులందరికి అందించాలన్నారు.సంక్షేమం అందించే విషయంలో మన పట్ల ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందన్నారు.మనం అందరికి వైద్యం,ఆరోగ్యం,విద్య,వ్యవసాయం, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేస్తామన్నారు..ఇదే సందర్భంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి నవరత్నాలను అమలు చేస్తున్న క్రమంలో ఆదాయవనరులను వృద్ధి చేసుకోవాలని ఏపీ సీఎం జగన్ అనా న్నరు.రాష్ట్రానికి ఆదాయం వచ్చే మైనింగ్ కార్యకలపాలపై దృష్టి పెట్టాలన్నారు. నవరతా న్నలు,సంక్షేమ పథకాలు అందరికి అందుబాటులో ఉండాలన్నారు.ఏ ఒక్కరు సంక్షేమ పథకం తనకు అర్హత ఉన్నా అందలేదన్న మాటరాకూడదన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళా ్ళమనా న్నరు.ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళామన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు.దాదాపు అయిదేళ్ళ పరిపాలన కాలం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అధికారంలో వచ్చిన తరువాత అతి స్వల్ప కాలంలో అయిదులక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500లకు పైగా కీలక సేవలు అందుతున్నాయన్నారు.ఇక్కడ అన్ని రంగాలకు చెందిన సేవలు అందించే విధంగా సచివాలయాల ఉద్యోగులను ఏర్పాటు చేసామన్నారు.ప్రతి 50ఇళ్ళకు ఒక గ్రామవాలంటీరును నియమించామన్నారు.ప్రతి చివరి లబ్దిదారుడికి న్యాయం జరిగే విధంగా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌నే ఏర్పాటు చేసామన్నారు.ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్దిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు.తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు.అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు.ప్రతి నెలా ఒకటవ తారీఖున అన్ని రకాల పెన్షను కానుకలు ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు.ప్రభుత్వానికి ఆదాయాన్ని తీసుకుని వచ్చే విషయంలో జిల్లా కలెక్టర్లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు.పేదలకు గృహాలకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు వలన భారీగా పేదలకు లబ్ది చేకూరిందన్నారు.సంక్షేమ పథకాలు మరింతగా అందరికి అందించేందుకు ఆదాయవనరులను సమీకరించాలన్నారు.ఇందుకుగాను ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే వనరులపై దృష్టి పెట్టాలన్నారు.ఈ విషయంలో సీఎం జగన్ సంబంధిత అధికారులతో తరచు ఇంట్రాక్ట్ అవుతునారు. రాష్ట్రానికి ఆర్థిక వనరులు అధికంగా వచ్చేందుకు వీలుగా అధికారులు అధ్యయనం చేయాలన్నారు.అదనపు ఆదాయాల కోసం వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు.రాష్ట్రాల సొంత ఆదాయాన్ని పెంచుకోవడాని (ఎస్ఓఆర్)కి ఎటువంటి విధానాలను అనుసరిస్తోన్నారనే అంశాలను కచ్చితంగా గమనించాలన్నారు.ఎన్నికల ప్రణాళిక(మేనిఫెస్టో)లో వాగ్దానాలన్నింటిని దాదాపు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రాగలిగామన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ఈవిద్యాసంవత్సరం నుంచే ప్రవేశపెడతామన్నారు. బడుగు, బలహీన వర్గాల,సామాన్య కుటుంబాల విద్యార్థుల్లో నూతన విద్యాపరిజ్ఞాన వృద్ధికి,.పోటీ పరీక్షలను తట్టుకునేందుకు వీలుగా ఈపాఠశాలలో బోధన జరుగుతుందన్నారు.ఇంగ్లీషుల్యాబులు ఇతరంశాల ద్వారా విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ది చెందే విధంగా బోధన సాగుతుందన్నారు.కచ్చితంగా తెలుగు పాఠ్యంశంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.





# పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల నియమితులయ్యారు.ఈ మేరకు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది.ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.ఇప్పటి వరకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేసిన గిడుగు రుద్రరాజును సీడబ్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమించింది.ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేసారు.తనను పీసీసీ అధ్యక్షురాలిగా నియమించినందుకు షర్మిల హర్షం వ్యక్తం చేసారు. పార్టీ కీలక నేత రాహుల్‌గాంధీకి,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు ఆమె కృతజ్ఞతలు ≫2


పిసిసి అధ్యక్షపదవికి గిడుగు రాజీనామా 3లో


# 'క్వాష్'పై విచారణ సిజెఐకి బదలీ

## 'సుప్రీం'లో చంద్రబాబుకు లభించని ఊరట
## ద్విసభ్య ధర్మాసనం తీర్పులో భిన్నాభిప్రాయాలు



**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కాం కేసులో తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఊరట లభించలేదు. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తీర్పును వెలువరించింది.ఈ కేసును చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని విస్తృత ధర్మాసనానికి బాబు క్వాష్ పిటిషన్ బదిలీ చేసింది. ఈ కేసులో మరో కీలకంశం చోటు చేసుకుంది. చంద్రబాబు రిమాండ్ కొట్టివేయలేమని చెప్పడం ఆయన అనుహ్యదెబ్బగా భావించాలి, అంతేకాకుండా ఆయనకు రిమాండ్ విధించే అధికారం ట్రయల్‌కోర్టు అంటే విజయవాడలోని ఏసీబీ కోర్టుకు పూర్తిగా ఉందని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.ఈ కేసు తీర్పులో 17-ఏ వర్తింపుపై ఇద్దరు న్యాయమూర్తులు వేర్వేరు అభిప్రాయాలు వెల్లడించారు. ముందుగా జస్టిస్ బోస్ తీర్పు చదువుతూ ఈ కేసులో 17ఏ వర్తిస్తుంది. చంద్రబాబు కేసులో విచారణకు ముందే గవర్నర్‌అనుమతి తీసుకోవాల్సింది.గతంలో జరిగిన దర్యాప్తును ఈ అరెస్ట్‌కు వర్తింపజేయరాదు.అయినా చంద్రబాబుకు విధించిన రిమాండ్ ఆర్డర్‌ను కొట్టేయలేం.అనుమతి లేనంతమాత్రాన రిమాండ్ నిర్వీర్యం కాదు. జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఈ తీర్పుతో విభేదించారు.ఈ కేసులో చంద్రబాబుకు 17-ఏ వర్తించదు,2018లో వచ్చిన సవరణ ఆధారంగా చేసుకుని క్వాష్ చేయలేం, 2018లో వచ్చిన సవరణ కేవలం తేదీకి సంబంధించినది మాత్రమే! అవినీతి నిరోధక చట్టానికి 17ఏను ముట్టడి పెట్టలేం.అధికారాన్ని అడ్డుపెట్టుకుని నేరానికిపాల్పడిన వారికి 17ఎ రక్షణగా ఉండకూడదు,.అవినీతి నిరోదక చట్టంలో ఇచ్చిన మినహాయింపు కేవలం ఉద్యోగులు కక్షసాధింపునకు గురికావద్దని మాత్రమే అంటూ త్రివేది తీర్పు ఇచ్చారు.


# యధేచ్ఛగా కోడిపందాలు

## పోలీసులు ఉన్నా నిరాటంకంగా సాగిన 'క్రీడలు'

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఈ ఏడాది సంక్రాంతి పర్వదినాల సందర్భంగా కోడి, జూదక్రీడలు జోరుగాసాగాయి. మద్యం ఏరులై పారింది.ప్రభుత్వ మద్యం దుకాణాలు నిర్వహించాయా, ప్రైవేటు వ్యక్తులా అనే స్పష్టత లేకపోయినా ప్రతి కోడిపందాల బరి దగ్గర్లో మద్యం బెల్టు దుకాణాలు నిర్వహించారు. ఎక్సైజ్ శాఖగాని, పోలీసుగాని స్పందించలేదు.అధికార,విపక్షాల నేతలు బరి తెగించారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు.ప్రకాశం, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా,విశాఖ జిల్లా సరిహద్దుల్లో కోడి పందాలు యధేచ్ఛగా పోలీసుల ప్రేక్షక పాత్ర నడుమ హుషారుగా సాగాయి.ఉభయగోదావరి జిల్లాలకు దీటుగా ఉమ్మడికృష్ణాజిల్లాలో కోడిపందాల బరులు పెద్ద సంఖ్యలో పెరిగాయి.పోటీలకు సంబంధించి ఈ ఏడాది అన్‌లైన్ విధానం అమలులోకి వచ్చింది.స్క్రీన్‌పై పోటీపి వీక్షిస్తూ పందాలను నిర్వహించే సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.వీటికి తోడుగా ల్యాప్‌ట్యాప్‌లు.ట్యాబులు కారుల్లోంచి ఆన్‌లైన్ పందాలు నిర్వహించారు.గుట్టుచప్పుడు కాకుండా వివిధ జిల్లాలు,రాష్ట్రాల నుంచి వచ్చిన వారు వీటి దగ్గర బీరులు,మద్యం తాగుతూ అన్‌లైన్ ద్వారా పందెం మొత్తాలు కడుతున్నారు.రేసుల తరహాలో బరుల్లో దిగే కోడిపుంజులపై పందాలు కడుతున్నారు. ప్రభుత్వం,మరో పక్క స్వచ్ఛంధసంస్థలు,రాజకీయపార్టీలు ముందుగానే ముగ్గుల పోటీలు,సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుంటే,మరో పక్క పండుగ సందర్భంగా సాగే కోడిపందాలు,ఆ సాకుతో నిర్వహించే గానబజనాలు సందడిగా బహిరంగంగానే సాగుతున్నాయి.ఇందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు అండగా నిలుస్తున్నారు.పోలీసులు ప్రభుత్వాధికారులు దృతరాష్ట్ర పాత్రవహించటంతో ఉన్నత న్యాయస్థానం కోడి పందాలను నిషేదించినా,నిర్వహిస్తే నిర్దాక్షిణ్యంగా అరెస్టులు చేస్తామన్నా,పల్లెజనం వినటంలేదు.యాధావిధిగానే కోడిపందాలు నిర్వహిస్తున్నారు.ఉభయగోదావరిజిల్లాలో కోడిపందాల బరులకు పేరున్న ప్రాంతాలపై పోలీసుల నిఘా(?) ఉంటుందనే ప్రచారంతో మరో చోట నిర్వహించారు. భీమవరం, కాళ్ళ,పాలకొల్లు, చింతలపూడి, వెంప్ర, కాంతివడ, పాలకోడేరు, నర్సాపురం శివారుల్లో గ్రామాలుకోడి పందాలకు ప్రసిద్ధి.ఇప్పుడు ప్రాంతాలు,నిర్వాహణా సమయాలు మారుస్తున్నారు. ప్రత్యేకించి కృష్ణా, గోదావరిజిల్లా సరిహద్దులు, తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంజిల్లా,పశ్చిమగోదావరిజిల్లా సరిహద్దు గ్రామా ల్లోను, కృష్ణా, ఖమ్మంజిల్లాల సరిహద్దుల్లోను బరులు నిర్వహిస్తున్నారు.వీటికోసం భారీగా కోడిపందాల ప్రియులు నిర్వహిస్తున్నారు.ఇవన్నికృష్ణాజిల్లా పశ్చిమప్రాంత పట్టణాలయిన నందిగామ,జగ్గయ్యపేట ≫2


# వైభవంగా ప్రభల తీర్థ మహోత్సవం

## జగ్గన్నతోటలో కొలువుదీరిన ఏకాదశరుద్రులు
## తీర్థానికి పోటెత్తిన భక్తజనం
## జిల్లాలోనే అత్యంత ఎత్తైన తొండవరం, వాకలగరువు ప్రభలు


ఎత్తైన తొండవరం, వాకలగరువు ప్రభలు

**అంబాజీపేట, జనవరి 16,ప్రభాతవార్త:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కనుమనాడు నిర్వహించే ప్రభల తీర్థాలు అంబాజీపేట మండలంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలంలోని మొసలపల్లి పంచాయతీ పరిధిలోని జగ్గన్నతోటలో నిర్వహించిన ప్రభల తీర్థ మహోత్సవం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.సుదూర ప్రాంతాలనుండి వేలాది మంది భక్తులు తరలిరాగా ఒకే చోట కొలువైన ఏకాదశరుద్రులను ఒకసారి దర్శించుకునేందుకు భక్తులు తండోపతండాలుగా విచ్చేసారు. సంప్రదాయ దుస్తులు ధరించి ఎండ్లబండ్లపై పచ్చని వరిచేల మధ్య నుండి పయనించే రమ్యమైన దృశ్యాన్ని చూసేందుకు రెండు కనులు చాలవంటే అతిశయోక్తే...ఏకాదశరుద్రులలో గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం రుద్రప్రభలు జగ్గన్నతోట తీర్థనంకు వచ్చే సమయంలో దారిపొడవునా పిల్లకాలువలను, పచ్చని వరి చేలను తొక్కుకుంటూ,నిండుగా పారుతున్న ప్రధాన పంటకాలువ ( అప్పర కౌశిక) నుండి ప్రభలను స్థానికులు తమ భుజాలపై మోసుకుంటూ కాలువను దాటించి, మరల తిరిగి వెళ్ళే సన్నివేశాలను చూసేవారికి ఒళ్ళు జలదరించింది.ఎక్కడా ఏవిదమైన అపశృతి దొర్లకుండా ప్రభలను భుజాలపై మోసుకుంటూ తీర్థం జరిగే ప్రదేశానికి తీసుకువస్తున్న దృశ్యాలు కనులారా చూడాల్సిందే...జగ్గన్నతోటలో కొలువైయున్న ఏకాదశరుద్రులను పి.గన్నవరంనియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు,జనసేనపార్టీ ఉమ్మడి తూర్పుజిల్లా ఉపాద్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు,జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం (జయంతిబాబు) దర్శించుకున్నారు.

**జాతీయ ఖ్యాతినార్జించిన ఏకాదశరుద్రుల ప్రభల మహోత్సవం :** నాలుగున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన ఏకాదశ రుద్రుల ప్రభల మహోత్సవానికి జాతీయ గుర్తింపు లబించడంతో ప్రభల మహోత్సవంను,తీర్థాన్ని తిలకించేందుకు దేశంలోని వివిద రాష్ట్రాలతో పాటు నైజీరియా,కాలిఫోర్నియా,ఆస్ట్రేలియా వంటి దేశాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.న్యూఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో గత ఏడాది ప్రదర్శించిన ఏపీ రాష్ట్ర శకటాలలో ఏకాదశ రుద్రుల ప్రభ ప్రదర్శించడంతో జాతీయ గుర్తింపు లబించింది.ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగువారు సంక్రాంతి కనుమనాడు ఒకే చోట కొలువయ్యే ఏకాదశరుద్రులను ప్రత్యక్షంగాదర్శించుకునేందుకు తరలివచ్చారు. ≫2



# అయోధ్య రామ ప్రతిష్ఠ మోడీ సొంతమా?

## జోడో న్యాయ్‌యాత్రలో రాహుల్

**కోహిమా, జనవరి 16:** అయోధ్యరామ మందిం ప్రాణ ప్రతిష్టకార్యక్రమానికి తనతోపాటు కాంగ్రెస్ నాయకులు కూడా వెళ్లలేని పరిస్థితి ఉందని, ఆ కార్యక్రమాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు మోడీ చుట్టూ జరిగే రాజకీయకార్యక్రమంగామార్చివేసారని రాహల్ గాంధీ వ్యాఖ్యానించారు. భారత్‌జోడో న్యాయ్ యాత్ర కొనసాగిస్తూనే రాహుల్ గాంధీ మార్గమధ్యంలో మీడియాతో మాట్లాడుతున్నారు. మణిపూర్, నాగాలాండ్‌లలో రాహుల్ మాట్లాడుతూ అయోధ్య ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఒక రాజకీయ కార్యక్రమంగా మారిపోయిందని, బిజెపి ఆర్ఎస్‌లు ఇది మోడీ కార్యక్రమంగా మార్చివేసాయని అందుకే తాము వెళ్లలేకపోతున్నట్లు రాహుల్ అన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి ≫2



మంగళవారం ప్రధానికి జ్ఞాపికను అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

# లేపాక్షి శిల్పకళ మహాద్భుతం

>> 1.20 గంటలకు లేపాక్షికి చేరుకున్నారు. అనంతరం హెలిప్యాడ్ నుండి లేపాక్షి ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ప్రధాని నరేంద్రమోడీకి ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ, శ్రీనివాస్‌కుమార్, రాఘవే ంద్రప్రసాద్, గోవిందప్రసాద్‌లు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ ఆలయ ప్రధాన ద్వారం వద్ద ప్రధాని నరేంద్రమోడీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం బందోబస్తు నడుమ గర్భగుడిలోకి వెళ్లారు. వీరభద్రస్వామి ముందు ప్రధాని నరేంద్రమోడి రెండు నిమిషాలు ధ్యానం చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మ వేదమంత్రాలు చదువుతుండగా ప్రధాని నరేంద్రమోడీ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంకల్పం పలుకుతూ ప్రధాని నరేంద్రమోడికి తీర్థప్రసాదాలు అందచేసి ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలు చదువుతుండగా ప్రధాని నరేంద్రమోడి దుర్గాదేవికి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోడి గర్భగుడిలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. తిరుమల, తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన వేతపండితులు సుందరకాండ పారాయణం చేశారు. అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన కర్ణాటక సంగీత విద్వాంసులు త్యాగరాజ కీర్తనలు ఆలపించారు. అనంతపురం జిల్లా ధర్మవరం సమీపంలోని నిమ్మకుంట గ్రామానికి చెందిన రామాయణం ఇతివృత్తంగా నిర్వహించిన తోలుబొమ్మలాటను ప్రధాని వీక్షించారు. అనంతరం పాప నాశేశ్వరస్వామికి అర్చకులు రాఘవేంద్రప్రసాద్ వేదమంత్రాలు చదువుతుండగా ప్రధాని నరేంద్రమోడి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం సుందరకాండ, త్యాగరాజ సంకీర్తన గానం చేసిన వారికి, తోలుబొమ్మలాట నిర్వహించిన వారికి, ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహాశర్మను ప్రధాని మోడి ఘనంగా సత్కరించారు. ప్రధాని గర్భగుడి నుండి నాట్యమండపంలోనికి రాగానే మైనాస్వామి ఆలయ చరిత్రను వివరించగా ప్రధాని నరేంద్రమోడి శ్రద్ధగా ఆలకించారు. వేలాడే స్తంభాన్ని చూసి ప్రధాని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆలయంలోని శిల్పాలు, తైలవర్ణచిత్రాలు మహాద్భుతంగా వున్నాయని ఇవి విజయనగరరాజులకు నిదర్శనంగా నిలిచాయని ప్రధాని నరేంద్రమోడీ హర్షం వ్యక్తం చేశారు. భారతీయ చారిత్రాత్మక వారసత్వ సంపదను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా లేపాక్షిలో ప్రధాని కార్యాలయం భద్రతా సిబ్బంది, రాష్ట్ర, జిల్లా పోలీసు యంత్రాంగం, అధికారయంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం పాలసముద్రం సమీపంలో నూతనంగా నిర్మించిన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ పరోక్ష పన్నులు నార్కోటిక్స్ ఇనిస్టిట్యూట్ (నాసిన్) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీ బయలుదేరి వెళ్లారు.

# 'నాసిన్'కు అంతర్జాతీయ ఖ్యాతి

>> చూసి స్వచ్ఛందంగా ట్యాక్స్ కట్టడానికి ముందుకు వస్తున్నారన్నారు. కావున గత కొద్ది సంవత్సరాల కాలంలో ట్యాక్స్‌ను కట్టే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది. మేము ఎదైతే ప్రజల నుండి తీసుకుంటున్నామో అది ప్రజల యొక్క చరణాల్లోనే సమర్పిస్తున్నాం. గతంలో ట్యాక్స్ కట్టడంలో గందరగోళ పరిస్థితులు ఉండేవని, ఈ కారణంగా దేశం పెద్ద ఎత్తున నష్టపోయేదని, దాని నివారణకు ఏకరూపు పన్ను విధానాన్ని తీసుకువచ్చామన్నారు. గడచిన 10 యేళ్ళలో పేదలను, మహిళలను, యువకులను సశక్తులను చేశామని, దాదాపు 10 కోట్ల నకిలీ పేర్లను మేం కాగితాల నుండి బయటకు పంపామన్నారు. ఈ రోజు ఢిల్లీ నుండి విడుదలయ్యే ఒక్కొక్క పైసా కూడా నేరుగా అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలోకి చేరుతోంది. భ్రష్టాచారుల విరుద్ధంగా పోరడడం, వారిపై చర్యలు తీసుకోవడమే మా ప్రభుత్వం ప్రాథమికతగా ఉందన్నారు. మేము అధికారం చేపట్టిన 9 యేళ్ళల్లో 25 కోట్ల మంది ప్రజలు పేరికం నుండి బయట పడినట్లు నీతి ఆయోగ్ చెప్పడం చారిత్రాత్మకమన్నారు. 2014లో అధికారం చేపటినప్పటి నుండి మేము గరీబ్ కల్యాణ్‌కు ఇచ్చిన ప్రాధాన్యతతోనే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. మా ప్రభుత్వం పేదల యొక్క ఆరోగ్యం, విద్య, ఉపాధిపై ఖర్చుచేశామని, 22 జనవరిలో అయోధ్యలో ప్రాణ ప్రతిష్టకు ముందే భారత దేశంలో పేదరికం నిర్మూలించబడుతుందనే శుభవార్త ప్రతి ఒక్క నాగరికుడిలో కొత్తవిశ్వాసం పెంపొందిస్తోందన్నారు. ఎకనామిక్ యాక్టివిటిని పెంపొందించేలా నాసిన్‌కి సునిశ్చితంగా బాధ్యతను పెపొంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. బలశాలి రావణుడిని శ్రీరాముడుచిన్న చిన్న జీవాలను ఏకత్వం చేసి ఒక విరాట్ శక్తిగా రూపొందించి అంతిమంగా సఫలీకృతుడయ్యాడో అలాగే వికసిత భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నాసిన్ కేంద్రం అమృత్ కాల్‌లో దీనిని ఆదర్శంగా తీసుకొని అభివృత్తి చెందాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రులు పంకజ్ చౌదరి, భగవత్ ఈసాన్‌రావు ఖరాద్, రాష్ట్ర మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి నారాయణ స్వామి, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, కేంద్ర రెవెన్యూ కార్యదర్శి సందీప్ మల్హోత్ర, సిబిఎస్ఇ ఛైర్మన్ సందీప్‌కుమార్ వర్మ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహార్ రెడ్డి, రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, శ్రీధర్ రెడ్డి, ఆహుడా ఛైర్మన్ మహాలక్ష్మిశ్రీనివాస్, జిల్లాకలెక్టర్ అరుణ్‌బాబు, జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డిలతో పాటు నాసిన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల

>> తెలిపారు. రాష్ట్రంలో పార్టీ పునరుద్ధరణకు శక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు.రాష్ట్రంలో పార్టీకి గత వైభవం తీసుకొచ్చేందుకు పెద్దలు, సీనియర్లు కలిసి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ (వైటీపీ) స్థాపించిన షర్మిల ఇటీవల కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీని విలీనం చేసారు.ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ ఆమెను ఇటీవలే ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు.షర్మిల కాంగ్రెస్‌లో చేరినప్పుడే ఆమెకు పీసీసీ పగ్గాలు అప్పగిస్తారనే ప్రచారం జరిగింది. అనుకున్నట్లే ఆమెకు ఆ బాధ్యతలు లభించాయి,

## వైభవంగా ప్రభల తీర్థ మహోత్సవం

>> ఏ దారి చూసిన ఏకాదశరుద్రులను దర్శించుకునేందుకే అన్నట్లు బారులుతీరిన భక్తులతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి.సుమారు మూడు నుండి నాలుగు కి.మీ దూరం నడవాల్సి వచ్చింది. ఆర్టీసీ,ప్రైవేటుబస్‌లతోపాటు వివిధరకాల వాహనాల ద్వారావేలాదిమంది భక్తులు తరలివచ్చారు. సుమారు లక్షన్నర నుండి రెండు లక్షల వరకు భక్తులు వచ్చినట్లు అంచనా వేస్తున్నారు.

# అయోధ్య రామ ప్రతిష్ఠ మోడీ సొంతమా?

>> ఎన్నికల పరిమళం కూడా అద్దారని ఇది కేవలం బిజెపి, ఆర్ఎస్ఎస్‌లకు ఎన్నికల్లో లబ్దిపొందాలన్న కార్యక్రమంగానే కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇక విపక్ష ఐక్యకూటమి ఇండియా కూటమి పరంగా కాంగ్రెస్ నాయకుడు మాట్లాడుతూ రాన్ను సార్వత్రిక ఎన్నికల్లో ఈ కూటమి నాయకత్వంలోనే బిజెపిని ఓడిస్తుందన్నారు. కూటమి సమిష్టి కృషితో పనిచేస్తోందని, ఇండియా కూటమి మిత్రపక్షాలతో సీట్ల పంపకాలపై చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని ఫలవంతం అవుతాయని రాహుల్ ధీమా వ్యక్తంచేసారు. సామాజిక ఆర్థిక సమానత్వంఒకోసమే ఈ యానత్రను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న రాహుల్ సమాజంలో కొన్ని వర్గాలకు ఇప్పటికీ సరైన ప్రాతినిధ్యం లభించడంలేదని గుర్తుచేసారు. 100 లోక్‌సభ స్థానాలమీదుగా 6713 కిలోమీటర్లుప్రయాణించే ఈ న్యాయ్‌యాత్ర ముంబయిలో వచ్చే మార్చి 20 లేదా 21వ తేదీల్లోముగుస్తుంది. ఇక మణిపూర్‌లోని అల్లర్లుజరిగినప్రాంతాలమీదుగా రాహుల్ ర్యాలీ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పైగా రాహుల్‌న్యాయ్‌యాత్రకు మణిపూర్‌వాసులనుంచి మంచి స్పందన కనిపించిందని కాంగ్రెస్ నేతలు సంతోషం వ్యక్తంచేసారు.

# యధేచ్ఛగా కోడిపందాలు

>> నూజివీడులకు అడ్డదారుల్లో దగ్గరగా ఉంటున్నాయి.కోడి అనుసంధానంగా బరులు నిర్వహించే తోటలు,చేలనడుమ ప్రత్యేక శిబిరాల్లో గానబజనాలు సాగుతున్నాయి.విందు,మందు,పొందు సదుపాయాలుండటంతో అటుగా వచ్చేవారి సంఖ్య అధికంగానే ఉంది.బరులు నిర్వహించే ప్రాంతాల్లో అన్‌లైన్ పేకాట, గుండాట, ముక్కలాటలు శిబిరాలు సాగుతున్నాయి.రింగ్ గాంబ్లింగ్ దాదాపు ప్రతి చోట జరిగింది. ఎన్టీఆర్, గుంటూరుజిల్లాల సరిహద్దుల్లో అటు దుమ్ముగూడెం తదితర ప్రాంతాల్లో ఇటు రామన్నపెట శివార్లులో అశ్లీల నృత్యాలు చోటు చేసుకున్నాయి. చందర్లపాడులోను ఇదే పరిస్థితి.డ్యాన్స్‌లు చివరి దశలో నగ్న నృత్యాలు జరుగుతుంటే పోలీసు ప్రేక్షక పాత్ర వహించిందంటున్నారు.నందిగామ.గండేపల్లి మున్నేటి తీరంలోని ఓ తోటలో ఇదే పరిస్థితి నెలకుందంటున్నారు.మైలవరం నియోజకవర్గంలోను.తిరువూరులోను ఇదే పరిస్థితి.గతంలో ఎన్నడులేని రీతిలో సంక్రాంతి సందర్భంగా జూద క్రీడలు చోటు చేసుకున్నాయి.

# ముంబైలోని పురాతన రామాలయ ప్రాంగణంలో నటుడు జాకీష్రాఫ్ శ్రమదానం

**లక్నో, జనవరి 16:** అయోధ్యలో ఈ నెల 22న బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠాపన మహోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి పలువురు బాలీవుడ్ నటులు హాజరుకానున్నారు. ఇంతలో ఒక నటునికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్.. రామాలయ ప్రాంగణాన్ని, మెట్లను శుభ్రం చేస్తూ ఒక వీడియోలో కనిపించారు. ఈ వీడియో వైరల్ కావడంతో అభిమానులు జాకీష్రాఫ్‌ను మెచ్చుకుంటున్నారు. 66 యేళ్ల జాకీ ష్రాఫ్ ముంబైలో జరిగిన పురాతన రామాలయాన్ని శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొన్నారు. రామునిపై ఆ నటునికి ఉన్న భక్తిని, అతని సింప్లిసిటీని అభిమానులు కొనియాడుతున్నారు. 'ఎక్స్'లో షేర్ చేసిన ఈ వీడియోను యూజర్లు అమితంగా ఇష్టపడుతున్నారు. పలువురు అభిమానులు రకరకాలుగా కామెంట్లు కూడా చేస్తున్నారు. ఒక యూజర్ జాకీని ఉద్దేశించి జీరో నుంచి హీరోగా మారిన వ్యక్తి' అని కామెంట్ చేయగా, మరొకరు,' కెమెరా ముందు.. కెమెరా వెనక అత్యంత వినయుడు' అని రాశాడు. జాకీ ష్రాఫ్ అప్పుడప్పుడు పలు సామాజిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తుంటాడు.

## వారం - వర్జ్యం

తేది : 17-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
సప్తమి రా.10.07, రేవతి తె.3.33
వ.సా.4.05-5.37
దు.ఉ.12.03-12.48, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.15-9.50,
రాహుకాలం-మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. సభలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు కలిసివస్తాయి.

**మిథునం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆచితూచి అడుగు వేయండి. ఆర్థికంగా బాగుంది.

**కర్కాటకం :** బంధువులతో అనవసరంగా మాటపడాల్సిన సమయం, జాగ్రత్త అవసరం.

**సింహం :** ఉద్యోగాలలో స్థానచలనం వుంటుంది. దూరప్రాంతాల నుండి వార్త వలన ఆనందం కలుగుతుంది

**కన్య :** సంతానం నుండి కీలక సమాచారం అందుతుంది. గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**తుల :** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుంటుంది. దైవదర్శనం.

**వృశ్చికం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా చికాకులు పెట్టినా అధిగమిస్తారు. కొన్ని వస్తువులు కొనుగోలు చేస్తారు

**ధనుస్సు :** వృత్తి,వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సహాయం అందుతుంది.

**మకరం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వం నుండి ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మీనం :** ఊహించని బాధ్యతలు పెరుగుతాయి. వాటిని సమర్థవంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:15/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 431294
2nd Prize Rs.7000/- 29846
3rd Prize Rs.3500/-
03324 06393 20261 20892 43220
48242 80624 90101 94112 97573
4th Prize Rs.200/-
0019 2345 3455 3591 4606 5582 5725
8180 8229 9858
5th Prize Rs.100/-
0737 0743 2293 3174 3241 3691 4451
7666 8460 9273
6th Prize Rs.50/-
0044 1662 3073 4431 5773 7259 9029
0385 1715 3156 4586 5859 7425 9063
0406 1952 3469 4600 6058 7445 9122
0453 1993 3530 4673 6155 7712 9174
0478 2127 3577 4804 6338 7891 9431
0510 2186 3615 4950 6505 7929 9434
0565 2207 3690 4965 6623 8100 9531
0741 2274 3693 4975 6783 8603 9649
0742 2431 3700 5327 6787 8648 9806
0755 2449 3897 5539 6944 8864 9810
0782 2476 4054 5585 6978 8878
1025 2670 4121 5618 6998 8932
1131 2736 4255 5656 7032 8965
1344 2748 4291 5659 7215 8996
1474 2857 4347 5760 7242 9027

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 558842
2nd Prize Rs.7000/- 93236
3rd Prize Rs.3500/-
03943 04221 07423 14273 19352
30229 72698 78278 90129 95183
4th Prize Rs.200/-
2678 4246 5805 6430 7455 7581 7858
8250 9285 9725
5th Prize Rs.100/-
1037 4006 4190 4322 4463 6708 7373
8889 9038 9569
6th Prize Rs.50/-
0036 1599 3397 4481 6048 7933 9205
0161 1733 3404 4674 6052 7935 9271
0278 1786 3591 4839 6226 7954 9381
0416 2202 3613 4890 6295 7962 9454
0450 2244 3687 4992 6650 7996 9523
0471 2496 3788 4993 6805 8040 9548
0575 2663 3876 5068 6981 8147 9585
0641 2726 3948 5132 7004 8154 9757
0742 2738 4085 5134 7034 8302 9836
0831 2848 4132 5381 7453 8382 9920
1027 2861 4252 5437 7575 8601
1343 2924 4259 5445 7611 8621
1394 3097 4270 5598 7614 8776
1471 3120 4292 5662 7650 8783
1531 3277 4425 5983 7695 9142

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:15/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 822128
2nd Prize Rs.7000/- 72752
3rd Prize Rs.3500/-
06203 24702 27242 59639 64971
77098 81650 83750 97334 98198
4th Prize Rs.200/-
0309 0782 2179 3185 3951 4382 4747
5882 8650 9466
5th Prize Rs.100/-
0001 1083 3848 4409 4888 5538 6205
7020 8723 9042
6th Prize Rs.50/-
0047 1052 3691 5208 6463 7566 9064
0056 1273 4023 5441 6712 8073 9194
0217 1394 4026 5452 6779 8222 9294
0363 1418 4104 5455 6868 8234 9415
0413 1475 4147 5474 6940 8337 9431
0480 1817 4238 5496 6984 8438 9439
0481 1866 4314 5563 7113 8458 9453
0564 2127 4329 5653 7192 8565 9502
0601 2204 4512 5683 7259 8658 9622
0654 2560 4533 5997 7269 8685 9965
0656 2842 4671 6162 7321 8764
0725 3096 4818 6182 7410 8808
0845 3149 4929 6219 7533 8834
0970 3242 5013 6255 7540 8953
1048 3447 5173 6280 7563 8954

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 389865
2nd Prize Rs.7000/- 44422
3rd Prize Rs.3500/-
06474 37427 37517 43876 49502
52950 53533 58521 84420 98549
4th Prize Rs.200/-
0314 1834 1920 2790 2924 6347 8442
8469 9535 9754
5th Prize Rs.100/-
2360 2515 2716 3198 3847 5286 7461
7803 8754 9152
6th Prize Rs.50/-
0265 1444 3154 4500 6419 8395 9460
0430 1487 3219 4606 6527 8505 9462
0490 1549 3352 5173 6528 8641 9481
0650 1839 3423 5314 6659 8828 9598
0773 1955 3517 5320 6835 8854 9784
0777 2127 3698 5424 7268 8917 9864
0798 2230 3718 5524 7269 8997 9919
0953 2428 3726 5552 7311 9015 9968
1031 2473 3844 5752 7349 9155 9969
1183 2480 3853 5761 7629 9172 9986
1224 2570 3938 5805 7668 9196
1241 2654 4007 5836 7787 9289
1255 2875 4146 6096 7831 9387
1357 3056 4253 6180 7896 9414
1418 3063 4342 6304 8259 9451

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:16/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 166914
2nd Prize Rs.7000/- 52304
3rd Prize Rs.3500/-
22141 25618 28989 31711 53376
55527 74025 84742 96541 99243
4th Prize Rs.200/-
0079 1231 1448 3373 3665 4136 4293
8170 8470 9699
5th Prize Rs.100/-
0256 2505 3147 3347 4559 6662 6802
8192 9895 9899
6th Prize Rs.50/-
0055 1757 3656 5149 6814 7920 9498
0075 1894 3716 5249 6980 8098 9517
0081 2132 3857 5251 7107 8201 9671
0386 2179 3885 5328 7230 8286 9695
0622 2216 4043 5362 7238 8462 9871
0696 2383 4155 5752 7258 8627 9914
0711 2453 4183 5761 7330 8798 9930
0901 2668 4395 5889 7421 8903 9952
1229 2872 4426 6181 7457 9018 9964
1501 2984 4427 6185 7463 9036 9988
1628 3056 4534 6390 7549 9194
1653 3091 4826 6429 7568 9256
1678 3248 4905 6484 7684 9288
1744 3454 4948 6502 7736 9393
1748 3508 4954 6774 7817 9422

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 473837
2nd Prize Rs.7000/- 61940
3rd Prize Rs.3500/-
13180 14408 18442 24643 31973
33001 54394 57459 67515 77213
4th Prize Rs.200/-
0111 1489 1827 3092 3353 4752 6751
9334 9701 9914
5th Prize Rs.100/-
1631 1691 2301 2968 3648 4536 7081
7110 8222 9240
6th Prize Rs.50/-
0011 1655 3392 4573 5872 7467 8896
0056 1671 3459 4667 5915 7536 8946
0072 1697 3549 4802 6016 7601 9000
0257 1736 3562 4875 6061 7650 9009
0482 1924 3589 5063 6106 7737 9060
0621 2385 3754 5158 6158 7779 9347
0708 2424 3830 5212 6308 7808 9551
1022 2432 4061 5302 6431 7864 9604
1062 2463 4064 5390 6461 8195 9662
1063 2514 4119 5494 6749 8242 9736
1117 2660 4123 5581 6828 8463
1216 2699 4158 5649 7165 8538
1321 2880 4315 5685 7226 8547
1432 3102 4422 5791 7273 8656
1492 3348 4495 5856 7394 8761

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:16/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 596392
2nd Prize Rs.7000/- 93186
3rd Prize Rs.3500/-
15869 20355 26814 42857 58903
60081 69820 69862 73674 83897
4th Prize Rs.200/-
0025 1008 1194 2234 3161 4204 5002
5454 5578 9643
5th Prize Rs.100/-
0534 0563 0919 3022 5022 5397 8152
8884 9155 9229
6th Prize Rs.50/-
0150 2344 3372 5287 6782 8198 9391
0223 2365 3494 5294 6867 8235 9412
0385 2606 3520 5348 6956 8303 9456
0465 2642 3879 5429 7002 8350 9461
0703 2647 3894 5433 7259 8417 9549
0927 2721 4211 5758 7269 8424 9612
1304 2728 4222 5831 7339 8430 9631
1353 2879 4401 5888 7437 8513 9636
1392 2905 4437 5988 7476 8578 9743
1442 3093 4631 6111 7518 8602 9871
1472 3115 4678 6146 7771 8620
1535 3294 4710 6427 7784 8839
1548 3316 4994 6470 7932 9083
1745 3348 5047 6536 8006 9224
2107 3363 5177 6756 8093 9276

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 631466
2nd Prize Rs.7000/- 85754
3rd Prize Rs.3500/-
10719 19929 34796 37382 40442
55938 57206 68771 86257 88617
4th Prize Rs.200/-
3955 4021 4490 4888 6017 6577 7808
8706 9591 9958
5th Prize Rs.100/-
0900 1833 2233 2489 2533 4390 4558
4650 5260 8340
6th Prize Rs.50/-
0115 1988 3873 4990 6424 7375 9021
0150 2036 3932 5261 6458 7504 9027
0333 2358 4206 5309 6498 7822 9263
0334 2599 4248 5392 6580 7827 9488
0371 2749 4406 5497 6608 7846 9562
0677 2802 4474 5601 6789 7852 9661
0837 2859 4509 5647 6796 7954 9736
1002 2866 4536 5688 6851 8194 9902
1192 2923 4575 5917 6917 8232 9935
1364 3014 4806 5937 6991 8413 9956
1382 3059 4832 5976 7116 8464
1394 3130 4836 5978 7171 8751
1417 3551 4839 6023 7184 8782
1454 3625 4971 6133 7255 8869
1920 3821 4989 6320 7333 8997

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:15/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 134131
2nd Prize Rs.7000/- 13826
3rd Prize Rs.3500/-
03573 07430 08383 47116 52520
59342 59667 61363 88051 88466
4th Prize Rs.200/-
2658 3058 4234 4380 5904 6181 6796
7442 9120 9231
5th Prize Rs.100/-
1724 1853 3973 5052 5287 5620 6094
6526 9416 9728
6th Prize Rs.50/-
0030 1517 3052 5209 6705 8095 9455
0076 1558 3349 5274 6767 8135 9458
0111 1763 3451 5296 6806 8309 9489
0228 1872 3533 5299 6889 8360 9565
0246 2335 3620 5323 6917 8662 9621
0383 2372 3792 5332 7006 8763 9669
0429 2401 3798 5403 7077 8841 9676
0576 2450 3880 5615 7162 8949 9740
0600 2652 3946 5756 7354 9146 9756
0632 2701 3988 5979 7610 9218 9820
0749 2736 4061 5996 7680 9236
0790 2828 4338 6509 7720 9271
0865 2897 4447 6530 7784 9295
0990 2901 4955 6539 7979 9370
1116 2928 5111 6627 7987 9376

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 742699
2nd Prize Rs.7000/- 89822
3rd Prize Rs.3500/-
41424 44143 50012 53411 59337
61045 63824 72378 76980 82891
4th Prize Rs.200/-
0241 0449 0587 5726 5865 5974 6198
6412 8986 9745
5th Prize Rs.100/-
0829 0907 1039 1831 3415 3912 4065
5650 8247 8529
6th Prize Rs.50/-
0131 2374 4022 5718 6891 8232 9312
0204 2399 4092 5759 7034 8276 9358
0206 2420 4127 5770 7134 8317 9410
0263 2423 4152 5792 7156 8476 9468
0628 2502 4386 5873 7176 8478 9589
0978 2564 4554 6091 7232 8742 9636
1032 2635 4685 6113 7261 8894 9681
1069 2768 4733 6233 7484 8916 9746
1214 2814 4758 6356 7668 8932 9800
1341 2981 4936 6388 7902 9008 9907
1370 3037 5040 6516 7923 9126
1415 3261 5170 6681 7984 9223
2031 3309 5418 6714 8034 9247
2059 3601 5567 6759 8059 9270
2166 3809 5579 6838 8083 9302

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:15/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 213123
2nd Prize Rs.7000/- 41691
3rd Prize Rs.3500/-
04866 08065 23329 42255 63019
69247 75041 82600 87846 88899
4th Prize Rs.200/-
0307 4334 4910 6145 7453 7538 8584
8927 9034 9381
5th Prize Rs.100/-
0318 1643 1915 1985 2109 3807 4655
6675 6895 7327
6th Prize Rs.50/-
0058 1535 2773 3906 5771 7517 9245
0096 1641 2833 3978 5807 7690 9246
0127 1644 2869 4266 5917 7825 9308
0182 1668 2895 4374 5966 7946 9309
0188 1698 2899 4465 5977 8019 9508
0365 1731 2953 4466 5999 8142 9543
0450 1829 3144 4501 6131 8237 9655
0556 1927 3192 4772 6139 8384 9695
0882 2000 3280 4832 6245 8480 9835
0915 2350 3282 4941 6371 8527 9901
0959 2365 3326 5043 6508 8641
1124 2597 3530 5129 6554 8644
1139 2665 3544 5156 6785 8952
1172 2675 3569 5310 6923 8955
1373 2766 3739 5553 7222 9160

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 929289
2nd Prize Rs.7000/- 68134
3rd Prize Rs.3500/-
00545 01853 24360 26726 33856
49061 58534 70897 76429 83850
4th Prize Rs.200/-
0818 2026 2316 3866 5073 5638 6587
7539 8586 8907
5th Prize Rs.100/-
1090 1272 1280 3231 3658 5146 5612
6639 8306 8588
6th Prize Rs.50/-
0063 1388 3112 4233 5395 6692 8542
0149 1439 3215 4422 5491 6723 9324
0188 1455 3223 4491 5648 6789 9337
0347 1473 3295 4579 5843 6929 9447
0407 1566 3342 4703 5905 7235 9471
0522 1644 3476 4729 6089 7282 9617
0610 2027 3496 4765 6106 7299 9651
0681 2103 3565 4805 6139 7433 9678
0767 2157 3712 5134 6213 7605 9775
0771 2293 3891 5174 6244 7773 9984
0777 2446 3906 5194 6301 7814
0811 2758 3953 5199 6513 8072
0971 2845 3996 5310 6519 8094
1096 2983 4012 5380 6616 8129
1160 3071 4114 5381 6633 8201

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:16/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 848795
2nd Prize Rs.7000/- 06854
3rd Prize Rs.3500/-
02007 12089 16271 23437 27039
29287 37342 44174 78267 85241
4th Prize Rs.200/-
0573 2568 3686 3887 4343 7709 7733
7950 8023 9957
5th Prize Rs.100/-
0919 1582 3416 4132 4458 5283 5547
7629 9094 9376
6th Prize Rs.50/-
0244 2206 3435 4594 5978 7943 9559
0388 2214 3448 4691 6151 8027 9562
0399 2239 3598 4847 6500 8250 9694
0662 2342 3793 4878 6550 8485 9736
1213 2510 3805 4973 6772 8606 9746
1234 2576 3849 5010 6834 8716 9792
1263 2624 3889 5388 6850 8779 9858
1380 2641 4002 5461 6879 8990 9862
1413 2751 4098 5535 7069 9050 9883
1434 2846 4145 5546 7131 9258 9906
1497 2896 4231 5559 7209 9386
1504 2924 4314 5629 7382 9392
1913 2996 4368 5706 7547 9423
2004 3144 4397 5827 7595 9451
2031 3312 4445 5901 7829 9532

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 321878
2nd Prize Rs.7000/- 27074
3rd Prize Rs.3500/-
03139 25130 25498 43563 45295
46858 72890 75461 82256 92729
4th Prize Rs.200/-
0193 0328 0960 1430 2127 3466 6333
7964 7992 9478
5th Prize Rs.100/-
1686 1844 2709 2997 6663 7609 8341
8828 8980 9523
6th Prize Rs.50/-
0067 1835 3223 4735 6537 7492 9458
0183 1855 3398 4789 6888 7514 9461
0199 1912 3579 4852 6914 7741 9493
0277 1931 3580 4942 6928 7932 9570
0305 2229 3649 4972 6944 8025 9581
0349 2286 3699 5287 7079 8057 9588
0720 2528 3818 5368 7084 8112 9799
0743 2677 3851 5419 7115 8150 9942
0793 2711 3875 5682 7129 8164 9988
0883 2732 4172 5767 7133 8248 9995
1098 2735 4243 5823 7178 8260
1107 2761 4427 5849 7235 8378
1389 2776 4537 6421 7432 8426
1423 2977 4653 6519 7446 8576
1467 3018 4676 6526 7465 9106

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:16/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 763759
2nd Prize Rs.7000/- 96899
3rd Prize Rs.3500/-
01656 19774 27371 36167 36683
51165 71266 71684 72918 73362
4th Prize Rs.200/-
0478 1077 1447 5413 5733 6037 6797
7220 7985 8263
5th Prize Rs.100/-
0973 1448 2304 2839 4712 4736 5587
8268 9315 9637
6th Prize Rs.50/-
0055 1342 2357 4232 6095 7990 9056
0176 1401 2408 4327 6118 8008 9065
0494 1489 2588 4352 6288 8032 9170
0574 1523 2726 4393 6490 8129 9296
0608 1524 2768 4633 6694 8227 9478
0664 1629 3014 4881 6732 8314 9499
0671 1659 3125 4975 6756 8398 9711
0728 1701 3405 5117 6818 8399 9836
0965 1709 3616 5148 6827 8527 9926
0992 1737 3654 5272 6888 8577 9968
1110 1750 3662 5378 6895 8715
1244 1956 3695 5709 7451 8776
1264 2175 3889 5886 7544 8821
1271 2234 3908 5934 7604 8858
1298 2247 4025 6025 7775 8907

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 913516
2nd Prize Rs.7000/- 53780
3rd Prize Rs.3500/-
07095 12273 22388 24788 26763
41660 61704 65036 80130 95279
4th Prize Rs.200/-
3054 4062 5504 5725 5843 5850 6005
6046 8356 8371
5th Prize Rs.100/-
1318 3581 3800 3889 3941 4995 6228
6841 7760 8829
6th Prize Rs.50/-
0063 1807 3508 5203 6595 7624 9449
0068 1857 3552 5204 6776 7818 9473
0252 2004 3561 5320 6866 7881 9531
0489 2050 3712 5498 6925 7952 9544
0531 2383 3742 5546 6952 7972 9550
0786 2436 3839 5620 7004 8037 9597
0942 2502 4072 5625 7051 8424 9717
0963 2575 4260 5715 7090 8529 9915
1273 2793 4367 5759 7142 8681 9935
1317 2918 4576 6031 7231 8709 9970
1349 2920 4653 6050 7257 8756
1441 2968 4662 6151 7418 8836
1619 2983 4670 6178 7484 8971
1671 3016 5001 6202 7591 9018
1769 3181 5150 6410 7594 9098

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:15/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 742482
2nd Prize Rs.7000/- 37230
3rd Prize Rs.3500/-
15510 22379 32143 42676 48897
49561 52272 58366 61750 80358
4th Prize Rs.200/-
0015 3066 3696 4455 5766 6587 7055
7123 7180 8885
5th Prize Rs.100/-
0675 1584 2886 3843 4156 4175 4416
6308 6778 7250
6th Prize Rs.50/-
0014 1194 2451 4608 6065 6962 8949
0167 1393 2954 4646 6117 7210 9012
0205 1428 2970 4653 6212 7278 9028
0225 1444 3069 4659 6329 7293 9106
0323 1471 3389 4707 6367 7301 9418
0337 1585 3442 4924 6433 7498 9435
0376 1761 3506 4962 6469 7712 9440
0385 1817 3622 5006 6500 7777 9612
0463 1833 3653 5034 6635 7789 9726
0514 1898 3699 5282 6664 7856 9857
1067 1983 3847 5339 6729 7935
1077 2072 4018 5380 6737 8252
1114 2252 4267 5516 6789 8429
1127 2270 4483 5689 6835 8775
1189 2339 4534 5908 6892 8841

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 534202
2nd Prize Rs.7000/- 62559
3rd Prize Rs.3500/-
28423 30394 32429 44306 55197
60499 67772 68934 72711 80071
4th Prize Rs.200/-
2208 4147 4430 5059 5330 5413 6067
6598 8230 9857
5th Prize Rs.100/-
0998 1082 1587 4360 5280 6727 7113
7787 8344 9396
6th Prize Rs.50/-
0010 1595 3324 4610 6008 7685 9562
0166 1623 3354 4641 6019 7700 9563
0197 1762 3633 4773 6258 7761 9568
0391 1904 3756 4782 6307 7852 9580
0597 2352 3912 4848 6437 8038 9699
0660 2386 4005 4901 6625 8381 9765
0772 2395 4041 5145 6733 8455 9786
0813 2488 4155 5294 6736 8592 9790
0953 2588 4354 5321 6772 8778 9930
1171 2675 4389 5362 6808 8809 9979
1189 2885 4395 5367 6858 8953
1357 2903 4403 5370 7008 9088
1385 3050 4429 5394 7290 9225
1476 3207 4521 5444 7424 9364
1479 3306 4540 5865 7612 9475

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:15/01/24

DAY - SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 532631
2nd Prize Rs.7000/- 65421
3rd Prize Rs.3500/-
19374 21529 43235 43780 54633
65645 76977 87257 87996 98486
4th Prize Rs.200/-
1275 1454 4089 6014 6376 7240 7525
9188 9244 9310
5th Prize Rs.100/-
1462 3032 4750 5015 6580 6647 7341
8505 9630 9854
6th Prize Rs.50/-
0411 1534 3037 5018 6310 8335 9230
0557 1557 3108 5206 6372 8366 9317
0623 1559 3135 5216 6566 8557 9344
0734 1660 3260 5302 6901 8579 9447
0764 1703 3567 5387 7019 8647 9452
0814 1880 3675 5445 7144 8785 9518
0880 1912 3690 5452 7149 8871 9637
1117 2261 3773 5570 7347 8949 9639
1164 2497 3860 5787 7380 8979 9746
1170 2564 3943 6156 7636 9050 9974
1231 2651 4063 6177 7640 9053
1308 2739 4200 6191 7769 9106
1354 2816 4794 6194 7900 9150
1405 2924 4934 6199 7903 9162
1503 2998 4971 6226 8137 9211

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 386846
2nd Prize Rs.7000/- 42232
3rd Prize Rs.3500/-
18110 29387 29719 31380 31982
42683 53161 53807 75614 97940
4th Prize Rs.200/-
0797 1999 3449 4030 5200 6496 7686
8443 8960 9485
5th Prize Rs.100/-
0536 1892 3625 3712 4184 4368 5039
8111 8502 8548
6th Prize Rs.50/-
0018 1639 3358 4757 6331 7394 8474
0275 1654 3369 5051 6420 7425 8567
0463 1676 3424 5058 6518 7540 8716
0486 1731 3468 5292 6520 7584 9040
0575 2147 3884 5348 6525 7751 9050
0644 2250 3893 5400 6547 7764 9271
0735 2394 4019 5461 6674 7836 9667
1069 2438 4079 5502 6681 8038 9821
1136 2498 4164 5588 6714 8047 9824
1144 2692 4446 5817 6755 8055 9900
1167 2846 4587 5848 6993 8090
1386 2937 4600 6015 7087 8270
1424 3079 4633 6170 7118 8293
1458 3107 4643 6192 7222 8309
1589 3221 4754 6237 7343 8345

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:16/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 228817
2nd Prize Rs.7000/- 23995
3rd Prize Rs.3500/-
01712 13551 18759 20053 21750
23035 27212 40132 84644 85506
4th Prize Rs.200/-
2499 2651 3262 3340 3991 4223 5573
5955 7339 8967
5th Prize Rs.100/-
0402 1463 2227 2228 4907 6779 7111
7350 7829 9277
6th Prize Rs.50/-
0103 1677 3128 5112 6564 8139 9275
0166 1862 3175 5411 6823 8236 9313
0321 1954 3191 5477 7006 8307 9385
0487 2199 3202 5518 7071 8587 9441
0820 2204 3680 5735 7186 8596 9607
0850 2218 3955 5827 7193 8645 9699
1148 2330 3989 5983 7214 8659 9732
1160 2350 4078 6002 7368 8705 9740
1217 2627 4215 6052 7370 8780 9876
1279 2633 4357 6205 7456 8782 9977
1284 2717 4536 6294 7513 8981
1343 2874 4603 6435 7772 9055
1396 2970 4807 6510 7773 9163
1484 2995 4969 6516 8025 9250
1552 3082 5056 6521 8089 9261

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 734431
2nd Prize Rs.7000/- 45784
3rd Prize Rs.3500/-
16163 27816 36080 46331 46548
53975 61607 71921 74826 91077
4th Prize Rs.200/-
1108 1779 2326 3278 3810 7454 7593
8331 9009 9442
5th Prize Rs.100/-
0414 0576 1208 5056 5889 7013 7288
7293 9143 9227
6th Prize Rs.50/-
0148 1532 2939 5206 6694 7767 8788
0193 1545 3239 5208 6705 7944 9335
0241 1622 3452 5216 6797 8037 9407
0403 1624 3692 5374 6902 8204 9556
0430 1695 3842 5647 6926 8240 9639
0435 1952 3947 5849 6987 8257 9651
0572 1987 4149 6171 7015 8268 9836
0639 2154 4222 6212 7136 8274 9903
0758 2168 4402 6256 7392 8284 9922
0839 2318 4545 6260 7478 8434 9983
0882 2387 4651 6262 7484 8525
1056 2406 4690 6526 7514 8580
1188 2615 4960 6576 7522 8664
1289 2639 4961 6601 7681 8747
1358 2863 5199 6665 7696 8787

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:16/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 735938
2nd Prize Rs.7000/- 81980
3rd Prize Rs.3500/-
13617 24442 35193 46817 57787
68789 79401 79884 81525 92569
4th Prize Rs.200/-
1012 3280 3909 5018 6280 6448 7255
7277 7403 7581
5th Prize Rs.100/-
0086 0093 2062 2788 3434 3721 7851
8420 9074 9638
6th Prize Rs.50/-
0091 1266 2715 4301 6059 7338 8652
0180 1346 2845 4509 6117 7621 8795
0215 1478 3076 4535 6140 7633 8834
0316 1660 3123 4699 6171 7635 9024
0595 1739 3168 4770 6175 7638 9159
0743 1884 3406 4786 6274 7706 9534
0792 1889 3445 4866 6278 7729 9566
0851 1890 3485 5095 6282 8081 9677
1000 2131 3569 5106 6380 8143 9846
1041 2255 3829 5119 6411 8288 9968
1061 2280 3849 5203 6556 8328
1127 2308 4029 5345 6612 8366
1139 2379 4109 5383 6898 8400
1193 2477 4252 5442 6976 8572
1243 2579 4269 5714 7232 8573

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 745101
2nd Prize Rs.7000/- 67992
3rd Prize Rs.3500/-
12953 23257 23484 34617 45474
56572 67467 78936 89123 91814
4th Prize Rs.200/-
0875 2013 4128 4218 5726 6650 7299
7681 8458 9815
5th Prize Rs.100/-
0953 1118 1868 2435 3552 4146 4554
9027 9831 9875
6th Prize Rs.50/-
0062 2263 4065 4928 6113 7863 9218
0081 2351 4094 5062 6187 7978 9290
0357 2392 4122 5162 6204 8062 9359
0430 2426 4193 5323 6501 8076 9407
0726 2498 4255 5325 6546 8095 9594
0881 2620 4333 5377 6569 8244 9672
1063 2699 4412 5381 6622 8312 9760
1275 2807 4416 5571 6721 8413 9814
1774 2947 4570 5701 6881 8470 9928
1857 2960 4600 5758 7168 8478 9944
1883 3359 4695 5849 7232 8512
1940 3363 4767 5896 7414 8555
1973 3433 4796 5929 7488 8869
2162 3681 4854 5976 7624 9135
2169 3899 4872 6076 7830 9210

# దేశంలోనే ఉన్నతమైన ట్రైనింగ్ వ్యవస్థ నాసిన్

## - కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే ఉన్నతమైన ట్రైనింగ్ వ్యవస్థ నాసిన్ అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. మంగళవారం నాసిన్ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎంతో బిజీ షెడ్యూల్లో కూడా నాసిన్ కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 500 ఎకరాల భూమిని నాసిన్ కేంద్రానికి కేటాయించిందని, అలాగే, కేంద్ర విద్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి మరో 10 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. అలాగే హంద్రీనీవా నుండి మంచి నీటి సరఫరాకు కూడా సహకారం అందించడం వల్ల ఈ సంస్థను ఏర్పాటు చేయగలిగామన్నారు. 2014 నుండి ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వాలు ఇచ్చిన సహకారంతో ఈ సంస్థను ఏర్పాటు చేయగలిగామని, సహకారం అందించి ఈ ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం ఎంపి తలారి రంగయ్య, జడ్పీ ఛైర్పర్సన్ బోయగిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, హిందూపురం నవీన్నిశ్చల్, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డి, మడకశిర ఎమ్మెల్యే డా.తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని రాకతో పోలీసుల వలయంలో లేపాక్షి

**లేపాక్షి, జనవరి 16 ప్రభాతవార్త** శిల్పకళారామంగా పేరొందిన లేపాక్షి శ్రీవీరభద్రాలయాన్ని భారత ప్రధాని నరేంద్రమోడీ సందర్శించిన నేపథ్యంలో లేపాక్షి పోలీసుల భద్రతా వలయంలో పూర్తిగా వుండిపోయింది. అడిషనల్ డిజిపి బాబ్జి ఆధ్వర్యంలో ఐజి రవికుమార్, అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి నేతృత్వంలో నలుగురు ఎస్పీలు, పది మంది డిఎస్పీ, 20 మంది సిఐలు, 30 మంది ఎస్ఐలు, దాదాపు 700 మంది పోలీసులతో లేపాక్షి గత రెండు రోజులుగా కిక్కిరిసిపోయింది. లేపాక్షిలో పోలీసు నిబంధనలు సోమవారం సాయంత్రం నుండి అమలులోకి వచ్చాయి. సోమవారం మధ్యాహ్నం నుండి హెలిప్యాడ్ పనులు జరుగుతుండగా ఆ చుట్టుపక్కల ప్రాంతాన్ని పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకున్నారు. అదేవిధంగా లేపాక్షిలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా వున్నారా అని ఆరా తీశారు. లేపాక్షికి వచ్చే బస్సులను వాహనాలను బైపాస్రోడ్డు మీదుగా మళ్లించారు. లేపాక్షి ఆలయ ప్రధాన రహదారిని మంగళవారం ఉదయం నుండి పోలీసులు తమ ఆదీనంలోకి తీసుకుని బారికేడ్లను ఏర్పాటు చేశారు. ఆలయంలోకి పర్యాటకులు ప్రవేశించకుండా బందోబోస్తు ఏర్పాటు చేశారు. ప్రధాని రాక సమయంలో రోడ్లు నిర్మాణుష్యంగా కనిపించాయి. బారికేడ్ల నుండి రహదారిపైకి ఎవరూ రాకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎస్పి తిరుమలేశ్వర్రెడ్డి, చిత్తూరు ఎస్పి రిశాంత్రెడ్డి, గుంతకల్లు రైల్వే ఎస్పి చౌడేశ్వరి, హిందూపురం డిఎస్పి కంజాక్షన్, హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్, లేపాక్షి ఎస్ఐ గోపిలతో పాటు 700 మందికిపైగా పోలీసులు వున్నారు. లక్ష్మీనారాయణరెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి సంస్థను అందించడం

## ఈ ప్రాంతానికి గొప్పవరం - ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



**శ్రీ సత్యసాయిజిల్లా, జనవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాసిన్ కేంద్రాన్ని ప్రధాని నరేంద్ర మోడి ఇక్కడ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసులకు గొప్పవరమని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. నాసిన్ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగాముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కష్టమ్స్, ఇన్డైరెక్ట్ ట్యాక్స్ అండ్ నార్కోటిక్స్ అకాడమీ దేశంలోనే అతిపెద్ద సంస్థ అన్నారు. ఈ కార్యక్రమంలో తానుపాల్గొనడం సంతోషంగా ఉందని, నాసిన్ కంట్రోల్లో కెపాసిటీ బిల్డింగ్లో సమ గ్రశిక్షణ అందించే ఈ సంస్థ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సిబిఐసి వంటి సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారులకు ఉద్దేశించిందన్నారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాలో ప్రపంచ స్థాయి సంస్థ అయిన ఈ అకాడమీ నెలకొల్పినందుకు ప్రధాని నరేంద్రమోడికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంస్థను ఇక్కడకు తీసుకువచ్చే గొప్ప ప్రయత్నం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పలు సందర్భాల్లో ఇక్కడకు విచ్చేసి విశేష కృషి చేశారన్నారు. మన రాష్ట్రంలో ఏర్పాటైన ఇలాంటి మంచి సంస్థ మన రాష్ట్రం పేరు, ప్రతిష్టను కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిబింబించేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అన్నింటిని అనుసంధానించే గొప్ప సంస్థగా నిలుస్తుందన్నారు. దీనికి మూలకారకులైనటువంటి ప్రధానమంత్రి నరేంద్రమోడికి, ఆర్థిక మంత్రి నిర్మాల సీతారామన్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్ర ఉద్యోగుల సంఘం నేత సూర్యనారాయణకు ముందస్తు బెయిల్

**విజయవాడ,.జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ల ధర్మాసనం తుది తీర్పు ఇచ్చింది. ఈ కేసులో సూర్యనారాయణకు గతంలో న్యాయస్దానం మధ్యంతర బెయిల్ను గతంలో ఇచ్చింది. ఆయనకు బెయిల్ ఇవ్వడం వలన తన పలుకుబడిని ఉపయోగించి కేసులో సాక్ష్యాలు తారుమారు అయ్యే ప్రమాదం ఉందని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టులో వాదించారు. అయితే సూర్యనారాయణ విచారణకు సహకరిస్తున్నారా లేదా? అని ఉన్నతన్యాయస్దానంయ ప్రభుత్వన్యాయవాదిని ప్రశ్నించింది. అందుకు ప్రభుత్వన్యాయవాది ఒక్క సారి సూర్యనారాయణను విచారణకు పిలిచామని, అందుకు ఆయన సహకరించారని తెలిపారు. ఆయన సహకరిస్తున్నప్పుడు బెయిల్ ఇవ్వడం వలన నష్టమేమిటని న్యాయస్దానం ప్రశ్నించింది. ఆయనకు పూర్తి స్దాయి బెయిల్ను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి. అందుకు వీలుగా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో సూర్యనారాయణ తరుపున సిద్దార్ద లూథ్రా వాదించారు.

# ఓటమి భయంతోనే ప్రతిపక్షాలు పొత్తులు

## - శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దారెడ్డి విమర్శ



**అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో** రానున్న ఎన్నికల్లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైకాపా పార్టీ చేతిలో ఓటమి తప్పదన్న భయంతోనే ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమవుతున్నాయని షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో రాన్ను ఎన్నికల్లో ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా మరోమారు వైసీపీ విజయం సాధించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని రాష్ట్ర షాప్ చైర్మన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి స్పష్టం చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్మోహన్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎద్దుల రాతిదూళం లాగుడు పోటీల్లో బైరెడ్డి సిద్దార్థరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు రెండు నెలలు మాత్రమే గడువుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి ప్రజా సంక్షేమ పాలనతో అన్ని వర్గాల ప్రజల మన్ననలు చూరగొన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి నాయకత్వంలోని వైసీపీ పార్టీ ఒకవైపు ప్రతిపక్ష పార్టీలు అన్ని మరోవైపు నిలుస్తున్నాయన్నారు. 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పని చేశానని చెప్పుకునే చంద్రబాబు తన పాలనలో జరిగిన స్కాంలన్నీ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి వచ్చిన తర్వాత బయటపడుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు అవినీతిలో జైలుకు వెళ్లి నలుగురు షూరిటీగా ఇస్తే బయటికి వచ్చిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి నాయకత్వంలో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అంటున్నారని ఎద్దేవా చేశారు. ఎవరైనా కుటుంబంలో వ్యక్తి ఇబ్బందిపడితే వారి కుటుంబీకులు వారి వెంట ఉంటారని, అందుకు భిన్నంగా చంద్రబాబునాయుడుని అరెస్టు చేస్తే నారాలోకేష్ ఇక్కడ ఉండకుండా ఢిల్లీకి వెళ్లాడన్నారు. పవన్ కళ్యాణ్ సైతం తన తల్లిని చంద్రబాబు లోకేష్ అవమానించారని రాష్ట్రమంతా తిరిగి చెప్పుకున్నారన్నారు. మనకుటుంబంలో ఎవరినైనా, ఎవరైనా అవమానిస్తే కొడతం తిడతాం కుదిరితే నరుకుతామన్నారు. అందుకు భిన్నంగా నేడు పవన్ కళ్యాణ్ తన తల్లిని గురించి చంద్రబాబునాయుడు, నారా లో కేష్ అసభ్యంగా మాట్లాడారని పవన్ కళ్యాణ్ చెప్పుకుని నేడు అదే పార్టీతో పొత్తుపెట్టుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలన కోరుకుంటున్నారని, అందులో భాగంగానే కుప్పంలో ప్రజలు చంద్రబాబనాయుడును ఓడించే పరిస్థితి స్పష్టంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పోరేషన్ హరీష్ యాదవ్, బిసిసెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్గౌడ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించిన మంత్రి నాగార్జున, ఎంపి విజయసాయిరెడ్డి

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగరం నడిబోడ్డున అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులు తుది దశకు చేరు కున్నాయి. ఈ నెల 19న విగ్రహాన్ని సీఎం జగన్ ఆవిష్కరిన్తున్నారు. అంబేద్కర్ విగ్రహ



ఏర్పాట్లును రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంపీ కేశినేని, మంత్రి మేరుగ నాగార్జున, సీఎం వ్యక్తిగత వ్యవహారాల సమన్వకర్త తలశిల రఘురామ్, మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి అసిఫ్, తూర్పు నియోజకవర్గ ఇన్రార్జి దేవినేని అవినాష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్:ఢిల్లీరావు, పోలీసు కమీషనర్ క్రాంతి రాణా టాటా పరిశీలించారు. 125అడుగుల ఎత్తునిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి ఈ నెల 19న సీఎం జగన్ ఆవిష్కరిస్తున్నారు.

# కత్తులతో కోళ్ల పోరాటం

## అండగా ఖద్దరు సైన్యం - చేతులెత్తేసిన పోలీసులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జనవరి 16, ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాల ముసుగులో మూడు రోజులుగా కోళ్ల కత్తుల పోరాటంతో కోట్ల రూపాయలు చేతులు మారాయి. సాంప్రదాయ పేరు చెప్పి యదేచ్ఛగా కోడి పందాలు, గుండాట, పేకాటలతో పాటు మద్యం ఏరులై పారింది. అధికార వైఎస్సార్సిపి పాలకుల అండ దండలతో ఈ సంక్రాంతి సంబరాలు పోలీసుల హెచ్చరికలను సైతం బేకాతరయ్యాయి. భోగి పండుగ నాడు ప్రారంభమైన ఈ పందాలను మూడు రోజుల పాటు అడ్డు అదుపు లేకుండా నిర్వహిం చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జూదరులు తరలివచ్చి లక్షల్లో పందేలు కాశారు. బెట్టింగులు నగదుతో పాటు ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎం తదితర ఆన్లైన్ సర్వీసుల ద్వారా కూడా క్యాష్ బదిలీలయ్యాయి. కోడి పందాలు కోసు పందాలు పేరుతో ఒక్కో పందానికి వేల నుంచి లక్షల్లో జరిగాయి.



జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్సిపి ప్రజా ప్రతినిధులు దగ్గరుండి ఈ పందాలకు అండదండగా నిలవడంతో పాటు ఉన్నత స్థాయి నుంచి వచ్చిన రాజకీయ ఒత్తిళ్లకు పోలీసులు సైతం మిన్నకుండి పోవాల్సి వచ్చింది. ఎక్కడికక్కడ బరులు ఏర్పాటు చేశారు. గుండాట, పేకాట, మద్యం అమ్మకాలకు పోటీ నిర్వహించి అధిక రేట్లకు అనుమతులు ఇచ్చారు. పందాలు వద్ద వందలాదిగా వాహనాలు, కార్లు బారులు తీరాయి. పందెం బరుల వద్ద పందెం రాయుళ్లకు నేతలకు సకల వసతులు సమకూర్చారు. తిను బండారాలను వెస్ట్రన్ ఫుడ్తో పాటు టెంట్లను కూడా వేసి కనువిందు చేశారు. ఎన్నికల ఏడాది కావడంతో ఏ మాత్రం ఆటంకం లేకుండా సాగిపోయాయి. కోళ్లకు కత్తులు కట్టడంతో బరులలో పందెం పుంజులు రణ రంగాన్ని తలపించాయి. పలు ప్రాంతాల్లో నేతలకు ఫ్లెక్సీలు కట్టి తమ అండదండలను నిర్వాహకులు వెల్లడించారు.

# ప్రపంచ స్థాయి అకాడమీని ఏర్పాటు చేసినందుకు ప్రధానికి కృతజ్ఞతలు : సిఎం జగన్మోహన్రెడ్డి



**అనంతపురం, జనవరి 16 ప్రభాతవార్త బ్యూరో** అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో గోరంట్ల ప్రాంతంలో ప్రపంచ స్థాయి శిక్షణ సంస్థను ఏర్పాటు చేసినందుకు దేశ ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్కు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పాలసముద్రం దగ్గర మంగళవారం ప్రధాని నరేంద్రమోదీ పాల్గొన్న సమావేశంలో సీఎం జగన్మోహన్రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమీ రెండో క్యాంపస్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ కంట్రోల్లో కెపాసిటీ బిల్డింగ్లో సమగ్ర శిక్షణ అందించే ఈ సంస్థ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, సిబిఐసి వంటి సంస్థకు ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారుల కోసం ఉద్దేశించినది అన్నారు. అత్యంత వెనుకబడిన జిల్లాలో ఒకటైన అనంతపురం జిల్లాలో ప్రపంచ స్థాయి సంస్థ అయినటువంటి ఈ అకాడమిని నెలకొల్పినందుకు ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీకి నా ప్రగాఢ ధన్యవాదాలు, ఈ సంస్థను ఇక్కడకు తీసుకొచ్చే గొప్ప ప్రయత్నం చేయడమే కాకుండా, ఇది సాధించేందుకు నిర్మాలాసీతారామన్ అనేక సందర్భాలలో ఇక్కడికి రావడం, దీని కోసం మంచి ప్రయత్నం చేయడం మన కళ్లెదుటే కనిపించే వాస్తవం.
మన రాష్ట్రంలో ఏర్పాటవుతున్న ఇలాంటి మంచి సంస్థ మన రాష్ట్రం పేరు. ప్రతిష్టను మన దేశంలో కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిబింబించేలా.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అన్నింటిని అనుసంధానించే గొప్ప సంస్థగా నిలుస్తుంది. దీన్ని తీసుకొచ్చినందుకు మరొక్కసారి నరేంద్రమోదీకి, నిర్మలా సీతారామన్కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.



# పిసిసి అధ్యక్ష పదవికి గిడుగు రాజీనామా

**విజయవాడ.జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షపదవికి గిడుగు రుద్రరాజు రాజీనామా చేసారు. తన రాజీనామా లేఖను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు గిడుగు పంపించారు. వైఎస్సార్ తెలంగాణా పార్టీ నేత వైఎస్ షర్మిల ఇటీవల ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్గాంధీల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సాంకేతికంగాను ఆమె పార్టీ కాంగ్రెస్లో విలీనమయింది. కాంగ్రెస్లో చేరిన వైఎస్ షర్మిలకు ఏపీ బాధ్యతలు అప్పగిస్తారని గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతుంది. దీనిపై ఇటీవల రుద్రరాజు విజయవాడ వచ్చిన ఏపీ పార్టీ ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్ దగ్గర అసహనం వ్యక్తం చేసినా, మీడియా ఎదుట షర్మిల్ రాకను స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు. అమలాపురం పట్టణానికి చెందిన గిడుగు రుద్రరాజు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి సన్నిహితులు , కేవీపీ రామచంద్రరావుకు ఆత్మీయుడు. 2005 నుంచి 2007 వరకు వైద్యఆరోగ్యశాఖ ఇన్ఫ్రాస్టక్చర్ డెవలప్మెంట్ చైర్మన్గా, 2007 నుంచి 2011 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా ఉన్నారు. ఏపీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. ఇప్పటి వరకు ఆయన పార్టీ క్యాడర్ను పెంచడం మాట అటుంచితే, ఏపీ రాజకీయాల్లో కాంగ్రెస్ అస్దిత్వాన్ని బలీయంగా కన్పర్చే ప్రయత్నం చేసారు. పార్టీ అధిష్టానం ఆదేశాలకనుగుణంగా రుద్రరాజు రాజీనామా చేసారంటారున్నారు. దీంతో పీసీసీ పగ్గాలు షర్మిళకు అందించడానికి లైన్ క్లియర్ అయిందంటున్నారు, మరో వైపు షర్మిలకు పీసీసీ పగ్గాల అప్పగించే అంశాన్ని రాష్ట్రానికి చెందిన మాజీ కేంద్ర మంత్రులు, ఎంపీలు వ్యతిరేకిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే అమలాపుకం మాజీ ఎంపీ హర్షకుమార్ ఈ అంశాన్ని వ్యతిరేకిస్తూ ప్రకటన చేసారు.



విమానాశ్రయంలో ప్రధానికి స్వాగతం పలికేందుకు వేచి చూస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

# సత్యసాయి విమానాశ్రయంలో ప్రధానికి ఘనస్వాగతం

**పుట్టపర్తి, జనవరి 15, ప్రభాతవార్త** భారత ప్రధాని నరేంద్రమోడికి పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు ఘనస్వాగతం లభించింది. మంగళవారం మధ్యాహ్నం 12:50 గంటలకు ప్రధాని పుట్టపర్తి విమానాశ్రయం చేరుకోగా, అధికారులు, నేతలు ఘనంగాస్వాగతం పలికారు. రాష్ట్ర స్పెషల్చీఫ్ సెక్రెటరీ డాక్టర్ రజత్ భార్గవ్, డిప్యూటీ సిఎం నారాయణస్వామి, హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్, పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్, అడిషనల్ డిజి శంకర్ భక్తబాజీ, డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, ఆర్డిఓ భాగ్యరేఖ, బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పార్థ సారథి, గుడిసె దేవానంద్లతో పాటు ఏయిర్పోర్టు భద్రతా అధికారులు ప్రధానికి పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు. అనంతరం 01:03 నిమిషాలకు ప్రత్యేక హెలీకాప్టర్లో లేపాక్షి బయలుదేరి వెళ్ళారు. తదుపరి నాసిన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని సాయంత్రం 05:50 నిమిషాలకు శ్రీసత్యసాయి విమానాశ్రయం చేరుకున్న ప్రధాని కొచ్చిన్ బయలుదేరి వెళ్ళారు. ప్రధానికి వీడ్కోలు పలికిన వారిలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి, ఆర్డిఓ భాగ్యరేఖ, బిజెపి నాయకులు శ్రీకాంత్, రమేష్ నాయుడు, రామస్వామి, నరసింహయ్య, సావిత్రి ఉన్నారు.

# ఘనంగా భారత వాతావరణశాఖ 150 వసంతాల వేడుకలు

**నెల్లూరు,జనవరి16 ప్రభాతవార్త -విద్య** భారతీయ వాతావరణశాఖ ఏర్పటి నేటికి 150 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు వాతావరణ శాఖ కార్యాలయ ఇన్చార్జ్ఎస్ఆర్. విమల, వాతావరణ శాస్త్రవేత్త మన్నేపల్లి మురళీకృష్ణలు మాట్లాడుతు 2024 జనవరి 15 నాటికి డిల్లీలోని మౌసమ్ భవన్లో భాతర వాతావరణశాఖను ప్రారంభించి 150 వసంతాలు పూర్తిచేసుకోవటం జరిగిందన్నారు. అలాగే నెల్లూరు నగరంలో 1888 సెప్టెంబరు19న ప్రారంభించటం జరిగిందని గుర్తు చేశారు. ప్రారంబించన నాటినుండి వాతావరణంలో జరుగుతున్న మార్పులు, ఉష్ణోగ్రతల్లో మార్పులు, వర్షపాతం, గాలిలో తేమశాతం, గాలి వేగం, వాతావరణ పీడనము, గాలి దిశ, తదితర వాటితోపాటూ ప్రకృతి వైపరిత్యాలు , ఉపద్రవాలు సంబవించినప్పుడు ముందుగా వాటిని పసిగట్టి ప్రభుత్వంతోపాటూ ప్రజలను కూడా అప్పమత్తం చేయటం ద్వారా వేల ప్రాణాలు కాపాడగలిగామన్నారు. అమరావతిలోని రాష్ట్ర వాతావరణశాఖ కార్యాలయంతో ఎప్పటికప్పుడు అనుసందానం చేసుకుంటూ ప్రజలను విపత్తుల నుండి కాపావడటమేధ్యేయంగా విధులు నిర్వహించటం జరిగిందన్నారు. ప్రజల ధన, ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా ముందస్తు హెచ్చరికలు చేస్తూ వారిని రక్షించటం తమకెంతో తృప్తిని కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిఫిక్ అసిస్టెంట్ జి.సంజయ్, పి.జయశీల, మెహనరావులతోపాటూ సందర్శకులు పాల్గొన్నారు.



# పల్నాడు సంక్రాంతి వేడుకలలో కలెక్టర్ డ్యాన్స్

## - ప్రొఫెషనల్స్కు దీటుగా కలెక్టర్ శివశంకర్ నృత్య ప్రదర్శన

**నరసరావుపేట, జనవరి 16 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ అద్భుతమైన డ్యాన్స్ ప్రదర్శన చేసారు. ప్రొఫెషనల్ డ్యాన్సర్ను తలపించే విధంగా ఆయన సినిమా పాటలకు డ్యాన్స్ చేసారు. చిరంజీవి పాటలతో పాటు ప్రత్యేకంగా సినీ గాయకులు ఆలపించిన తెలుగు సూప ర్ హిట్ పాటలకు ఆయన డ్యాన్సలర్తో కలిసి కాలు కదిపారు. కార్యక్రమానికి హాజరైన వేలాదిమందిని కలెక్టర్ శివశంకర్ డ్యాన్సలు విశేషంగా అల రించాయి. ప్రత్యేక శిక్షణ పొందిన యువతకు ఎంత మాత్రం తగ్గకుండా ఆయన డ్యాన్స్లో చూపిన ప్రతిభ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలచే కేరింతాలు, చప్పట్లు కొటించాయి. ముఖ్యంగా చిరంజీవి సూపర్ హిట్ వాల్తేరు వీరయ్య సినిమాలోని పాటకు కలెక్టర్ స్టెప్లు అకట్టుకున్నా యి. తన హోదాను మరిచి కొద్దిసేపు ఆయన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇదాంతా జిల్లా సంక్రాంతి సంబరాలలో చోటుచేసుకుంది.. జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ ఆధ్యక్షతన పట్టణంలోని డిఎస్ఏ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా ఏర్పాటు చేసారు. భోగి, సంక్రాంతి, కనుమ, మూడు రోజుల పాటు ఈ కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కలెక్టర్ పాటు జేసి శ్యాంప్రసాద్ జిల్లా స్దాయి అధికారులు వేడుకలలో పాల్గొన్నారు. కాగా సినిమా పాటల గానంతో పాటు డ్యాన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గత ఏడాది సంబరాలలోనూ ఇదే విధంగా డ్యాన్స్ చేసి అకట్టుకున్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి తనకు డ్యాన్స్ హాబిగా ఉండేదని తెలిపారు. తమ గ్రా మంలో వివిధ సందర్భలలో పండుగ వేడకలలో స్నేహితులతో కలిసి డ్యాన్స్ చేసేవారమన్నారు. పల్నాడు జిల్లా సంక్రాంతి సంబరాలు విజయవం తం చేసిన అధికారులకు, ప్రజలకు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ అభినందనలు తెలిపారు.



జిల్లా కలెక్టర్ డ్యాన్స్ దృశ్యాలు

# అంబరాన్నంటిన జల్లికట్టు సంబరాలు



**చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త:** పట్టీల కోసం పోటెత్తిన యువతతో ఏ.రంగంపేట కిటకిటలాడింది. సంక్రాంతి సంబరాలలో అరుదైన ఘట్టంపశవుల పండుగను గ్రామీణ యువత ఉత్సహంగా జరుపుకున్నారు. ఇందు లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, ఆరేపల్లి రంగంపేటలో జల్లికట్టు సంబరాలు అంబరాన్నంటేలా వైభవంగా నిర్వహించారు. పాడి రైతు ఎద్దుకు కట్టిన పట్టీని ఒడిసి పట్టుకోవడం కోసం పోటెత్తిన పౌరుషంతో యువత పోరాటమే చేసింది. జల్లికట్టు సంబరాలకు వందలాది పాడి ఆవులను, ఎద్దులను ముస్తాబు చేశారు. ఏడాదికి ఒకమారు పాడిరైతులు జరుపుకునే పశువుల పండుగ రోజున ఏరువాకలో తమకు చేదోడుగా నిలిచి పండిన పంటలను ఇంటికి చేర్చే కాడెద్దులకు పూజలు జరిపించి వాటిలోని ఉత్సాహాన్ని, పౌరుషాన్ని వెలికితీయడమేలక్ష్యంగా జల్లికట్టు సంబరాలు నిర్వ హిస్తారు. ఈ క్రమంలో పాడిరైతు తనఎద్దు కొమ్ములకు ఒక చెక్కతో అందంగా మలచబడిన పట్టీని కట్టీ జనంలోకి వదలిపెడతాడు. తన ఎద్దు కొమ్ములకు కట్టిన పట్టీని గెలుచుకున్న వారు పౌరుషానికి ప్రతీకగా భావిస్తారు. జల్లికట్టు సంబరాలలో తమ పౌరుషాన్ని ధీటుగా ప్రదర్శించేందుకు యువత సైతం రెట్టించిన ఉత్సాహంతో పోటెత్తిన పోట్లగితలను నిలువరించి పట్టీని సొంతం చేసుకునేందుకే బరితెగించి యుద్ధమే చేశారు. ఈ సాహస కృత్యంలో పటువురు పల్టీలుకొట్టి గాయాలపాలయ్యారు.
ఈ జల్లికట్టు సంబరాలను తిలకించేందుకు ఉమ్మడి చిత్తూరు జిల్లాతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వేలాధి మంది చేరుకోవడంతో ఏ.రంగంపేట జనసంద్రమయ్యింది.

వార్త

తనకై తాను మంచి విద్యార్థి కాలేని వాడు ఎన్నటికీ మంచి ఉపాధ్యాయుడు కాలేడు.

-లాలా లజపతిరాయ్

# అమలుచేయలేని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కానీ చెప్పింది చేయడం మాత్రం ఎంతోకష్టతరం. అలా హామీలిచ్చి ఆ తర్వాత మాటమార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. కేవలం కొందరు మాత్రమే ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుని చిరస్థాయిగా నిలిచిపోయారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా కాదా? అందుకు తగిన వనరులున్నాయా? అమలుచేసేందుకు సిబ్బంది ఉన్నారా? తదితర అంశాలన్ని పరిశీలించుకుని మాట ఇవ్వాలి. చట్టంచేయాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటల్లోనే కాదు చట్టాలుచేసి కూడా అమలుచేయలేకపోతున్నారు. అందుకుప్రధాన కారణం అమలులో చిత్తశుద్ధి లేకపోవడమనేది కాదనలేని వాస్తవం. చట్టాలు చేసేటపుడు నిబంధనలు విదించేటపుడు ఉన్నశ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటంలేదు. అందుకే ఈ వ్యవస్థ అంతకంతకూ పెరిగిపోతున్నది. కరోనా రక్కసి ప్రభావం విద్యారంగంపై ముఖ్యంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలపై తీవ్రంగాచూపుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది విద్యార్థులు, నిరుపేదల పిల్లలు బడిబాట మానేసి బాలకార్మికులుగా అవతారమెత్తారు. దీనికితోడు విద్యావిధానంలో చేస్తున్న మార్పులు, చేర్పులు, పెరుగుతున్న సాంకేతికత కూడా వారిని దూరంచేస్తున్నాయే మోననిపిస్తున్నది. ఆర్థిక వసతులు లేకపోవడం, కంప్యూటర్, వాట్సాప్ ఫోన్లు కొనలేక కొన్నా సాంకేతిక పరిజ్ఞానం లేక ఇవన్నీ ఉన్నా అక్కడ ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం చాలా మంది విద్యార్థులు చదువుకు స్వస్తిచెప్పారనే చెప్పవచ్చు. కరోనా రక్కసి సృష్టించిన భీభత్సంతో ఇతర రంగాలతోపాటు విద్యారంగంపై కూడా తీవ్రప్రభావం చూపుతున్నాయి. పాఠశాలలకు రావడానికి విద్యార్థులు మొగ్గుచూపడం లేదు.

వ్యవసాయ పనుల్లోను పరిశ్రమల్లోను కార్మికులుగా జీవనం గడుపుతున్నారు. దీనితో బాలకార్మిక వ్యవస్థ మళ్లీ విస్తరించిపోతున్నది. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేయడం హర్షధ్వానాలు వ్యక్తంచేయడం ఆ తర్వాత ఆచ రణలో త్రికరణశుద్ధిలేకపోవడంతో వారు ఆశించిన ప్రయోజ నాలు చేకూరడంలేదనేది జగమెరిగిన సత్యం. ఫలితంగా ఆటపాటలు చదువు సంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలల జీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాత చట్టాలకు పదునుపెట్టి కొత్త చట్టాలు తీసకువచ్చామని ఎన్నిసార్లు పాలకులు ప్రకటనలు మీద ప్రకటనలు గుప్పిస్తున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గం ఏదో ఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. అన్నింటికంటే ప్రధానంగా ఈ కూపంనుంచి బయటకు తీసుకువచ్చిన బాలకార్మికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయడంలో పాలకులు విఫలం అవుతున్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను పరిగణనలోనికి తీసుకుని నిర్దిష్ట చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో ఏళ్లనుంచి జరుగుతున్నా చాలా మంది అధికారులకు తెలిసినా,పాలకులను నమ్మించేందుకు కాగితాలమీద ఏదోరాసుకుని కాలం గడుపుతున్నారు. స్వాతంత్రం వచ్చినప్పటినుంచి నాటిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొదలుకుని నేటిప్రధాని నరేంద్రమోడీ వరకూ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్‌కలాం తదితర పెద్దలెందరో బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని వారిజీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారే. ఎన్నో కార్యక్రమాలు మరెన్నో పథకాలుప్రవేశపెట్టి ప్రోత్సహించిన వారే. రాజ్యాంగ నిర్మాతలు కూడా ఈ షయంలోప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ, బాల కార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ)అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేత వయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించి పనుల్లో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు స్పష్టంచేస్తున్నాయి. తల్లితండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాలకోసం పిల్లలు వయసుకుమించిన భారం ఉన్న పనుల్లో నియమించరాదనిరాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. న్యాయస్థానాలుకూడా ఈ విషయంలో ఎన్నోసార్లు పాలకులను హెచ్చరించాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అంతా కాగితాలకే పరిమితం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే ఎంతోమంది బాలకార్మికులకు విముక్తికల్పించి, వారి వారి రాష్ట్రాలకు పంపినా అలా వెళ్లినవారు తిరిగి పాతపనులకే ఏదో మార్గంలో చేరుకుంటున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేయడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతోంది. చట్టాలు చేసామని సంబరపడిపోతే సరిపోదు. అవి అమలుకు అవసరమైన సిబ్బందిని వాతావరణం కల్పించాయి. తల్లితండ్రులే తమ పిల్లలను నాలుగు డబ్బులకోసం ఇలాంటిపనుల్లో చేరుస్తున్నారన్న వాదనను తోసిపుచ్చలేం. పాలకులు ఒక్కవిషయం మనసుపెట్టి ఆలోచించాలి. లేత వయసులో చదువు సంధ్యలతో ఆడుతూ పాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడోకనిపించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లితండ్రులు ఎంతటి మానసిక క్షోభకు గురవుతుంటారో వేరే చెప్పనక్కర్లేదు. పేగు తెంచుకుని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం రాయిపనికి పంపడానికి కారణం కేవలం వారి పేదరికం అనేది కాదనలేని వాస్తవం. ఆపిల్లలుచేయ రాని, చేయలేని, చేయకూడని పనులు చేస్తూ ఎన్ని బాధ నలను అనుభవిస్తున్నారనేది ఆ తల్లితండ్రులకు తెలియంది కాదు. అయినా వారి ఆర్థిక పరిస్థితులు వారిని నోరు విప్పనీయడంలేదు.

తల్లితండ్రులకు దూరమైన వారిప్రేమ వాత్సల్యాల కోసం ఆ పసిహృదయాలు ఎంత వేదన పడుతుంటాయో చెప్పడానికి మాటలు సరిపోవు. కేవలం ఆ కటుంబాన్ని పీడిస్తున్న దారిద్ర్యమే ఏకైక కారణం. ఆకోణంలో ఆలోచిస్తే కొంతమేరకయినా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

జ్ఞానం ఉన్న చోట శక్తి ఉంటుంది, తెలివి ఉన్న చోట వెలుగు ఉంటుంది.



స్వామి వివేకానంద

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.



ఎమర్సన్

# గ్యారెంటీల అమలులో ఆర్థిక భద్రతను మరవొద్దు!

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరుగ్యారెంటీలలో విద్య,వైద్యం విషయంలో ప్రకటించిన 'యువ వికాసం' చేయూత(ఆరోగ్యశ్రీ భీమా పరిధి పెంపు) గ్యారెంటీల అమలు హర్షించదగ్గది. మిగతా గ్యారెంటీలలో సవరణలు,మార్గదర్శకాలు స్వీకరించి అమలు చేయాలని రాష్ట్రంలోని మెజారిటీ సామాన్య ప్రజలు, విద్యావంతులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు.మరి గ్యారెంటీ పథకాల అమలులో ప్రభుత్వం కొంతమార్పులు, చేర్పులు స్వీకరించి ఆర్థికభారాన్ని తగ్గించుకొని అమలు దిశగా అడుగులు వేస్తుం దాలేక లక్షలకోట్ల ప్రజాధనాన్ని ఉచితాల పేరుతో వృధా చేస్తుందా? అనేదిసమీపం భవిష్యత్‌లో తేలనుంది.

శ్రీనివాస్ గుండోజు

అధికారంలోకి రావడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటిస్తూ వాటిని అమలు చేస్తూ ఉంటాయి. అయితే, నిజంగా ప్రజలు వారంతట వారు అభివృద్ధి కావడానికి వారికికావల్సింది నాణ్యమైన ఉచితవిద్య, వైద్యం మాత్రమే.కానీ ఆ రెంటిని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేసి వారి వెన్నుదన్నుతో ప్రభుత్వాలను నడుపుతూ ప్రజలను మరింత సోమరిపోతులను చేస్తూ ఉచిత పథకాలను డిజైన్ చేసుకొని రంగంలోకి దూకుతాయి రాజకీయ పార్టీలు. ఈక్రమంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా పాలించింది. ఉచిత పథకాల అమలు, ప్రజాధనాన్ని ఇష్టా రీతిని ఖర్చు చేయడంతో మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం ఇప్పటికే సుమారు 7లక్షల కోట్లకు దగ్గరలో అప్పుల్లో ఉన్నట్లు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించిన శ్వేతపత్రం ద్వారా తెలుస్తోంది. అయితే ఇటీవలే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ ఉచితాలను మరిపించేలా కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రకటించి ప్రజలను ప్రసన్నం చేసుకొని అధికారం చేజిక్కించుకోవడం గమనించదగ్గ విషయం. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను తు.చ తప్పకుండా అమలు చేస్తే రాష్ట్రం మరింత అప్పులపాలు అవుతుందనడంలో సందేహమేలేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అవేవి పట్టించుకోకుండా, ప్రకటించిన గ్యారెంటీ పథకాల అమలులో తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటూ వేగవంతంగా అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా వడివడిగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతోంది.ఉచితాలైనప్పటికీ వాటి ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందినప్పుడు, అర్హుల సంఖ్య గణనీయంగా తగ్గించగలిగినప్పుడు ఉచిత పథకాల మూలంగా ఆర్థిక భారం రాష్ట్ర ప్రభుత్వంపై అధికంగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. అలా చేస్తే ఉచితాల మూలంగా ఆర్థికభారం రాష్ట్ర ప్రభుత్వంపై అధికంగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. అలాచేస్తే ఉచితాల అమలు మూలంగా రాష్ట్రంపై పడే అప్పుల భారాన్ని తగ్గించి, తదనుగుణంగా రాష్ట్ర ప్రజలపై పన్నుల మోత, నిత్యావసర సరుకులపై అధిక ధరలను నివారించవచ్చు. అలా కాకుండా ఎమ్మెల్యేలు లోకల్ లీడర్ల పైరవీలకు లొంగి గతప్రభుత్వాల మాదిరిగానే ఉచిత సంక్షేమ పథకాలను అనర్హులకు కట్టబెడుతూ అమలు చేస్తే లక్షల కోట్ల ప్రజా ధనభారం తిరిగి ప్రజలపైనే పడి రాష్ట్రం మరింత అప్పులపాలు అవుతుందనడంలో సందేహమే లేదు. సమాజంలోని నాలుగు వర్గాల వారిని ప్రధానంగా లక్ష్యంగా చేసుకొని కాంగ్రెస్‌పార్టీ ఈ ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. మహిళలు,యువత, రైతులు, వృద్ధులే ఈ నాలుగు వర్గాలు.అయితే వీటిని ఎలా అమలు చేస్తారు? వీటి విధివిధాలు ఏమిటి? ఈ పథకాల అమలు ద్వారా ఎదురయ్యే ఆర్థిక భారాన్ని కాస్తోకూస్తో ఎలా తగ్గించుకోగలం? గ్యారెంటీ పథకాలలో ప్రజలు, సామాన్యులు, మేధావులు సూచిస్తున్న మార్పులు, చేర్పులేంటి అనేది ఇప్పుడు చర్చించాల్సిన విషయం. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు ముందుకు సాగుతున్న ఆరు గ్యారెంటీలను కొన్ని సవరణలు చేయకుంటే ఈ ఆరు గ్యారెంటీల అమలు కోసం మరిన్ని లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేయాల్సి ఉంటుందని నిపుణులు, మేధావులు సెలవిస్తున్నారు.అర్థవంతమైన ఖర్చు కోసం అప్పుచేసినా ఫలితం కనిపిస్తే సంతోషించాలి. అలా కాకుండా అర్థరహితమైన ఖర్చుకోసం అప్పులు చేస్తే ఫలితాలు భవిష్యత్ తరాలను అంధకారంలోకి నెడుతాయి. ఈ ఆరుగ్యారెంటీలలో చేపట్టవలసిన సవరణల గూర్చి విశ్లేషిస్తే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతిమహిళకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం,రూ.500లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్రమంతటా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం అందిస్తోంది ప్రభుత్వం.అయితే,నెలకు 2,500ఆర్థిక సాయం,రాష్ట్రమంతా ఉచిత బస్సు సదుపాయాల విషయంలో కొన్ని సవరణలు చేసి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎలాంటి ఉద్యోగం, స్వయం ఉపాధిలేని




పేద మహిళలకు మాత్రమే వర్తించేలా మార్గదర్శకాలు పాటించి అమలు చేస్తే, లబ్ధిదారులైన మహిళల సంఖ్య గణనీయంగా తగ్గించవచ్చు. ఫలితంగా ఈ పథకం అమలు ద్వారా ప్రభుత్వంపైపడే ఆర్థికభారం గణనీయంగా తగ్గుతుంది. రూ.500లకే అందించే గ్యాస్ సిలిండర్ విషయంలోనూ కొన్ని మార్గదర్శకాలను పాటించి దారిద్ర్యరేఖకు దిగువన గల కుటుంబాలకు సంవత్సరానికి 6సిలిండర్లు మాత్రమే 500 రూపాయలకు అందిస్తే ప్రభుత్వంపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గించుకునే అవకాశాలున్నాయి.రైతు భరోసా ద్వారా ప్రతిఏటా రైతుల, కౌలు రైతులకు ఎకరానికి రూ.15,000 పెట్టుబడిసాయం,వ్యవసాయ కూలీలకు రూ.12,000 ఆర్థిక సాయం, వరిపంటకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటన విషయంలో గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధులా కాకుండా కేవలం 5నుండి 10 ఎకరాలలోపు పంట విస్తీర్ణం కలిగిన రైతులకు మాత్రమే ఈ పథకాన్ని అమలు చేస్తే చిన్నకారు రైతులకు మేలు జరుగుతుంది. అలాగే ప్రభుత్వంపై ఆర్థికం భారం సైతం గణనీయంగా తగ్గుతుంది. ఇక గృహజ్యోతి పథకం ద్వారా వాడే 200 యూనిట్ల కరెంటు ఉచిత విషయంలో అవసరమైన మార్గదర్శకాలను స్వీకరించి ప్రభుత్వం ఆర్థికభారాన్ని తగ్గించుకోవడం మంచిది. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయాం విషయానికి వస్తే గత ప్రభుత్వం ప్రభుత్వభూములను వారిని వారి ఎమ్మెల్యేలలో కబ్జాలు చేయించింది అనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పథకం అమలు చేయాలంటే పేదలకు ప్రభుత్వ భూమిలో ఇళ్లస్థలాలు ఇవ్వాలంటే, ఖచ్చితంగా ప్రభుత్వ భూముల రీ సర్వే నిర్వహించి అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి పొందాలి.ఇక తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలంతోపాటు నెలకు 25వేల పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోంది. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించుకోవాల్సినఅవసరం ఉంది.తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పిస్తే వారి వారి అర్హతల మేరకు ఏదైనా శాఖలలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించి, ఇంటిస్థలం కేటాయిస్తే బాగుంటుందని అత్యధిక శాతం సామన్య ప్రజలు, విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు.ఉద్యమకారులస్ఫూర్తిని ప్రభుత్వాలు గుర్తించి, వారి ఆశయ సాధనకు కృషి చేస్తూ ముందుకు సాగితే అదేవారికి ప్రభుత్వం ఇచ్చిన నజరానాగా అభివర్ణించవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో సవరణలు లేకుండా అమలు చేయవచ్చు అని చెప్పగలిగే పథకం 'యువవికాసం' మాత్రమే దాని ద్వారా విద్య భరోసా కార్డు కింద ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు రూ.5 లక్షల పరిమితితో వడ్డీరహిత ఆర్థిక సాయం. కాలేజీ ఫీజులు,పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్ కొనుగోళ్ల హాస్టల్ ఫీజులు, ల్యాప్‌టాప్, పరీక్షఫీజులు, పరిశోధనా పరికరాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, ఇతర విద్యా సంబంధిత చెల్లింపుల కోసం ఈమొత్తాన్ని అందిస్తారు.ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు చేస్తారు.ఈ రోజున ఒక బీద కుటుంబం తమ పిల్లల ఉన్నత చదువుల కోసం ఆర్థిక భారాన్ని మోయలేక, ఉన్నత చదువులలో రాజీ పడి వారిపిల్లల భవిష్యత్‌ను వారే కాలరాసుకోవడం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేద విద్యార్థులకు ఉన్నత విద్యన భ్యసించే సమయంలో ఈ యువవికాసం గ్యారెంటీ పథకం ముమ్మాటికీ అభినందించదగ్గదని చెప్పవచ్చు. కావున ఇది అందరూ ఆహ్వానించదగ్గ గ్యారెంటీ పథకం. చేయూత పథ కం ద్వారా పెన్షన్‌దారులకు నెలకు రూ.4,000 పింఛను, రూ.10లక్షలవరకు ఆరోగ్యశ్రీకింద ఇన్సూరెన్స్ సదుపాయం. ఇందులో ఆరోగ్యశ్రీ భీమా పరిధి10లక్షల వరకు పెంచడం సముచితమే అయినప్పటికీ చేయూతద్వారా పెన్షన్ నాలుగు వేలుఅందించే విషయంలో ఏపీప్రభుత్వం అమలుచేస్తున్నట్లు దఫాదఫాలుగా పెన్షన్‌ను పెంచుతూ ఐదేళ్లలో ప్రభుత్వ కాలంలో 4,000రూపాయల వరకు పెన్షన్‌అందించేవిధంగా చర్యలు చేపడితే ప్రభుత్వంపై అధికఆర్థిక భారం పడకుండా నివారించవచ్చు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరుగ్యారెంటీలలో విద్య,వైద్యం విషయంలో ప్రకటించిన "యువ వికాసం' చేయూత(ఆరోగ్యశ్రీ భీమా పరిధి పెంపు) గ్యారెంటీల అమలు హర్షించదగ్గది. మిగతా గ్యారెంటీలలో సవరణలు,మార్గదర్శకాలు స్వీకరించి అమలు చేయాలని రాష్ట్రంలోని మెజారిటీ సామాన్య ప్రజలు, విద్యా వంతులు, మేధావులు అభిప్రాయపడుతున్నారు.మరి గ్యారెంటీ పథకాల అమలులో ప్రభుత్వం కొంతమార్పులు, చేర్పులు స్వీకరించి ఆర్థికభారాన్ని తగ్గించుకొని అమలు దిశగా అడుగులు వేస్తుం దాలేక లక్షలకోట్ల ప్రజాధనాన్ని ఉచితాల పేరుతో వృధా

# ప్రపంచంలో నిరుద్యోగుల సంఖ్య పెరగనుందా?

డి.జె.మోహన్‌రావు

అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్-ఐయల్‌ఒ) వరల్డ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ సోషల్ ఔట్‌లుక్ ట్రెండ్స్(ప్రపంచ ఉపాధి, సామాజిక దృక్పథం పోకడలు) 2024 నివేదికను ఈనెల 9న విడుదల చేసింది. ఈ నివేదిక ప్రపంచ ఉపాధి, సామాజిక పోకడలను సమగ్రంగా అందిస్తుంది. నిరుద్యోగం, ఉద్యోగ కల్పన, శ్రామికశక్తి భాగస్వామ్యం, వారు చేసే పని గంటలతోసహా తాజా లేబర్ మార్కెట్ పోకడలను సమగ్ర అంచనాను వివరిస్తుంది. ఉద్యోగాల నాణ్యత, అనధికారిక ఉపాధి, ప్రాబల్యం, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలలో నివసించే ఉద్యోగులు సమస్యలను కూడా పరిశోధిస్తుంది. ఈ నివేదిక ప్రకారం ప్రపంచంలోని శ్రామిక శక్తిలో ఐదు శాతం మందికి ఉద్యోగం లేదు. ఉద్యోగం, ఉపాధి కోసం వెతుకుతున్న నిరుద్యోగుల సంఖ్య రెండూ కొవిడ్ మహమ్మారి ముందుస్థాయి కంటే తగ్గాయి. మహమ్మారి ముందు కంటే ఇది మెరుగైన పరిస్థితి. కానీ ఇది కొనసాగేలా ఇంకా పరిస్థితులు నెలకొల్పబడలేదు. 2023 సంవత్సరంలో పనికోసం వెతుకుతున్న నిరుద్యోగులసంఖ్య ధనిక దేశాల్లో 8.2శాతం ఉండగా,పేద దేశాల్లో ఇది 20.5 శాతంగా రాబోయే 12 నెలల్లో అదనంగా రెండు మిలియన్ల మంది ప్రజలు ఉద్యోగం కోసం వెతుకుతారని అంచనా. ప్రపంచంలోని అత్యధిక ధనికదేశాలు ద్రవ్యోల్బణం కారణంగా జీవనప్రమాణాలు క్షీణించడాన్ని చవిచూశాయి. ఈ క్షీణత అనేది త్వరగా కోలుకునే అవకాశం కనిపించడం లేదు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నిపుణులు అధిక,తక్కువ ఆదాయ దేశాలమధ్య గణనీయమైన వ్యత్యాసాలున్నాయని చెప్పారు.2022 సంవత్సరంలో 5.3శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు2023 సంవత్సరంలో కొద్దిగా వెనుకబడి 5.1 శాతంగా నమోదైంది. ఈ రేటు సంపన్న దేశాలలో 4.5 శాతంగా ఉండగా, తక్కువ ఆదాయ దేశాలలో ఇది 5.7 శాతంగా ఉంది. 2024 సంవత్సరంలో ఈ నిరుద్యోగిత రేటు 5.2 శాతానికి పెరగవచ్చని తెలిపింది. భవిష్యత్తులో ప్రపంచ నిరుద్యోగం పెరగనుంది. 2023లో అత్యంత పేదరికంలో జీవిస్తున్న వారు దాదాపు పది లక్షల మంది పెరిగారు. మితమైన పేదరికంలో జీవించే కార్మికుల సంఖ్య 2023లో 84లక్షలు మంది పెరిగారు. దీనిమూలాన ఆదాయ అసమానత కూడా పెరిగింది. పన్నుల అనంతర ఆదాయక్షీణత యాగ్రిగేట్ డిమాండ్, మరింత స్థిరమైన ఆర్థిక పునరుద్ధరణకు హానికరం అని నివేదిక పేర్కొంది. ప్రభుత్వ, వినియోగ, పెట్టుబడి వ్యయాల నికర ఎగుమతుల మొత్తాన్ని యాగ్రిగేట్ డిమాండ్ అని మాంద్యం నుండి ఆర్థికవ్యవస్థ పుంజుకొని తిరిగి విస్తరించడాన్ని ఆర్థికపునరుద్ధరణ అనిఅంటారు. అనధికార ఆర్థికవ్యవస్థను పరిష్కరించడానికి వివిధ విధాన కార్యక్రమాలు ఉన్నప్పటికీ అనధికారికంగా ఉపాధిపొందుతున్న వ్యక్తుల సంఖ్య స్థిరంగా ఉంటుందని భావిస్తున్నారు. ఇలాంటి వారు 2024లో ప్రపంచ శ్రామిక శక్తిలో దాదాపు 58 శాతం మంది ఉంటారని అంచనా వేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గత సంవత్సరం మే నెలలో ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి కొవిడ్-19కి ముగింపుగా ప్రకటించినప్పటికీ మహమ్మారి ప్రకంపనలు ఇప్పటికీ అవగతం చెందుతూనే ఉన్నాయని ఈ నివేదిక వెల్లడించింది.ఇప్పటికీ దీర్ఘకాలిక కొవిడ్‌తో బాధపడుతున్న వారిలో20శాతం లేదా అంతకంటే ఎక్కువమంది పోస్ట్ కొవిడ్ లక్షణాలు,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, వీరి వలన ఉత్పాదకత తగ్గుముఖం పట్టిందని నివేదిక పేర్కొంది. •

# సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

డాక్టర్ నీలం సంపత్

ఆదివాస యుగం నుండి ఆధునిక యుగం వరకు మానవ నాగరికత పరిణామాన్ని నిశితంగా పరిశీలించినప్పుడు మానవుడెప్పుడూ సంఘజీవే. చరిత్ర పరిణామ క్రమంలో బ్రిటన్‌లో ఆవిష్కృతమైన పారిశ్రామిక విప్లవం మానవాళి ఆలోచనలో, జీవనశైలిలో పెనుమార్పులను తీసుకురావడం ద్వారా ప్రపంచ గమనాన్నే మార్చివేయడం గమనార్హం.అప్పటి వరకూ హిట్ అండ్ మిస్ మెథడ్‌పైనే ఆధారపడిన మానవాళి దైనందిన జీవన విధానం ఊహకందని ప్రామాణిక సూత్రాలతో కూడిన శాస్త్రీయ ఆలోచన విధానం వైపు మరలడం లోకవిదితమే. సదరు శాస్త్రీయ ఆలోచనల పరంపర అంచెలంచెలుగా ఎదిగి కంప్యూటర్ల ప్రపంచంలోకి వడివడిగా అడుగిడి కృత్రిమమేధస్సు స్థాయికి చేరుకోవడంలో మానవ మేధస్సు చూపినచొరవ, ప్రదర్శించిన స్ఫూర్తి నేపథ్యంలో మనిషి సృష్టికి ప్రతిసృష్టి చేసి మహోన్నత స్థాయికి ఎదిగిన వైనంబహిరంగ రహస్యమే. ఈ సుదీర్ఘ ప్రస్థానంలో మారుతున్న నేటి కాలమాన పరిస్థితులలో మానవాళి పరిశోధనల ఫలితంగా సృష్టించబడిన అత్యంత ఆధునిక సాంకేతిక ప్రతిరూపాలైన ఇంటర్నెట్ ఆధారిత ఆండ్రాయిడ్, స్మార్ట్ ఫోన్లు, అందులో భాగంగా మానవాళిని అంతర్జాల మత్తులో ముంచుతున్న ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్, స్నాప్‌ఛాట్,వాట్సాప్, ట్విట్టర్(ఎక్స్),పింటరెస్ట్,రిడిట్, లింక్ డిన్ లాంటి అనేక సోషల్ మీడియా వేదికలు మానవాళిని వారివారి కుటుంబాలకు దూరంచేసి ఒంటరి వాళ్లుగా మారుస్తున్నాయనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది ఆధునిక మానవుల చేతిలో మొబైల్‌ఫోన్‌తో,దానికీబోర్డ్‌పై లయబద్ధంగా నాట్యం చేసే వేళ్లతో,ఒక్కోసారి ఆశ్రమ కూడా అవసరం లేకుండా వాయిస్ కమాండ్‌తో తన చుట్టూ ఆవరించినవున్న సమాజానికి చివరికి రక్త మాంసాలను పంచి జన్మనిచ్చిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు,హితులూ,స్నేహితుల ప్రత్యక్ష ప్రేమానురాగాలకు సైతం చిక్కకుండా, వీరందరికీ అందనంత దూరంలో తమను అబ్బురపరిచే ఓ మాయాలోకంలోకి బలవంతంగా నెట్టివేయబడుతున్న నిష్ఠూర సత్యాన్ని జీర్ణించచుకోక తప్పదు. ఒకప్పుడు తరాలు మారినాఒకే ఇంట్లో ఉమ్మడికుటుంబంలో సభ్యులుగాకొనసాగుతూ నైతిక విలువలతో పాటు జీవన నైపుణ్యాలను వారసత్వం సంపకుటుంబ సభ్యులను ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దేది. నేటి సమాజంలో మనిషిపై కుటుంబప్రభావం కానరావడం లేదు. సృజనశీలియైన మనిషి ఏఆలోచనా లేని యంత్రంలా మారిపోతున్నాడు.రోజుకు పద్దెనిమిది గంటలకు మించి ట్యాబులే, మొబైల్ ఫోన్,కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లలోనే గడుపుతూ మానవ సంబంధాలను మరిచిపోతున్నాడు. సోషల్ మీడియా సంబంధాలన్నీ సంక్షిప్త సందేశాల రూపంలోనో, ఇమోజీల ఆకృతిలోనో ఒకరి నుండి మరొకరికి చేరుతున్నాయి.అంతా యాంత్రికంగానే కొనసాగుతుంది. కష్టాల్లో వున్న వారికి కావాల్సిన ఓదార్పులు గానీ, సానుభూతిగానీ, ఉపశమనం గానీ ఆశించిన స్థాయిలో అందుతుందనే నమ్మకం లేకుండా పోతున్న వైనం సమాజాన్ని కలవరపెడుతోంది. వివిధ సోషల్ మీడియా వేదికల్లో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్స్ వున్న కష్టాల కడలిలో చిక్కుకున్నప్పుడు కాపాడి గట్టుకు చేర్చే హృదయమున్న వారొక్కరూ వుండరు. వందల,వేల సంఖ్యలో రోజూ ఏదోఒక సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫాంపై పరస్పరం పరమర్శించుకునే వారిలో ఏ ఒక్కరూ మరొకరి కన్నీళ్లు తుడుస్తారనే హామీలేదు. సామాజిక సంబంధాలు ఏమోజీల చుట్టూ తిరిగే నేపథ్యంలో పరస్పర అవగాహనతో, ఉమ్మడి భావనతో, సంఘజీవనాన్ని సుస్థిరం చేసుకునే అవకాశాలు మృగ్యంగా మారుతున్నాయని చెప్పక తప్పదు.సోషల్ మీడియాల ఆధునిక మానవ జీవనంతో విడదీయడానికి వీల్లేని సంబంధాన్ని ఏర్పరుచుకున్న నేపథ్యంలో మానవాళిలపై దాని ప్రభావాన్ని కూలంకషంగా అధ్యయనం చేయాల్సిన అవసరమెంతైనా వుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో వివిధ వస్తుసేవల ఉత్పత్తి, మార్కెట్‌లకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సూపర్‌సోనిక్ వేగంతో క్షణాల్లో ప్రపంచం నలుమూలలకు చేరవేయడంలో సోషల్ మీడియా నిర్వహిస్తున్న పాత్రను అభినందించాల్సిందే. ఆశ్చర్యకరమైన అంశమేమంటే సదరు సోషల్ మీడియా మంచితో పాటు సమాజానికి హాని కలిగించే చెడు సమాచారాన్ని కూడా అదే వేగంగా చేరవేయడం ఫలితంగా సమాజం విధ్వంసానికి గురై మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారబోతోంది.కొన్ని స్వార్థ,రాజకీయ శక్తులు సోషల్ మీడియా వేదికగా లక్షల మంది సభ్యులతో వాట్సాప్ యూనివర్సిటీలను స్థాపించి మత ఛాందస వాదాన్ని రెచ్చగొడుతూ శాస్త్రీయ ఆలోచన విధానాన్ని సమాధి చేస్తూ సమాజ పురోగతికి అవరోధంగా మారుతున్నాయనే నిష్ఠూర నిజాన్ని అంగీకరించక తప్పదు. దానికితోడుగా అంతర్జాలానికి వాహకంగా పనిచేస్తున్న 5జి సృష్టిస్తు రేడియేషన్‌తో ఈ భూమిపై మనుష్యులు,పశుపక్ష్యాదులతోపాటు సకల జీవరాశుల మనుగడనే ప్రశ్నార్థకంగా మారుస్తోంది.బ్యాంకుల్లో ఎంతో భద్రంగా వుంటుదనుకున్న వేలకోట్లరూపాయల సాధారణ, మధ్య తరగతి మదుపరుల సంపద సైబర్ నేరగాళ్ల మోసాలకు బలై మాయమైపోతుంది.మహిళలపై హింస లైంగిక దాడులతోపాటు వారిని అత్యంత కిరాతకంగా కత్తికోకండగా నరికి చంపడానికి తమకు ప్రేరణ కలిగింది ఇంటర్నెట్ ఆధారిత ప్లాట్‌ఫాం ద్వారా చూసిన వీడియోలేనంటూ సాక్షాత్తూ నేరస్థులే విస్పష్టంగా ప్రకటించడాన్ని బట్టి అమానవీయమైన హింసను ప్రేరేపిస్తున్న సోషల్ మీడియా స్వభావం తేటతెల్లమౌతోంది. ఆన్‌లైన్ గేముల యాప్‌లకూ, మైక్రోలోన్ యాప్‌లకూ ఇంటర్నెట్ వినియోగదారులను బానిసలుగా మార్చి వారిని ఆత్మహత్యలకు ప్రేరేపిస్తోంది. డీప్‌ఫేక్ వీడియోలలో సినీ సెలబ్రిటీలతోపాటు దేశనాయకుల వ్యక్తి గత, వృత్తిపరమైన జీవితాలలో మలిని వెదజల్లుతోంది. ఏ వార్త నిజమో మరేవార్త అబద్ధమో తెలియక ప్రజలు గందరగోళానికి గురౌతున్నారు. ఈ నేప థ్యంలో ప్రజలను పీడిస్తూ పిల్చిపిప్పిచేసే వాళ్లను గొప్పవాళ్లుగా దైవాంశ సంభూతులుగా, వారి కబంధ హస్తాలలో చిక్కుకుని విలవిలలాడుతున్న పీడితులనే చెడ్డవాళ్లుగా సోషల్‌మీడియా ప్రచారం చేస్తుండడం అత్యంత బాధాకరం. నిజాలను అబద్ధాలుగా, అబద్ధాలను నిజాలుగా వండివార్చిన వార్తలలో దేశసామాజికఆర్థిక, రాజకీయ రంగాలు చిన్నాభిన్నమయ్యే ప్రమాదం తరుముకొస్తోంది. దురదృష్టవశాత్తూ అందుకు సోషల్ మీడియా వాహకంగా మారడం ఆందోళన కలిగిస్తోంది.ప్రభుత్వం కృత్రిమ మేధస్సులో నిష్ణాతులైనసాంకేతిక నిపుణులకూర్పుతో, అత్యంత పకడ్బందీ మార్గదర్శకాలతో సోషల్ మీడియాని నియంత్రించే ఓప్రత్యేక రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిందేననేది మేధావుల నిశ్చితాభిప్రాయం. •

# ప్రజావాక్కు



## ఆధార్ అవస్థలు తీర్చాలి

తెలంగాణలో ఏ ఆధార్ సెంటర్‌లో చూసినా కార్డుల్లో మార్పులు,చేర్పులు చేసుకునేందుకు జనం తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తోంది. అరగంట సమయం కూడా పట్టని పనికి రోజులతరబడి ఎదురుచూడాల్సివస్తోంది.ప్రతి పనికి ఆధార్ అవసరం కావడంతో నిత్యం సెంటర్ల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది. ఆన్‌లైన్‌లో సొంతంగా చేసుకునే అవగాహన లేక చాలా మంది ఆధార్ సెంటర్ల వెంట పరుగులు పెడుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఆధార్ కేంద్రాల్లో రోజుకు గరిష్టంగా 50 నుంచి 60 మందికే సవరణ చేయగలుగుతున్నారు.దీంతో ఉదయం10 గంటలకు కేంద్రం తెరిచేలోపే వందలాదిమంది బారులు తీరుతున్నారు.పరిమితసంఖ్యలోనే అనుమతిస్తుండడంతోపలు కేంద్రాల వద్ద గొడవలు నిత్యకృత్యంగా మారాయి. దీంతో భారీ రద్దీని నియంత్రించేందుకు పోలీసులు రంగంలోకి దిగాల్సిన పరిస్థితి నెలకొంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకుని సెంటర్ల సంఖ్యనుపెంచాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## కంపెనీలను ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఇంతకింత పెరిగిపోతుంది. ఉద్యోగం సంపాదించలేనియువత ఆత్మహత్యలకుపాల్పడుతున్నారు.ఉద్యోగ అవకాశాలుకల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఇప్పుడున్న పరిస్థితుల్లో నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు ఇవ్వడం అనేది కష్టతరమైనది. కాబట్టి జిల్లాల వారీగా లేదా పట్టణాలు కేంద్రంగా కంపెనీలను ఏర్పాటు చేసి అందులో 10వ తరగతి నుంచి మొదలుకొని పిజిస్థాయి వరకు వివిధ స్థాయిల్లో ఉద్యోగాలు కల్పించడం ద్వారా కొంతమేర నిరుద్యోగ సమస్యను నిర్మూలించవచ్చు.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

## తగ్గని అసమానతలు

పేదరికం తగ్గినా అసమానతలు తగ్గకపోవడం విచారకరం. దేశంలో 41కోట్లమంది పేదరికం నుండి బయట పడ్డారని అది గ్రామీణ ప్రాంతాలలో పేదరికం 55 శాతం నుండి 33 శాతానికి చేరుకుందని ముఖ్యంగా బీహార్, అసోం,మధ్యప్రదేశ్,రాజస్థాన్,ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాలలో ఆ పేదరికం ఎక్కువ మొత్తంలో తగ్గిందని గత దశాబ్దానికిపైగా లెక్కలలో తేలిన నేపథ్యంలో అసమానతలు తగ్గింపునకు కార్యాచరణ చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

## ఉపయోగం లేని ప్రకటనలెందుకు?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న ఈ నేపథ్యంలో మెగా డిఎస్సీ ప్రకటన చేయడం వల్ల ఎవరికీ ఉపయోగం ఏమీ లేదు.నిజానికి ప్రభుత్వపాఠశాలల్లో టీచర్లు అవసరం ఈ రోజుల్లో మరి లేదు. ఉన్న టీచర్లనే వాళ్ల కొన ఊపిరి ఉన్నంతవరకు కొనసాగిస్తే సరిపోతుంది. ఫిజికల్‌గా పనిచేసే ఆర్టీసీ డ్రైవర్లను, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్లో పనిచేసే కఠినమైన పనులు చేసే ఉద్యోగులను, పాఠశాలల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను యాభైయేళ్లకే పదవీ విరమణ చేయిస్తే సరిపోతుంది. ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వాలు అయితేనేమి, రాష్ట్ర ప్రభుత్వాలు అయితేనేమి ఒక యేడాదికి ఒకసారి ఉద్యోగాలు కాంట్రాక్ట్ బేసిస్ ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో చేసుకుంటూ ఉన్నారు. వారినే అలా కొనసాగిస్తూఉంటారు.ఒక సంవత్సరం పోయిన వెంటనే వారిని తీసివేసికొత్తవారిని తీసుకుంటేవారికి ఉపాధి లభిస్తుంది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## మౌలిక వసతులు కల్పించాలి

ప్రభుత్వ వసతి గృహాల్లో చాలా చోట్ల మౌలిక వసతులు కరవయ్యాయి. వసతిగృహాల్లో నెలకు నాలుగుసార్లు వైద్య శిబిరాలు నిర్వహించాలి. రక్షిత నీటిని ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు పౌష్టికాహారం పూర్తిస్థాయిలో అందేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపలి

## ధరలను తగ్గించాలి

నిత్యావసర ఆహార ధరలు మార్కెట్లో ఆకస్మాత్తుగా పెరగడం తరచుగా మనం చూస్తున్నాం. ఇదిదాదాపు ప్రతి సంవత్సరం జరుగుతుంది. గత నవంబర్, డిసెంబర్ నెలలో ఉల్లిపాయల రిటైల్ ధరలు బాగా పెరిగాయి. కొన్ని చోట్ల కిలో ఉల్లిపాయలు 80 రూపాయలు, మరికొన్ని చోట్ల 100 రూపాయలకు పెరిగాయి. ఇది గత యేడాది ధర కంటే ఐదు రెట్లు ఎక్కువ. టమాటా ధర కొన్ని చోట్ల 200 రూపాయలకు చేరుకుంది. ఆగస్టు ప్రారంభంలో గోధుమ ధరలురిటేల్ మార్కెట్ ఆరునెలల గరిష్టస్థాయి చేరుకున్నాయి. ధాన్యాలు, పప్పులు, నూనెలు, పంచదార, ఉల్లిపాయలు, ఆలుగడ్డలు, టమోటా,మిరపకాయలుమొదలైన అన్ని నిత్యావసర వస్తువుల ధరల్లో అస్థిరత యేడాది పొడవున కనిపిస్తుంది. దీనితో పాటు పంట సాగుదారులు తమ ఉత్పత్తి ఖర్చుకంటే చాలా తక్కువ ధరకు అమ్ముకోవడం వలన చాలా నష్టాలు భరిస్తున్నారు.

-తూలుగు రమణారావు, అక్కరాపలి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తైవాన్‌పై చైనా దాడికి దిగే ప్రమాదం!

## ఆ అవకాశం లేదంటున్న విశ్లేషకులు



**బీజింగ్, జనవరి 16:** తైవాన్ ఎన్నికలు ముగిశాయి. చైనా వ్యతిరేకిగా పేరొందిన లాయ్ చింగ్-తె విజయం సాధించారు. తైవాన్ స్వాతంత్ర్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని చైనా గట్టి హెచ్చరిక జారీ చేసింది. భవిష్యత్‌లో తైవాన్‌పై డ్రాగన్ దాడి చేసే ప్రమాదముందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కానీ, చైనా అధినేత జిన్‌పింగ్ అలాంటి చర్యకు దిగే అవకాశం ఉండదని పలువురు విశ్లేషకులు తేల్చారు. ఎందుకంటే చైనా ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ బీజింగ్‌కు అనుకూలమైన కొమింతాంగ్ పార్టీ ఈ ఎన్నికల్లో ఓటమి పాలైంది. బలవంతంగా విలీనం చేసుకుంటే తైవాన్ ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యే ప్రమాదం ఉందని బీజింగ్ యోచిస్తోంది. దీంతో ఆచితూచి వ్యవహరించనుంది. సెమీకండక్టర్ల ఉత్పత్తిలో తైవాన్ అగ్రగామిగా ఉంది. చైనా ఆర్థికశక్తికి సెమీ కండక్టర్లు చోదకశక్తి వ్యవహరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో తైవాన్‌పై బలప్రయోగం చేయడం.. డ్రాగన్ ఆర్థిక వ్యవస్థకు నష్టం కలిగిస్తుంది. తైవాన్ నుంచి ఎక్కువగా ఎగుమతులు జరిగేది చైనాకే. ఈ ఉత్పత్తులను బీజింగ్ ప్రపంచ వ్యాప్తంగా విక్రయిస్తుంది. ఇప్పటికే బీజింగ్ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉంది. దేశీయంగా రియల్ ఎస్టేట్ రంగం ఒడుదొడుకుల్లో ఉంది. పొరుగు దేశాన్ని ఆక్రమించుకునేందుకు యత్నాలు ప్రారంభిస్తే డ్రాగన్ ఆర్థికంగా తీవ్రనష్టం పాలయ్యే ప్రమాదం ఉంది. అదే జరిగితే గత నాలుగు దశాబ్దాలుగా సాగించిన అనన్య ప్రగతికి ప్రతిబంధకాలు తప్పవు. చైనాలో ఎక్కువగా పెట్టుబడులు పెడుతున్నది తైవాన్‌కు చెందిన పారిశ్రామికవేత్తలే. ఎలాంటి అలజడి ఏర్పడినా ఆ పెట్టుబడులు ఇతర దేశాలకు వెళ్లవచ్చు. దీన్ని దృష్టిలో ఉంచుకునే చైనా సంయమనం పాటిస్తోంది. ఎన్నికల్లో లాయ్ విజయం సాధించినా.. ఆయన పార్టీకి వచ్చిన ఓట్లు 40 శాతం మాత్రమే. విపక్షాలకు వచ్చిన ఓట్లు 60 శాతం. చైనాలో పెరుగుతున్న నిరుద్యోగం, ఆర్థిక వేగం తగ్గడం.. తదితర అంశాలు జిన్‌పింగ్‌ను కలవరపెడుతున్నాయి. ఈ దశలో తైవాన్ విలీనానికి యత్నించే అవకాశాలు తక్కువ.

# మథుర షాహీ ఈద్గాలో సర్వేకు సుప్రీం బ్రేక్



**న్యూఢిల్లీ, జనవరి 16:** ఉత్తరప్రదేశ్‌లోని మథురలో కృష్ణ జన్మభూమి వివాదంపై సుప్రీంకోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఆలయం చెంతనే ఉన్న షాహీ ఈద్గా మసీదులో శాస్త్రీయ సర్వేకు అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సర్వోన్నత న్యాయస్థానం నిలిపివేసింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌లపై తమ స్పందన తెలియజేయాలని హిందూ సంఘాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఉత్తరప్రదేశ్‌లోని మథురలో శ్రీకృష్ణుడు జన్మించిన స్థలంలో షాహీ ఈద్గా నిర్మించారని, దీనిపై సర్వే చేయించాలంటూ మథుర జిల్లా కోర్టులో గతంలో 9 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు చాలా కాలంగా పెండింగ్‌లో ఉండటంతో వాటిని మథుర జిల్లా కోర్టునుంచి అలహాబాద్ ఉన్నత న్యాయస్థానానికి బదిలీ చేశారు. దీనిపై గతేడాది డిసెంబరులో విచారణ జరిపిన హైకోర్టు న్యాయ స్థానం పర్యవేక్షణలో షాహీ ఈద్గాలో శాస్త్రీయ సర్వే నిర్వహించేందుకు, దాని పర్యవేక్షణకు గాను అడ్వకేట్ కమిషనర్‌ను నియమించేందుకు అనుమతినిచ్చింది. హైకోర్టు ఉత్తర్వులపై ముస్లిం కమిటీ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే ఇచ్చింది. దీనిపై హిందూ సంఘాలకు నోటీసు జారీ చేసింది. అదేసమయంలో ఈ వివాదంపై హైకోర్టుఎదుట విచారణ కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ వేడుకలు షురూ..



**అయోధ్య, జనవరి 16:** అయోధ్యలో బాలరాముడి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. కర్ణాటకకు చెందిన మైసూరు శిల్పి అరుణ్‌యోగిరాజ్ తయారుచేసిన ప్రతిమను ఎంపికచేసినట్లు తెలిపారు. దీన్ని ఒకే రాయితో మలిచారని, 150 నుంచి 200 కిలోల బరువు ఉంటుందని ట్రస్టు ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్ వెల్లడించారు. మొత్తం ముగ్గురు శిల్పులు రూపొందించిన మూడు విగ్రహాలను సిద్ధంచేయించగా యోగిరాజ్ చెకినకన ప్రతిమను ఖరారుచేసామన్నారు. ఐదేళ్లవయసున్న బాలరాముడు నిలబడి ఉన్న రూపంలో విగ్రహం ఉంటుందని తెలిపారు. రాముడికళ్లు తామరరేకుల మాదిరిగా ఉంటాయి. ఆయన ముఖం చంద్రుడిలా ప్రకాశిస్తుంది. పెదవులపై నిర్మలమైన చిరునవ్వు ఉంటుంది. పొడవాటిచేతులతో విగ్రహం తయారైంది. దైవత్వం ఉట్టిపడుతున్న ఈ విగ్రహం భక్తులను మంత్రముగ్ధుల్ని చేస్తుంది. ఈ విగ్రహంలో దశరథ కుమారుడు విష్ణుమూర్తి అవతారమైన రాముడిని చక్కగా చూడొచ్చని అన్నారు. ఈనెల 21,22 తేదీల్లో అయోధ్య ఆలయానికి సామాన్య భక్తులకు అనుమతిలేదని రాయ్‌చెప్పారు. 23నుంచి భక్తులకు రామ్‌లల్లా దర్శనభాగ్యం ఉంటుందన్నారు. 70 ఏళ్లుగా పూజలందుకుంటున్న రామ్‌లల్లా విగ్రహాన్ని సైతం గర్భగుడిలో ఉంచుతామన్నారు. యోగిరాజ్ మలిచిన బాలరాముడి విగ్రహాన్నేప్రతిష్టిస్తామని, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిప్రహ్లాద్ జోషి కూడా చెప్పారు. మంగళవారం ఆలయట్రస్టు నియమించిన ప్రతినిధి ప్రాయశ్చిత్త కార్యక్రమం నిర్వహించారు. సరయూనది ఒడ్డున దశవిధ స్నానం, విష్ణుపూజ,గోపూజలు జరుగుతాయి. 17వ తేదీ రామ్‌లల్లా విగ్రహం ఊరేగింపుగా అయోధ్యకు చేరుకుంటుంది. మంగళకలశంలో సరయూ జలాన్ని తీసుకుని భక్తులు ఆలయానికి చేరతారు. 18వ తేదీ గణేష్ అంబికా పూజ, వరుణపూజ,మాతృక పూజ, వాస్తుపూజలతో సంప్రదాయ క్రతువులు ప్రారంభం అవుతాయి. 19న యజ్ఞం ప్రారంభం అవుతుంది. తర్వాత నవగ్రహ హవన్ నిర్వహిస్తారు.20వ తేదీ రామజన్మభూమి ఆలయ గర్భగుడిని సరయూ నీళ్లతోశుభ్రం చేస్తారు. తర్వాత వాస్తుశాంతి అన్నాదివస్ ఆచారాలను పండితులు నిర్వహిస్తారు. ఈ1వ తేదీ రామ్‌లల్లా విగ్రహానికి 125 కలశాలతో అభిషేకంచేస్తారు. 22వ తేదీప్రధానప్రాణప్రతిష్ఠ వేడుక మధ్యాహ్నం 12.30 గంటలకు మొదలవుతుంది. రామ్‌లల్లా విగ్రహాన్ని ప్రధాని నరేంద్రమోడీప్రతిష్టాపన చేస్తారు. చివరిరోజు జరిగే మహోఒతనసవానికి 150 దేశాలనుంచి భక్తులు వస్తారని అంచనా. ఏడువేలమందికిట్రస్టు ఆహ్వానాలు పంపించింది.

# తొమ్మిదేళ్లలో 25కోట్లమందికి పేదరికంనుంచి విముక్తి

## నీతి ఆయోగ్ నివేదిక



**న్యూఢిల్లీ, జనవరి 16:** భారత్‌తో గడిచిన తొమ్మిదేళ్లలో 24.82 కోట్లమంది నిరుపేదలకు దారిద్ర్యం నుంచి విముక్తి లభించిందని నీతి ఆయోగ్ నివేదిక రూపొందించింది. 2006నుంచి 2022-23 వరకూ రూపొందించిన నివేదికలో విభిన్న రకాలుగా ఎదుర్కొంటున్న పేదరికం నుంచి ప్రజలు బయటకు రాగలిగారని తెలిపింది. 2005-06లో 29.17శాతంనుంచి 2013-14 నాటికి 11.28కి తగ్గిందని, 2022-23లో 17.89శాతం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి సంఖ్య తగ్గినట్లు వెల్లడి అయింది. 2015-16 నుంచి 2019-21 మధ్యకాలంలో 10,66శాతం తగ్గిందని, మొత్తం 12 ప్రామాణిక సూచీల ఆధారంగా భిన్నరంగాల పేదరిక సూచీ గణనీయంగా తగ్గినట్లు నీతి ఆయోగ్ వెల్లడించింది. నీతి ఆయోగ్‌సభ్యుడు ప్రొఫెసర్ రమేష్ చంద్ బివిఆర్ సుబ్రహ్మణ్యం, నీతి ఆయోగ్ సిఇఒలు దేశ ప్రగతినివేదికలను వెల్లడిస్తూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో ముందడుగు వేసామని, 2030 నాటికి లక్ష్యాల్లో నూరుశాతం సాధిస్తామని అన్నారు. ప్రభుత్వ కార్యాచరణల్లో పోషన్ అభియాన్, రక్తహీనతనుంచి విముక్తి, జాతీయ ఆహారభద్రత చట్టం వంటివి పేదరికం విముక్తికి దోహదంచేసినట్లు సూచించారు. దేశంలోనే అతిపెద్దరాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్‌లో 5.94శాతం మంది నిరుపేదలకు విముక్తి లభించిందని సూచించింది. గడచిన తొమ్మిదేళ్లలో యుపి తర్వాత బీహార్‌లో 3.77 కోట్లమంది నిరుపేదలకు ఎంతో లబ్ధిచేకూరిందని, మధ్యప్రదేశ్‌లో 2.30 కోట్లు,రాజస్థాన్‌లో 1.87 కోట్లమంది పేదరికాన్ని అధిగమించగలిగారని నీతి ఆయోగ్ నివేదిక ప్రస్తావించింది.

# ప్రపంచంలో పేదరికం అంతం కావాలంటే మరో 200 యేళ్లు

## ఆందోళన కలిగిస్తోన్న ఆక్స్‌ఫాం నివేదిక

**దావోస్, జనవరి 16:** ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న పేదరికం సమస్య అంతమొందాలంటే కనీసం మరో 200 యేళ్లకుపైగా సమయం పడుతుందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. ప్రపంచంలో ఐదుగురు అత్యంత కుబేరుల సంపద 2020 నుంచి రెట్టింపు కాగా, ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 500 కోట్ల మంది పేదరికంలోకి నెట్టబడ్డారని ఈ నివేదిక తెలిపింది. ఇవే ధోరణులు కొనసాగితే రానున్న 230 యేళ్లలో పేదరికాన్ని రూపమాపడం సంక్లిష్టమైన ప్రక్రియగా మారుతుందని పేర్కొంది. అత్యంత ధనికుల చేతిలో కార్పొరేట్ యాజమాన్యాలు బందీ కావడం ఆందోళన రేకెత్తిస్తోందని ఆక్స్‌ఫామ్ నివేదిక తెలిపింది. అమెరికా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్‌లో అసమానతలు పెరిగాయని ఆర్థికశక్తి కేంద్రీకరణ విచారకరమని నివేదిక వెల్లడించింది. ప్రపంచ ఆస్తుల్లో 43 శాతం ప్రపంచంలో 1 శాతం అత్యంత సంపన్న వర్గం గుప్పిట్లోనే మగ్గుతున్నాయని పేర్కొంది. అదేమాదరిగా మధ్యప్రాచ్యం, ఆసియా, యూరప్ దేశాల్లోనూ ఇదే తరహా అనమానతలు ఉన్నాయని నివేదిక తెలిపింది. సంపన్న వర్గమైన ఒక శాతం చేతిలో 47 నుంచి 50 శాతం ఆస్తులు ఉన్నాయని వెల్లడించింది. ప్రపంచంలో 50 అతిపెద్ద పబ్లిక్ కార్పొరేషన్స్‌లో 34 శాతం సంస్థలకు బిలియనీర్ సిఇఒ లేదా బిలియనీర్ ప్రధాన వాటాదారుగా ఉన్నారని ఆక్స్‌ఫాం పరిశోధన తెలిపింది. ఈ కార్పొరేషన్ల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ 13.3 ట్రిలియన్ డాలర్లని వివరించింది. ప్రపంచ సంపదలో అసమానతలు పెరిగిన క్రమంలో పేదరికాన్ని తగ్గించేందుకు, అందరికీ సమాన అవకాశాలు కలిగిన భవిష్యత్ కోసం వ్యవస్థాగత మార్పులు చేపట్టాలని నివేదిక స్పష్టం చేసింది. కొద్దిమంది కోసం కాకుండా అందరి ప్రయోజనాలకు అద్దంపట్టే ఆర్థిక వ్యవస్థలను పరుగులు పెట్టించేందుకు కీలక అడుగులు పడాల్సిన అవసరం ఉందని ఆక్స్‌ఫామ్ నివేదిక స్పష్టం చేస్తోంది.

# నాలుగేళ్లకే ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కేసిన బాలిక..

## చరిత్ర సృష్టించిన చిన్నారి జారా!



**న్యూఢిల్లీ, జనవరి 16:** ఈ మధ్యకాలంలో వయసు సంబంధం లేకుండా కొందరు చిన్నారులు అసాధ్యాల్ని సుసాధ్యం చేసి చూపిస్తున్నారు. తాజాగా చెక్ రిపబ్లిక్‌కు చెందిన నాలుగేళ్ల జారా ఏకంగా ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను చేరుకుంది. ఈ ఘనత సాధించిన అతిపిన్న వయస్కురాలిగా చరిత్ర సృష్టించింది. ఇప్పటి వరకు ఈ రికార్డు భారత్‌కు చెందిన ప్రిషా లోకేశ్ నికాజూ పేరు మీద ఉండగా జారా దాన్ని అధిగమించింది. గతేడాది ప్రిషా 5 యేళ్ల వయసులో ఎవరెస్ట్ బేస్ క్యాంప్‌ను చేరుకుంది. చెక్‌రిపబ్లిక్ దేశస్థురాలైన జారా తన కుటుంబంతో కలిసి మలేషియాలో ఉంటోంది. ఇటీవల ఆమె తన తండ్రి డేవిడ్ సిస్రా, యేడేళ్ల సోదరుడితో కలిసి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్దకు చేరుకుంది. ఆ దృశ్యాలను జారా సోదరుడి పేరుతో ఉన్న ఇన్‌స్టా ఖాతాలో ఆమె కుటుంబం పోస్ట్ చేసింది. చిన్నారి జారా ఎన్నడూ వేడి నీటితో స్నానం చేయదు. మంచు ముక్కలతో ఆడుకుంటుంది.

# ముంబైకి పోటీ ఇస్తున్న అయోధ్య స్టార్ హోటళ్లు!




**అయోధ్య,జనవరి 16:** అయోధ్యలో నూతన రామమందిరం రాకతోనే పలు ప్రాజెక్టులు కూడా రూపుదిద్దుకుంటూన్నాయి.అయోధ్యలో నూతన రైల్వే స్టేషన్, విమానాశ్రయం ఇప్పటికే సిద్ధమైంది. ఇప్పుడు దేశంలోనే అత్యంత విలాసవంతమైన తొలి సెవెన్‌స్టార్ హోటల్‌ను అయోధ్యలో నిర్మించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈవిలాసవంతమైన హోటల్ విదేశీయులు, ప్రముఖులకు అనువైన వసతిని అందించనుంది. ఇక్కడ విశేషమేమంటే ఈ సెవెన్‌స్టార్ హోటల్‌లో కేవలం శాఖాహారం మాత్రమే అందించనున్నారు. అయోధ్యలో రామమందిర సందర్శనకు పర్యాటకుల రద్దీ అధికంగా ఉండనుంది. దీనిని దృష్టిలో నుంచుకుని పలు సంస్థలు ఈ ప్రాంతంలో స్టార్ హోటళ్లను నిర్మించేందుకు నూతన ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నాయి. జనవరి 22 నుంచి అయోధ్యలో పలు రెసిడెన్షియల్ ప్రాజెక్టులు కూడా ప్రారంభం కానున్నాయి. సెవెన్ స్టార్ హోటల్‌తోపాటు ముంబైకి చెందిన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ మరో ఫైర్‌స్టార్ హోటల్‌ను నిర్మించనున్నదని తెలుస్తోంది. దీనితోపాఉట పలు చిన్న హోటళ్లు కడా ఇక్కడ ప్రారంభం కానున్నాయి.ఎహౌస్ ఆఫ్అభినందన్ లోఢ్గా సంస్థ జనవరి 22నో ది సరయ్యూప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. 45 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్టులో నది ఒడ్డున విలాసవంతమైన హోటల్ కూడా నిర్మితం కానుంది. ఇక్కడ పలు ఇళ్లు కూడా నిర్మించ నున్నారు. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ కడా ఇక్కడ భూమి కొన్నట్లు సమాచారం. ఆయన 10వేల చదరపు అడుగుల స్థలాన్ని రూ. 14 కోట్లకు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. మొత్తగా చూస్తే అయోధ్యలో త్వరలో నిర్మితమయ్యే విలాసవంతమైన హోటళ్ల ముంబ,ఢిల్లీలో స్టార్‌హోటళ్లను తలదన్నేలా ఉండనున్నాయనే వార్తలు వినిపిస్తున్నాయి.

# 22వ తేదీ బెంగాల్‌లో సర్వమత సామరస్య ర్యాలీ



**కోల్‌కత్తా, జనవరి 16:** బెంగాల్‌రాజధాని కోల్‌కత్తాలో ఈనెల 22వ తేదీ అన్ని మతాలకు చెందిన వారితో సామరస్య ర్యాలీని నిర్వహించనున్నట్లు టిఎంసి అదినేత్రి,ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. అదేరోజు అయోధ్యలో 22వ తేదీ రామమందిర ప్రారంభోత్సవం జరుగుతున్న వేళ కోల్‌కత్తాలో ర్యాలీ నిర్వహిస్తామని మమతాబెనర్జీ ప్రకటించడం గమనార్హం. దక్షిణ కోల్:కత్తాలోని హజ్రా క్రాసింగ్ వద్దనుంచి ర్యాలీప్రారంభిసానతమని, కాళిఘాట్ మందిరంలో దుర్గామాతకు ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ర్యాలీ బయలుదేరుతుందన్నారు. పూజా కార్యక్రమాలకోసం ఈనెల 22వ తేదీ కాళిఘాట్ మందిరానికి వెళుతున్నట్లు ఆమెప్రకటించారు. ఆ తర్వాతనే అన్ని మతాలకు చెందిన ప్రజలతో నిర్వహించే ర్యాలీలో పాల్గొంటానని చెప్పారు. ఇది ఏ ఒక్క కార్యక్రమానికి వ్యతిరేకంగాజరిగే ర్యాలీ కాదని అన్నారు. ర్యాలీ మార్గంలో విభిన్న మతాలకు చెందిన ప్రార్థనా మందిరాలు ఉంటాయని మసీదులు, చర్చిలు, గురుద్వారాలు కూడా ఉంటాయని ఆమె చెప్పారు. పార్క్‌సర్కస్ మైదాన్‌లో ఈ ర్యాలీ ముగుస్తుంది. పార్టీకార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి ర్యాలీలు కొనసాగించాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రాణప్రతిష్ట, లేదా సంప్రోక్షణ అనేది రాజకీయనాయకులు చేయాల్సిన పనులు కాదని, ఆచార్యులు పూజారులు నిర్వహించే కార్యక్రమమని ఆమె చెప్పారు. ప్రజాప్రతినిధులు అందుకు సంబంధించిన మౌలికవనరులు అందించడమేనని మమతా స్పష్టంచేసారు.

# అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి వివేక్ ఔట్

**వాషింగ్టన్, జనవరి 16:** భారతీయ-అమెరికన్, ప్రముఖ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. అయోవా ప్రైమరీ పోరులో ఏ



మాత్రం ప్రభావం చూపించని తరుణంలో వివేక్ నుంచి ఈ ప్రకటన వెలువడడం విశేషం. అలాగే మాజీ అధ్యక్షుడు ట్రంప్ మద్దతు ఉంటుందని చెప్పారు. ఈ మేరకు ఒక కథనం వెలువడింది., రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం అయోవా కాకసస్‌లో తొలిపోరు జరిగింది. దీనిలో ట్రంప్ (51శాతం ఓటింగ్) తొలి విజయం సాధించగా, వివేక్ పెద్దగా ప్రభావం చూపించలేక పోయారు. ఆయనకు కేవలం 7.7శాతం ఓటింగే వచ్చింది.'మేం ఆశించిన ఫలితాలను సాధించలేకపోయామని భావిస్తున్నాను. మా ప్రచారాన్ని నిలిపివేస్తున్నాం. తదుపరి అభ్యక్షుడిగా ఉండేందుకు నాకు మార్గం లేదు' అని ఈ ఫలితాల అనంతరం తన మద్దతుదారులతో మాట్లాడుతూ వివేక్ ప్రకటించారు. గత యేడాది ఫిబ్రవరిలో ఈ రేసులోకి వచ్చిన సమయంలో రాజకీయంగా వివేక్ పేరు పెద్దగా ఎవరికీ తేలీదు. ఇమ్మిగ్రేషన్, అమెరికాకే తొలి ప్రాధా న్యం వంటి అంశాలపై తన అభిప్రాయాలను బలంగా వినిపించి, అందరి దృష్టిని ఆకర్షించారు. మొదటి నుంచి ట్రంప్ విధానాలకే మద్దతు ఇస్తున్న ఆయన, ప్రచారంలో కూడా మాజీ అధ్యక్షుడి శైలినే అనుకరించారు. ఈ ప్రైమరీ తొలి పోరు ముందువరకు ఈ ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు. అయితే రెండు రోజుల క్రితం అనూహ్యంగా వివేక్‌పై ట్రంప్ విమర్శలు చేశారు. అలాగే తన ఉపాధ్యక్ష సహచరుడిగా ఉండరని మాజీ అధ్య క్షుడి వర్గం వెల్లడించిన విషయం విదితమే. ఈ తరుణంలో ప్రస్తుత పరిణామం చోటు చేసుకుంది.

# రిపబ్లిక్ డే రోజు దాడి చేస్తాం: పంజాబ్ సిఎంకు బెదరింపు



**ఛండీగఢ్, జనవరి 16:** ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిక్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి హద్దు మీరాడు. పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్, డిజిపి గౌరవ్ యాదవ్‌లను హత్య చేస్తానని బెదిరించాడు. గణతంత్ర దినోత్సవం రోజున సిఎంపై దాడి చేసేందుకు గ్యాంగ్‌స్టర్లు అందరూ కలిసిరావాలని పిలుపునిచ్చాడు. గ్యాంగ్‌స్టర్లకు వ్యతిరేకంగా పంజాబ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో మాన్‌కు ఈ బెదిరింపులు వచ్చాయి. భారత్‌లోని ప్రఖ్యాత ప్రాంతాలపై దాడుల చేస్తామంటూ ఇటీవల తరచూ పన్నూ బెదిరింపులకు దిగుతున్నాడు. వీటిని తీవ్రంగా పరిగణిస్తోన్న కేంద్రం, ఎప్పటికప్పుడు భద్రతను కట్టుదిట్టం చేస్తోంది. కాగా, సిక్స్ ఫర్ జస్టిస్ వేర్పాటువాద సంస్థను భారత్ 2019లోనే నిషేధించింది. 2007లో ఈ సంస్థగా స్థాపించగా దాని వ్యవస్థాపకుల్లో గురుపత్వంత్ సింగ్ పన్నూ కూడా ఒకడు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద భారత ప్రభుత్వం అతడిని 2020లో ఉగ్రవాదిగా ప్రకటించింది.

# ఉత్తరసరిహద్దుల్లో ఎలాంటి సవాల్‌నైనా ఎదుర్కొంటాం

## ఆర్మీచీఫ్ మనోజ్ పాండే

**లక్నో, జనవరి 16:** ఉత్తరభారత్‌లోని సరిహద్దుల్లో ఎలాంటిపరిస్థితులు ఎదురయినా ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే చెప్పారు. వాస్తవాధీనరేఖవెంబడి చైనాతో కొంతమే ప్రతిష్టంభన ఉన్న మాట వాస్తవమేనని అయినా కానీ ఉతనతర సరిహద్దుల్లో భారత సైన్యం పూర్తి సన్నద్ధతతో ఉందని ఎలాంటి సవాలునైనా ఎదుర్కొంటామని చెప్పారు. సరిహద్దుభద్రత, రక్షణపరంగా ఇప్పటికే మరింత పటిష్టమైన కార్యాచరణ అమలుచేస్తున్నామని అన్నారు. ఇటీవలికాలంలో అత్యవసర కొనుగోళ్లు, వ్యవస్థలను సాధించుకున్నామని, ఆర్మీ అత్యాధునిక ఆయుధ సామగ్రిని సంపాదించిందని వివిధ ఆయుధ వ్యవస్థలను సొంతం చేసుకున్నట్లు తెలిపారు. 76వ ఆర్మీడే పెరేడ్ సందర్భంగా లక్నోలోని గూర్ఖా రెజిమెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సరిహద్దురక్షణపరంగా ఇప్పటికే కట్టుదిట్టమైన కార్యాచరణ అమలుచేస్తున్నామని ఇతర రాష్ట్ర దర్యాప్తుసంస్థలతో కలిసి సంయుక్త కార్యాచరణ అమలుచేస్తున్నట్టు తెలిపారు. ఇక పశ్చిమ ప్రాంతంలోను, జమ్ముకాశ్మీర్‌లోకూడా పరిస్థితి పూర్తిగా




అదుపులో ఉందన్నారు. రాజౌరి, పూంఛ్ సెక్టార్లలో ఇటీవలికాలంలో ఉగ్రకార్యకలా పాలు కొంతపెరిగాయన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం జరిగినప్పటికీ వాస్తవాధీన రేఖ వెంబడి జరుగుతున్న చొరబాట్లు ఇప్పటికీ ఈప్రాంతాల్లో ఉగ్రవాదులు చురుకుగా పాల్గొంటున్నట్లు తెలుస్తోందన్నారు. నిరంతర నిఘాతో భారత సైన్యం చొరబాట్లను అరికట్టిందని జమ్ముకాశ్మీర్‌లోని మారుమూల ప్రాంతాల్లోకూడా పటిష్టమైన నిఘా చర్యలు తీసుకోవడంతో హింసాత్మక వాతావరణం తగ్గిందన్నారు. ఈశాన్యంలో కూడా శాంతి చర్చలుజరుగుతున్నాయని, స్థానిక కల్లోలిత మిలిటెంట్‌గ్రూపులు కూడా చర్చలకు వస్తున్నాయన్నారు. భారత సైన్యం ఆధ్వర్యంలో శాంతిచర్చలు సజావుగా కొనసాగుతున్నాయన్నారు.

# కునోలో మరో చీతా మృతి.. 10కి చేరిన మరణాలు!



**భోపాల్, జనవరి 16:** నమీబియా నుంచి దేశానికి తీసుకొచ్చిన మరో చీతా చనిపోయింది. దీంతో ఇప్పటి వరకు చనిపోయిన చీతా సంఖ్య 10కి చేరింది. మధ్యప్రదేశ్‌లోని కునో జాతీయ పార్కులో మరో చీతా చనిపోయింది. నమీబియా నుంచి తెచ్చిన చీతాల్లో ఒకటైన శౌర్య మంగళవారం మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం తూలుతూ నడవాడాన్ని గమనించిన ట్రాకింగ్ బృందం గుర్తించి వెంటనే చికిత్స అందించారు. అది కొలుకున్నట్లు కన్పించిన మంగళవారం మధ్యాహ్నం 3గం.ల ప్రాంతంలో చనిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. పోస్టుమార్టం తార్వతే మృతికి గల కారణాలు స్పష్టమవుతాయన్నారు. కాగా ఇప్పటివరకు కునే నేషనల్ పార్కులో చీతా మరణించడం ఇది పదోఘటన కావడం గమనార్హం.

# దొంగతనం ఆరోపణలతో న్యూజిలాండ్ ఎంపి.. పదవికి రాజీనామా!



**వెల్లింగ్టన్, జనవరి 16:** న్యూజిలాండ్‌లో ఒక చట్టసభ సభ్యురాలిపై దొంగతనం ఆరోపణలు వచ్చాయి. దాంతో ఆమె తన ఎంపి పదవికి రాజీనామా చేశారు. ఇంతకీ జరిగిందేమిటంటే.. గోల్రిజ్ గహ్రమాన్ న్యూజిలాండ్ పార్లమెంట్‌లో గ్రీన్‌పార్టీ తరఫున ప్రాతినిథ్యం వహించారు. గత ఏడాది చివర్లో దుస్తుల దుకాణాల్లో చోరీకి పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో ఆమెపై విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో ఆమెను పార్టీ బాధ్యతల నుంచి గత వారం తొలగించగా, తాజాగా ఆమె ఎంపి పదవి నుంచి వైదొలిగారు. గోల్రిజ్ చిన్నారిగా ఉన్న సమయంలో ఆమె కుటుంబం న్యూజిలాండ్ కు శరణార్థిగా వలస వచ్చింది. న్యాయశాస్త్రం అభ్యసించిన ఆమె ఐక్యరాజ్యసమితిలో మానవహక్కుల న్యాయవాదిగా పనిచేశారు. అంతర్జాతీయ నేర ట్రైబ్యునళ్లలో సేవలందించారు. 2017లో చట్టసభలోకి అడుగుపెట్టారు. మొదటటి శరణార్థి ఎంపిగా ఘనత సాధించారు. కాగా తనపై వచ్చిన ఆరోపణలపై ఆమె ఇలా స్పందించారు. పని ఒత్తిడి వల్ల నా చర్యలు, నా ప్రవర్తనకు భిన్నంగా ఉన్నాయి. దీనికి నేను సాకులు చెప్పాలనుకోవడం లేదు. కాని వాటికి వివరణ ఇవ్వాలని అనుకుంటున్నాను. ట్రామా, ఒత్తిడే నా ప్రవర్తనకు కారణమని నన్ను పరీక్షించిన మానసిక నిపుణులు చెప్పారు. నా వల్ల నిరాశకు గురైన వారికి క్షమాపణలు తెలియజేస్తున్నాను. వైద్యులు పరీక్షించిన తర్వాత నాకు ఆరోగ్యం బాగా లేదని అర్థమైంది అంటూ ఆమె వివరణ ఇచ్చారు. కాగా, పాలస్తీనా అనుకూల నిరసనలకు మద్దతు తెలిపినందుకు గోల్రిజ్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి.

# 'అటల్ సేతు' పిక్నిక్ స్పాట్ కాదు..ముంబై పోలీసుల హెచ్చరిక

ముంబై, జనవరి 16: దేశంలోనే అతి పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతుపై వాహనదారుల వ్యవహారశైలి ఇబ్బందికరంగా మారింది. వంతెన మధ్యలో వాహనాలను ఆపి సెల్ఫీలు తీసుకొంటున్నారు. కొందరు మరో అడుగు ముందుకేసి అక్కడి రెయిలింగ్‌పైకి ఎక్కుతున్నారు. వీటికి సంబంధించిన విడియోలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. ఈ చర్యలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధం. ఈ పోస్టులపై తాజాగా ముంబై పోలీసులు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందించారు. అటల్ సేతు వంతెన మధ్యలో వాహనాలను ఆపితే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. 'అటల్ సేతు వీక్షించదగ్గ ప్రదేశమే అని అంగీకరిస్తాము. కానీ వంతెన మధ్యలో ఆగి ఫోటోలు తీసుకోవడం పూర్తిగా చట్ట విరుద్ధం. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్‌పై ఆగినట్లు తేలితే కేసు ఎదుర్కోవాల్సి ఉంటుంది. అటల్ సేతు 21.8 కిలోమీటర్ల పొడవైన పిక్నిక్ స్పాట్ కాదు' అని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో చేసిన పోస్టులో పేర్కొన్నారు.

షర్మిలకు పిసిసి బాధ్యతలతో

# ఎపి కాంగ్రెస్‌లో మంచి జోష్



**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్ మంచి జోష్‌కు వచ్చింది. పీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల పగ్గాలు చేపట్టనున్న నేపథ్యంలో పార్టీ క్యాడర్ ఉత్సాహాన్ని ప్రదర్శిస్తోంది.పార్టీ తిరిగి పుంజుకుని రాష్ట్రంలో తమ అస్థిత్వాన్ని బలీయంగా నాటుతుందని ఆ పార్టీ సీనియర్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.2014లో ఏపీ నుంచి తెలంగాణా వేరుపడిన తరువాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుహ్యంగా దాదాపు పతనం అంచులకు చేరుకుంది.ఆ పార్టీ గత 10ఏళ్ళలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అతి తక్కువ శాతం ఓటింగ్‌ను పొందుతూ వచ్చింది.ఇది ఏఐసీసీని ఇరుకున పెడుతూ వస్తోంది.పార్టీ మళ్ళీ తిరిగి పూర్వవైభవాన్ని చేజిక్కించుకుంటుందా ? అనే దిశలో పరిస్థితులున్న దశలో పీసీసీ అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు బాధ్యతలు స్వీకరించిన తరువాత పార్టీలో కొంత కదలిక వచ్చినా, పార్టీ క్యాడర్ అనుకున్నంతగా స్పందించని పరిస్థితి ఈ నేపథ్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె,ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి చెల్లెలుగా షర్మిలకు గతంలో గుర్తింపు ఉండేది.ఏపీ రాజకీయాల్లో 2009 తరువాత నుంచి 2019వకకు ఆమె కొంత చురుగ్గానే వ్యవహరించారు. జగన్ సీబీఐ ఆరోపణల నేపథ్యంలో ఆమె అన్న బదులు ప్రజల్లోకి వచ్చారు.2019 ఎన్నికల తరువాత ఏపీ రాజకీయాల నుంచి ఆమె క్రియాశీలకంగా తప్పుకున్నారు. అనంతర కాలం లో ఆమె తెలం గాణాలో వై ఎస్సా ర్ తెలం గాణా పార్టీని ఏర్పాటుచేసి,3500కిలో మీటర్లు వరకు పాదయాత్ర చేసి,కొన్ని సందర్భాల్లో అక్కడి ప్రభు త్వంపై విరుచు కుని పడి గుర్తిం పులోకి వచ్చా రు. అయితే క ర్నాటకలో కాంగ్రెస్ విజయం.రాహుల్‌గాంధీ జోడో యాత్ర తదితర పరిణామాలను పరిశీలిస్తూ వచ్చారు.కాంగ్రెస్ తన తండ్రికి ఇస్తున్న గౌరవం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసారు.అనంతర పరిణామాలో తెలంగాణాలో కాంగ్రెస్ విజయానికి పరోక్ష సహకారం అందించారు.తెలంగాణా ఎన్నికలకు ముందే కర్నాటక పీసీసీ అధ్యక్షుడు డికె శివకుమార్ ద్వారా ఏఐసీసీ అగ్రనేతలతో ఆమె సంప్రదింపులు జరిపి,ఇటీవలే కాంగ్రెస్‌లో ఆమె చేరారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్‌లో చేరారు.

## గ్రామ,వార్డు సచివాలయ వలంటీర్లకు ప్రభుత్వం తీపి కబురు

**విజయవాడ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ,వార్డు సచివాలయ వాలంటీర్ల ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా తీపి కబురు చెప్పింది. వాలంటీర్లుకు అభినందన కార్యక్రమం-2024 పేరుతో ఉత్తమ సేవలు అందించిన వారిని మండల,పట్టణ,జోనల్,నియోజకవర్గ జిల్లా స్ధాయిలో సన్మానించి నగదు బహుమతులు అందించనున్నారు,వీరి ఎంపికకు జిల్లా స్ధాయి కమిటీలను ప్రభుత్వం నియమించింది. కమిటీకి కలెక్టర్ చైర్మన్‌గా ఉంటారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వాలంటీర్లుకు ప్రభుత్వం ఏటా సేవా వజ్ర,సేవారత్న, సేవామిత్ర అవార్డులతో పాటు నగదు పురస్కారాలు అందిస్తోంది.ఇది కాకుండా ఇప్పుడు ప్రత్యేకం వైఎస్సార్‌పెన్షన్ కానుక.ఆసరా చేయూత పథకాల అమలులో చక్కని పనితీరు కనబరిచిన వాలంటీర్లను గుర్తించి ఈ ఏడాది సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.మండల, పట్టణ.జోనల్ నియోజకవర్గం,జిల్లాకు ఒకరిని చొప్పున కమిటీ ఎంపిక చేయనుంది.వచ్చే నెల మూడో వారంలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో వీరిని సత్కరించనున్నారు. మండల, పట్టణ,జోనల్ స్ధాయిలో ఎంపికైన వారికి రూ.15వేలు,నియోజకవర్గ స్ధాయిలో రూ.20వేలు, జిల్లా స్ధాయిలో రూ.25వేలు చొప్పున నగదు బహుమతులు పంపిణీ చేయనున్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందునికి గోదాదేవి మాలలు



**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ముగింపు తరువాత మంగళవారం ఉదయం తిరుమలలో జరిగిన గోదాదేవి పరిణయోత్సవంకు గోవిందునికి మహాభక్తురాలైన గోదాదేవి ధరించిన మాలలను ఏడుకొండల వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు అలంకరించారు. తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలోని ఆండాళ్ గోదాదేవి చెంతనుండి దేవునికి ప్రత్యేకంగా మాలలు అందాయి. ఈ గోదాదేవి మాలలు తిరుపతి నుండి తిరుమల పెద్ద జీయంగారి మఠంకు తీసుకువచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయంలోనికి చేర్చారు.

అక్కడ స్వామివారి మూలవిరాట్టుకు అలంకరింపజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్,చిన్నజీయర్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



## తెలంగాణ హుస్నాబాద్‌లో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సహకారం

- తెలంగాణ మంత్రి పొన్నంప్రభాకర్

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రప్రజల ఆకాంక్షమేరకు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించాలని కోరామని తెలంగాణారాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నంప్రభాకర్ తెలిపారు. నా నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు ఈ నియోజకవర్గంలో 25కోట్లరూపాయలతో కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు ముందుకువచ్చామన్నారు. టిటిడికి నా మొదటి విప్తిగా ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కార్యాలయంలో లేఖను అందించామన్నారు. హుస్నాబాద్‌లో స్వామివారి ఆలయం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని, టిటిడి ధర్మకర్తలమండలి కూడా సానుకూలంగా స్పందించాలని కోరారు. దేవుని భక్తునిగా, హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తన లేఖకు సానుకూలంగా స్పందిస్తారని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణా రాష్ట్రమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా పొన్నంప్రభాకర్ కుటంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చారు. మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు ఆయనకు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణారాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ప్రజల ఆకాంక్ష, ఆశయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేసేందుకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కోరానని ,తగిన శక్తిని ప్రసాదించాలని వేడుకున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# దేశ ప్రధానిగా మరోమారు మోడీనే

## రాజకీయాల కోసం రాష్ట్రంలో కులాల చీలికలు

తిరుపతిలో సినీనటుడు మోహన్‌బాబు సంచలనవ్యాఖ్యలు



**తిరుపతి,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశ ఖ్యాతిని అన్ని రంగాల్లోనూ ఇనుమడింపజేసి, ప్రపంచంలో భారత్ అగ్రస్థాయికి చేరుకునే విధంగా పాలన సాగిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోమారు ఖచ్చితంగా ప్రధాని అవుతారని మాజీ ఎంపి,సినీనటుడు డాక్టర్ మంచు మోహన్‌బాబు జోస్యం చెప్పారు. దాదాపు 500ఏళ్ళనాటి నిరీక్షణ నేడు సాకారమై అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవానికి నోచుకుందన్నారు. రామమందిరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం అందిందని, వెళ్ళాలని అనుకుంటున్నానన్నారు. ప్రధాని నరేంద్రమోదీ లాంటి నాయకుడు దేశానికి అవసరమన్నారు. మరోసారి మోదీ ప్రధాని కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నానని మోహన్‌బాబు తెలిపారు. ఆయన పాలనలో హిందూసాంప్ర దాయాలతో దేశం వెలిగి పోతోందన్నారు. ఇందుకు అయోధ్యరామమందిరం నిర్మాణమే నిదర్శనమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కొందరు బుద్దిలేని హీనులు కులాలను చీలుస్తున్నారని, కులాలు లేవని, అవసరాలకోసం పెట్టుకున్నవి కులాలన్నారు. కొందరు రాజకీయాల కోసం కులాల మధ్యచిచ్చు పెడుతున్నారని, చీలికలు తెస్తున్నారని, కులాలు విడగొట్టడం బుద్దిలేని పనేనని పరోక్షంగా అధికార పార్టీపై విరుచుకుపడ్డారు. తిరుపతిలోని రామచంద్ర పుష్కరిణిలో జరుగుతున్న కోటిహనుమాన్ చాలీసా కార్యక్రమంలో పాల్గొన్న సినీనటుడు మోహన్‌బాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.

## సింహావాహనంపై దేవేరి దర్శనం

**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా నెల రోజుల పాటు ఇక్కడ వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు గౌరమ్మగా, గొబ్బెమ్మగా పట్టణ ప్రజలకు దర్శనమివ్వటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారంతో ధనుర్మాసం ముగింది. ఈ సందర్భంగా అమ్మవారిని బంగారు సింహావాహనంపై పట్టణ ప్రజలకు దర్శనమిచ్చారు. ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని అలంకార మండపంలో చక్కగా ముస్తాబు చేసారు. మోసుకుంటూ వచ్చి వాహనాల మండపం వద్ద బంగారు సింహావాహనంపై ప్రతిష్టించారు.

## రేపు ఆన్‌లైన్‌లో ఏప్రిల్ నెల ఆర్జిత సేవ టిక్కెట్లు

18న ఎలక్ట్రానిక్ డిప్, 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న ఏప్రిల్ నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఏప్రిల్ నెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో ఈనెల 18వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. తిరుమలలో వార్షిక వసంతోత్సవం ఏప్రిల్ 21నుండి 23వరకు మూడురోజులకు సంబంధించి టిక్కెట్లు 22న ఉదయం 10గంటలకు అందుబాటులోకి వస్తాయి. ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు.

# డిఆర్‌ఎంల బదలీలకు దారి తీసిన రైల్వే కార్మికుని మృతి

## గుంతకల్లు డిఆర్‌ఎంగా వినీత్ సింగ్ - నాగ్‌పూర్‌కు మనీష్ అగర్వాల్



**గుంతకల్లు రైల్వే, జనవరి 16 ప్రభాతవార్త** .సెంట్రల్ రైల్వే నాగ్‌పూర్ డివిజన్ రైల్వే ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా చికిత్స పొందుతున్న సునీత నిత్నావరే అనే రైల్వే కార్మికుడు మృతి సంఘటన డిఆర్ఎం బదిలీలకు ప్రధాన కారణమైంది. నాగ్‌పూర్ ఆపరేటింగ్ విభాగంలోని కంట్రోల్ కార్యాలయాల్లో పని చేస్తున్న సునీల్ నిత్నావరేకు మణికట్టుకు గాయం కావడంతో నాగ్‌పూర్ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 05న శుక్రవారం ఆసుపత్రి వర్గాల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందడంతో సహచర కార్మికుల్లో నిరసనలు, ఆందోళనలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. సునీల్ నిత్నావరే మరణానికి కారణమైన విధి నిర్వహణలో ఉన్న వైద్యుడితోపాటు, సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సహచర కార్మికులు శుక్రవారం సాయంత్రం 6:50 గంటల నుంచి రాత్రి 9:05 గంటల వరకు విధులను బహిష్కరించడంతో, రైళ్ల నిర్వహణకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సున్నితమైన సమస్యను జఠిలం కావడానికి కారణమైన డిఆర్ఎం తుషార్ కాంత్‌పాండే వైఖరిని తీవ్రంగా పరిగణించిన రైల్వే బోర్డు నాగ్‌పూర్ డిఆర్ఎం తుషార్‌కాంత్ పాండేను సాబల్పూర్‌కు సాగనంపి, ఆయన స్థానంలో ప్రస్తుతం గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను సెంట్రల్ రైల్వేలోని నాగ్‌పూర్ డివిజన్‌కు బదిలీ చేస్తూ రైల్వే బోర్డు సంయుక్త కార్యదర్శి వి.ఎస్.దహియా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం తూర్పు తీర రైల్వే జోన్ పరిధిలోని సాంబల్పూర్ డిఆర్ఎంగా పని చేస్తున్న వినీత్‌సింగ్‌ను గుంతకల్లు డిఆర్ఎంగా నియమించారు. సహజంగా డిఆర్ఎంల కాల వ్యవధి రెండేళ్లు మాత్రమే. అయితే ప్రస్తుత గుంతకల్లు డిఆర్ఎం మనీష్ అగర్వాల్ గత ఏడాది జులై 20న బాధ్యలు చేపట్టారు. ఆరు నెలల్లోపే ఆయన అకస్మికంగా బదిలీ చేయడం ఎంత వరకు సమంజసమని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. కార్మికపక్షపాతులుగా, విధుల నిర్వహణలో నిక్కచ్చిగా, నిష్పక్షపాతంగా వ్యవహరించే డిఆర్ఎంలను, రైల్వే బోర్డు తమ ఒక్క కలం పోటుతో బదిలీలకు పూనుకొని స్థానచలనం గావించడం సర్వసాధారణం అయిపోయిందని క ఆర్మికులు వాపోతున్నారు.

గతంలో పలువురు డిఆర్ఎంలను ఇదే తరహా బదిలీ వేటుపడ్డిన మనోహర్, గోపినాథ్ మాల్యా, అమితాజ్ ఓఝాలపై పడిన బదిలీ వేటుల గురించి మరువక ముందే తాజాగా డిఆర్ఎంలను వారి నిర్ణీత కాల వ్యవధికి ముందే బదిలీలు చేయడంపట్ల కార్మిక లోకం అసహనం వ్యక్తం చేస్తోంది. అసలే డిఆర్ఎంల కాలవ్యవధి కేవలం రెండేళ్లు మాత్రమే.

## గోమాత పరిరక్షణకు ప్రతిఒక్కరూ ప్రతినబూనాలి

### టిటిడి ఛైర్మన్ భూమన

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ వేదాలు,పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవదాస్వరూపాలైన గోవులను ప్రతి ఒక్కరూ పరిరక్షించుకోవడానికి ప్రతిన బూనాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గోవులను రక్షించుకుందాం... సంస్కృతిని కాపాడుకుందాం అంటూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన కోరారు. కనుమపండుగ సందర్భంగా మంగళవారం ఎస్వీ గోశాలలో వేడుకగా గోపూజలు నిర్వహించారు. ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా గోమాతలకు పూజలు చేసి, అలంకరించి, పండ్లు, దాణా తినిపించారు. అనంతరం ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ గోవు గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు గోపూజ కార్యక్రమాన్ని టిటిడి చేపట్టినట్లు తెలిపారు. తిరుపతి,పలమనేరులోని గోశాలల్లో 2,500కు పైగా గోవులు ఉన్నాయన్నారు. తిరుమల శ్రీవారి ఉత్సవాలలో, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఉత్సవాల్లో, స్థానిక ఆలయాల్లో జరిగే ఉత్సవాలలో గోశాలలోని గజరాజులు, అశ్వాలు, వృషభాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుమలేశునికి దేశీయ ఆవుల నుండి పాలు సేకరించి,తీసిన వెన్నను పైవేద్యంగా సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పూర్వకాలం నుండి కనుమపండుగ రోజు గోపూజకు విశేష ప్రాధాన్యత ఉందన్నారు. గోవును పూజించడం వల్ల పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇప్పటివరకు



దాతలు 250కోట్ల రూపాయలకు పైగా ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు విరాళాలందించారని తెలిపారు. అంతకుముందు గోశాలలోని వేణు గోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, గోవులకు పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్వీగోశాల సంచాలకుడు డాక్టర్ హరనాథరెడ్డి, టిటిడి గోసంరక్షణట్రస్టు సభ్యుడు శ్రీరామ్‌సునీల్‌రెడ్డి, శ్రీధర్, టిటిడి సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమయాజులు పాల్గొన్నారు.

# శివరాత్రిలో మా 'పెళ్లికి' రండి

- ముక్కోటి దేవతలకు శివపార్వతుల ఆహ్వానం
- కన్నుల పండువగా గిరి ప్రదక్షిణం



**శ్రీకాళహస్తి,జనవరి 16 ప్రభాతవార్త** భక్తి భావానికి ప్రతీకగా ఉన్న దక్షిణకైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నెల రోజుల పాటు ప్రతి రోజూ వేకువ జామున గొబ్బెమ్మ దర్శనం ఇవ్వగా ధనుర్మాసం చివరి రోజు స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ఈ గిరి ప్రదక్షిణం కైలాసగిరి పర్వత పంక్తుల్లో వెలసిన ముక్కోటి దేవతలకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగే తమ వివాహానికి 'రమ్మని'పిలుపుగా అభివర్ణిస్తారు.ఈ మహోత్సవాన్ని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె.యస్.రామారావు కన్నుల పండువగా నిర్వహించాలని తన సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు ఏర్పాట్లు జరిగాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షిణం నిర్వహించారు. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లనను కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేశారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ రామారావు, ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేకాహ్వానితులు, వైకాపా శ్రేణులు వెంట రాగా ఉత్సవం ప్రారంభం అయ్యింది. చైర్మెన్,ఇఓ చెరోవైపు స్వామి అమ్మవార్లను మోసుకుంంటూ అలంకార మండపం వరకు వచ్చారు.అక్కడ నుంచి బోయిలు స్వామి అమ్మవార్లను గిరిప్రదక్షిణకు సాగించారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న ఊరందూరు గ్రామానికి చెందిన నీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి కూడా వేరుగా మరో పల్లకిలో నీలకంఠేశ్వరస్వామి గిరి ప్రదక్షిణ సాగింది. ప్రతి ఏడాది రెండు సార్లు నిర్వహించే గిరిప్రదక్షిణకు చుట్టూపక్కల గ్రామాల్లో పండగ వాతావరణం చోటు చేసుకుంటుంది. గతంలో గిరిప్రదక్షిణ శ్రీకాళహస్తి నుంచి లక్ష్మీపురం వరకు తారు రోడ్డు మీద సాగేది. ప్రస్తుతం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చొరవతో పట్టుదలతో రూ.18కోట్లు వెచ్చించి 21 కిలో మీటర్ల సిమెంటు రోడ్డును నిర్మించటంతో ప్రత్యేకత సంతరించుకుంది. దాంతో గిరిప్రదక్షిణలో పూర్వ వైభవం చోటు చేసుకుంటుంది. పనసకోనలోని దేవతల్ని కూడా దర్శించుకుంటున్నారు. హర హరా అంటూ తీర్థాన్ని తలపై చల్లుకుంటున్నారు. ఏడాదిలో రెండుసార్లు సంక్రాంతి సందర్భంగాను, మహాశివరాత్రి పర్వదినాల్లో చివరి రోజు గిరి ప్రదక్షిణ నిర్వహించటం ఆనవాయితిగా ఉండేది. మారిన కాలానుగుణంగా భక్త బృందం ప్రతి పౌర్ణమికి కూడా రాత్రి వేళల్లో తమిళనాడులోని తిరువణ్ణామలైలో లాగా గిరి ప్రదక్షిణ నిర్వహిస్తున్నారు.దాంతో ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి ఏడాది నిర్వహించే గిరి ప్రదిక్షణను మంగళవారం ఉదయం ఆలయం నుంచి గొబ్బెమ్మ పుర ప్రదర్శన తరువాత అలంకార మండపంలో చక్కగా సోమాస్కందమూర్తిని అలంకరించి మంగళవాయిద్యాలతో ప్రారంభించారు.

## అడవిలో వేటాడిన వెంకన్న వేడుకగా పార్వేట ఉత్సవం

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి పండుగ మరుసటిరోజు కనుమ పండుగనాడు సాంప్రదాయాలను పాటిస్తూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అడవిలో వేటాడటం ఆనవాయితీ. మంగళవారం మధ్యాహ్నం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామివారు. శ్రీకృష్ణస్వామి వేర్వేరు పల్లకీలపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా పార్వేటమండపం వేంచేపు చేశారు. ఇక్కడ ఆలయ అర్చకులు, అధికారులు స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆస్థానం చేపట్టారు. వైకుంఠం నుండి భూలోకానికి వచ్చిన శ్రీనివాసుడుకనుమపండుగ రోజు వేటాడటం పరిపాటి. దీన్ని టిటిడి అధికారులు అమలుచేస్తూ మంగళవారం పార్వేటమండపం అటవీప్రాంతంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన అడవిజంతువుల ప్రతిమలను ఈటెలతో వేటాడినట్లు అర్చకులు మూడుసార్లు ముందుకు వెళ్లి వెనక్కువచ్చి బాణాలు వేశారు. దీంతో పార్వేట ఉత్సవం ముగిసింది. అక్కడ నుండి సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయంలోనికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒ నందకిశోర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తిచైతన్యం రగిలించడానికే అయోధ్యలో రామాలయం నిర్మాణం

### కరుణాకర్‌రెడ్డి

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల్లో భక్తిచైతన్యం రగిలించడానికే అయోధ్యలో రామమందిరం నిర్మాణం జరిగిందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి చెప్పారు. రామమందిరం ప్రారంభోత్సవ మహోత్సవానికి తనకు కూడా ఆహ్వానం అందడం పూర్వజన్మసుకృతమని అన్నారు. తాను శ్రీవేంకటేశ్వరస్వామి ప్రథమసేవకుడిని అయినా రామభక్తుడినేనని అన్నారు. సృష్టిలోని ప్రతిప్రాణి ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ హనుమాన్‌ఛాలీసా పారాయణ మహాయజ్ఞం నిర్వహిస్తున్నారని తెలిపారు. తిరుపతిలోని రామచంద్రపుష్కరిణి ప్రాంగణంలో హనుమద్దీక్షా పీఠం నిర్వహిస్తున్న కోటిహనుమాన్‌ఛాలీసా పారాయణ మహాయజ్ఞంలో మంగళవారం పాల్గొన్న టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డిమాట్లాడుతూ హనుమాన్‌ఛాలీసా యజ్ఞం నిర్వహించుకోవాలనే శ్రీరామచంద్రుడు తాను తొలిసారి టిటిడి ఛైర్మన్‌గా ఉన్నపుడు రామచంద్రపుష్కరిణిని ఆధ్యాత్మిక స్థలంగా అభివృద్ధి చేయించుకున్నారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మానవసేవకు మించిన భగద్సేవలేదనే విషయం గుర్తించి ప్రతి ఒక్కరూ చేతనైన సేవచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఛైర్మన్ సీతారాములు,ఆంజనేయస్వామి విగ్రహాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్రనాయకుడు రాఘవులు,అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణశర్మ, నందనం పాటి రామాంజనేయులు,దుర్గాప్రసాద్‌స్వామి, సాకం ప్రభాకర్‌తోబాటు భక్తులు పాల్గొన్నారు. 21వతేదీ ఆదివారం ఉదయం 7గంటల నుండి తిరుపతి ఎస్వీయూనివర్సిటీ మైదానంలో జరిగే కోటి హనుమాన్ ఛాలీసా మహాయజ్ఞంతో ఈ కార్యక్రమం ముగుస్తుందన్నారు.

## లడ్డూప్రసాదాల తయారీకి వెయ్యికిలోల ఆర్గానిక్ నెయ్యివిరాళం

**తిరుమల,జనవరి 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రత ఉన్న లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన నెయ్యిని ఆర్గానిక్ అందించేందుకు దాతలు ముందుకు వచ్చారు. పూణేకు చెందిన పరాగ్ ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో భాగ్యలక్ష్మిడైరీ టిటిడికి 22లక్షలు రూపాయలు విలువైన వెయ్యికిలోల ఆర్గానిక్ నెయ్యిని విరాళంగా అందించింది. దాతలు ఆ సంస్థ ఛైర్మన్ దేవేందర్‌షా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అక్షాలీషా తరపున పలమనేరులోని భాగ్యలక్ష్మిడైరీ వైస్‌ప్రెసిడెంట్ సంజయ్‌నక్రా బృందం ఈ నెయ్యివిరాళాలను ఉగ్రాణంలో పడిపోటు సూపరింటెండెంట్ కృష్ణమూర్తికి అందజేశారు.

# నారావారి పల్లెలో వెల్లివిరిసిన సంక్రాంతి శోభ

## కులదైవానికి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు

## సమాధుల వద్ద తల్లిదండ్రులకు చంద్రబాబు ఘననివాళి - ఎన్టీఆర్‌కు నివాళులు



**చంద్రగిరి, జనవరి 16 ప్రభాతవార్త:** నారావారిపల్లిలోని నారావారి ఇంట సుఖ సంతోషాల నడుమ సంక్రాంతి పండుగను నారా, నందమూరి కుటుంబ సభ్యులు సోమవారం వైభవంగా జరుపుకున్నారు. తిరుపతి జిల్లా, చంద్రగిరిమండలంలోనిసొంతూరు నారావారిపల్లిలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారాభువనేశ్వరి, నందమూరివసుంధర, నందమూరి రామకృష్ణ, నారా ఇందిర, తేజశ్వనీ లోకేశ్వరీ,శ్రీమాన్,కనుమూరిహైమావతి, సుచరిత, బంధువులతో కలసి సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలసి మొదట గ్రామదేవత దొడ్డి గంగమ్మను దర్శించుకున్నారు. అక్కడి నుండి కులదైవం నాగాలమ్మ గుడి వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆదేవిధంగా తన తల్లి దండ్రులు నారా అమ్మణమ్మ, నారా కర్జూరనాయుడు సమాధుల వద్దకు చేరుకుని నివాళులర్పించారు. అనంతరం నారావారిఇంటిముంగిట గల దివంగత మాజీ ముఖ్య మంత్రి, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఫోటోలు దిగారు.

# నందిగామ పోలీసుస్టేషన్‌ను ముట్టడించిన టీడీపీ, తీవ్ర ఉద్రిక్తత

## - మహిళా నాయకురాలిని అవమాన పరిచిన వైకాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయాలి

**నందిగామ,జనవరి16,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా నందిగామ పోలీస్‌స్టేషన్ ఎదుట మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరులు నిరసనకు దిగారు.ఇటీవల వైకాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో తంగిరాల సౌమ్యపై అనుచిత వీడియోలను ప్రదర్శించారు.ఈ ఘటనపై టీడీపీ శ్రేణులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసాయి.గతంలో తెలుగుదేశంపార్టీ సానుభూతి పరునిగా వ్యవహరించి అనేక ఆర్థిక నేరాలతో పాటు,లైంగిక వేధింపుల ఆరోపణలతో విదేశాలకు పారిపోయి తిరిగి వచ్చిన కొంత మంది అభివృద్ధి కాముకల ముసుగుల్లో బీరాలు పోతున్నారని టీడీపీ కార్యకర్తలు ఆరోపించారు.తమ నాయకురాలిపై అనుచిత ఆరోపణలకు పాల్పడిన షేక్ కరీముల్లా అలియాస్ దుబాయ్ కరీముల్లా, షేక్ యాకుబ్‌ఆలీ అలియాస్ కట్టప్పపై చర్యలు తీసుకోవాలని సౌమ్య పోలీసులకు ఫిర్యాదు చేసారు.వారిపై పోలీసులు అన్ని వీడియో క్లిపింగ్స్,లైవ్ కార్యక్రమాలను జతపరిచి ఫిర్యాదు చేసినా స్పందించకపోవడాన్ని సౌమ్య తప్పుపట్టారు.సీఎం జగన్, ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు,కరీముల్లాకు ప్రత్యక్షంగా అండగా నిలిచి ఈ రకమైన దుర్మార్గానికి ప్రోత్సహిస్తున్నరంటూ ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌పై ఎంఎల్‌ఏ సౌమ్య తీవ్ర అభియోగాలు చేసారు.నిందితులను అరెస్ట్ చేయకపోతే ఆందోళన కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.దీంతో అక్కడ పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావుపై నందిగామ గ్రామీణ సీఐ నాగేంద్రకుమార్ దుర్భాషలాడారు.దాంతో ఆగ్రహించిన తంగిరాల సౌమ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.మీ స్వామి భక్తిని ఆపుకొండి, మీరు ఇలాగే వ్యవహరిస్తే న్యాయస్థానాన్ని,ఎన్నికల కమీషన్ ఆశ్రయిస్తామని హెచ్చరించారు.న్యాయం చేయాలని వస్తే ఎదురుదాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.దీంతో పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.విధి నిర్వహణలో తొందరపడితే పెద్ద మనస్సుతో తమను మన్నించాలని,నిందితులపై తగిన చర్యలు తీసుకుంటామని ఈ విషయంలో వివక్ష ఉండదని సీఐ నాగేంద్రకుమార్ అభ్యర్ధించడంతో ఆందోళన ముగిసింది. టీడీపీ నేత తంగిరాల సౌమ్య రాజకీయ ప్రయోజనాల కోసం తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని నందిగామ ఎంఎల్ఏ మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్ ఆరోపించారు.సందర్భోచితం కాకున్న తంగిరాల సౌమ్య తమను,తమ నాయకుడు సీఎం జగన్‌పై అనుచిత ఆరోపణలు చేసారన్నారు.,వీటికి కార్యకర్తలు,పార్టీ నేతలు స్పందిస్తే రాద్ధాంతం చేయడమేమిటన్నారు.నియోజకవర్గంలోను,పట్టణంలోను గత ఆరు దశాబ్దాల్లో జరుగని అభివృద్ధి తాము చేసామన్నారు.ప్రతి గ్రామాన్ని



నందిగామ పోలీసు స్టేషన్‌ను ముట్టడి చేస్తున్న టీడీపీ కార్యకర్తలు,మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య

ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.తంగిరాల సౌమ్య ఎటువంటి విమర్శ చేసినా,తాము రాజకీయపరంగా తీసుకుని స్పందించలేదన్నారు.

ఆమె పట్ల అనుచిత ఆరోపణలు చేసినట్లు రుజువు చేయగలిగితే తాము ఎక్కడికైనా వస్తామని సవాల్ చేసారు.పట్టణంలో రోడ్ల విస్తరణ, విగ్రహాలకు సముచిత గౌరవం,గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే, ప్రజలు మెచ్చుకుంటున్నారన్నారు.టీడీపీ ఇందుకు భిన్నంగా మాట్లాడుతుందన్నారు.

# ఎల్లమ్మబండలో ప్రొ. జయశంకర్ విగ్రహం ధ్వంసం

## తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జనవరి 16, ప్రభాతవార్త:** నగర శివారు ప్రాంతంలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో గల ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో తప్పతాగి ఓ వ్యక్తి జయశంకర్ విగ్రహాన్ని ధ్వసం చేశాడు. స్థానిక మహావీర్ కాలనీకి చెందిన గోవింద అనే వ్యక్తి మద్యం మత్తులో ఎల్లమ్మబండ మెయిన్ రోడ్‌లో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని మంగళవారం ధ్వంసం చేశాడు. విగ్రహాన్ని కిందపడేసి బండరాయితో బాది పూర్తిగా ధ్వంసం చేయడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు జగద్గిరిగుట్ట పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న కొంతమంది వీడియో తీసి వైరల్ చేశారు. ఈ విషయమై స్థానిక కార్పోరేటర్ వెంకటేష్‌గౌడ్ జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎల్లమ్మబండలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని ధ్వసం చేసిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తీవ్రంగా ఖండించారు. తెలంగాణయ సాధన కోసం శ్రమించిన మహోన్నత వ్యక్తి ప్రొఫెసర్ జయ శంకర్ విగ్రహాన్ని కూల్చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర డిజిపి రవిగుప్తను ట్వీట్టర్ ద్వారా కెటిఆర్ డిమాండ్ చేశారు.

# తుదిదశకు స్టాఫ్‌నర్సు పోస్టుల నియామక ప్రక్రియ

## మరో పది రోజుల్లో ఉత్తర్వులు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డు చేపట్టిన స్టాఫ్ నర్స్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ తుది దశకు చేరుకుంది. తుది జాబితాను రిక్రూట్‌మెంట్ బోర్డు రెండు మూడు రోజుల్లో విడుదల చేయనుంది.

ఎంపికైన అభ్యర్థులకు పది రోజుల్లోనే నియామక ఉత్తర్వులు ఇచ్చేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ రంగం సిద్ధం చేస్తోంది. దీంతో బోధనాసుపత్రులతో పాటు వైద్య విధాన పరిషత్ తదితర ఆసుపత్రుల్లో మొత్తం 7031 మంది స్టాఫ్ నర్సులు అందుబాటులోకి రానున్నారు. దీనికితోడు రాష్ట్రంలోని బీసీ, ఎస్టీ, మైనార్టీ, సాంఘిక సంక్షేమ గురుకులాల్లో మరో 500 మంది రెగ్యులర్ స్టాఫ్ నర్సుల నియామకం పూర్తి కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 7094 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి 2022 డిసెంబరు 30న నోటిఫికేషన్ విడుదల చేసింది. స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి గత ఏడాది ఆగస్టు 2న నిర్వహించిన రాత పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 40,936 మంది అభ్యర్థులు హాజరయ్యారు. రాతపరీక్షకు సంబంధించిన ఫలితాలను బోర్డు ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. అభ్యంతరాల స్వీకరణ అనంతరం 9 వేల మందితో కూడిన మెరిట్ జాబితాను విడుదల చేసింది.

వారందరికీ గత ఏడాది డిసెంబరు 30 నుంచి ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు. తొలుత 5204 పోస్టుల భర్తీకి ప్రకటన ఇచ్చి పరీక్ష నిర్వహించినా తరువాత కొత్తగా అనుమతించిన 1827 పోస్టులను కూడా ఈ రిక్రూట్‌మెంట్ పరిధిలోకి తీసుకు రావడంతో ఆ పోస్టుల సంఖ్య 7031కి పెరిగాయి. తుది ఎంపికలో ప్రభుత్వ వైద్య సేవలో అనుభవం ఉన్న వారికి ప్రత్యేకంగా పాయింట్లు చేర్చి అదనంగా మార్కులు కేటాయించి వీటి ఆధారంగా ప్రొవిజనల్ మెరిట్ జాబితాను రూపొందించింది. జనవరి 14న సాయంత్రం 5 గంటలకు మెరిట్ జాబితాపై ఆన్‌లైన్‌లో అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసింది.

జనవరిలో జరిగిన రాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో ఈ నియామక ప్రక్రియ సుమారు 3 నెలల పాటు అంతరాయం కలిగింది. దీంతో ఇక మరో పది రోజుల్లో ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులు ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# నర్సంపేటలో ఐదు ఎటిఎంలలో చోరీకి యత్నం

**నర్సంపేట, జనవరి 16, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో పండుగ పూట ఐదు ఏటిఎంలలో చోరికి యత్నం జరిగింది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణానికి చెందిన మేడిద వంశీ అనే ఇంటర్ విద్యార్థి సంక్రాంతి పండుగ రోజు సాయంత్రం పూట చోరిలకు ప్రయత్నం చేశారు. జల్సాలకు అలవాటు పడిన వంశీ డబ్బుల కోసమే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. పట్టణంలోని ద్వారాకపేట, మల్లంపల్లి, ఏరియాలలో ఉన్న ఎస్‌బిఐ ఏటీఎం వరంగల్ రోడ్డులో ఉన్న హెచ్‌డిఎఫ్‌సి ఏటీఎం, నెక్కొండ రోడ్డులో ఉన్న కెనరాబ్యాంక్ ఏటీఎం, పాఖాల రోడ్డులో ఉన్న కొటక్ మహేంద్ర ఏటీఎంలను రాళ్లతో ద్వంసం చేశాడు. ఏటీఎంలలో డబ్బుల కోసం యత్నించగా రాకపోవడంతో ఈ చర్యకు పాల్పడ్డాడు. ఇది తెలుసుకున్న స్థానిక పోలీసులు వెంటనే స్పందించి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు.



ధ్వంసమైన ఎటిఎం

# కోదండరాంతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని భేటీ

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాంతో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్ తార్నాకలోని కోదండరాం నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ భేటీలో నియోజకవర్గం అభివృద్ధి కోసం కోదండరాం సలహాలు, సూచనలను ఎమ్మెల్యే యశస్విని కోరారు. కోదండరాంను కలిసిన వారిలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సి రెడ్డి కూడా ఉన్నారు. కాగా, కేంద్ర మాజీమంత్రి జైపాల్ రెడ్డి 82వ జయంతి సందర్భంగా స్ఫూర్తిస్థల్‌లో ఆయన సమాధి వద్ద కోదండరాం నివాళులు అర్పించారు.

# లారీ డ్రైవర్లు సమ్మె విరమించుకోవాలి

## మంత్రి పొన్నం విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్టంలోని హిట్ అండ్ రన్‌కు సంబంధించిన సెక్షన్‌ను ఇప్పట్లో అమలు చేయబోమని ప్రకటించినందున లారీ డ్రైవర్లు తలపెట్టిన సమ్మెను వెంటనే విరమించుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

డ్రైవర్ల సమస్య కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదనీ, సమ్మెతో ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దని పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి పొన్నం మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో భవిష్యత్తులో ఈ చట్టాన్ని అమలు చేయాల్సి వస్తే లారీ డ్రైవర్లు, ఓనర్లను పిలిచి మాట్లాడతామని కేంద్ర ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ భల్ల ఇప్పటికే హామీ ఇచ్చారనీ, కానీ గుర్తింపు లేని కొన్ని సంఘాలు సమ్మె చేయనున్నట్లు ప్రకటించడం సరికాదన్నారు. సమ్మెను గుర్తింపు పొందిన సంఘాలతో పాటు మెజార్టీ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయనీ, దీనిపై లారీ యజమానులు, డ్రైవర్ల సంఘాలు పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

లారీ డ్రైవర్లు సమ్మెలోకి వెళ్తే సామాన్య ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం ఉందనీ, వెంటనే దీనిపై పునరాలోచించాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికిప్పుడే ఈ చట్టాన్ని అమలు చేయడం లేదనీ, ఇది అందరికి కాకుండా ప్రమాదం జరిగిన తరువాత హిట్ అండ్ రన్‌కి పాల్పడే వారికి మాత్రమే వర్తిస్తుందని రవాణా శాఖ అధికారులు, లారీ యజమానుల సంఘాలు అవగాహన కలిగిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం లారీ యజమానులు, డ్రైవర్లను పిలిచి మాట్లాడతామని ఈ సందర్భంగా మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ కేసు తీర్పులో రాజకీయ జోక్యం

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 17ఏపై సుప్రీంకోర్టు భిన్నాభిప్రాయాలు రావడం వెనుక రాజకీయ జోక్యం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 17ఏ వర్తిస్తుందా? వర్తించదా? అనే అంశంపై మంగళవారం తీర్పు రావల్సి ఉన్నా.. సుప్రీం కోర్టులోనే ద్విసభ్య న్యాయమూర్తుల్లో భిన్నాభిప్రాయాలు వెలువడిందని.. ఇందులో ముమ్మాటికి రాజకీయ జోక్యం చేటుచేసుకుందని నారాయణ విమర్శించారు. బీజేపీకి ఎవరైతే అనుకూలంగా ఉన్నారో వాళ్లపై కేసులు ఉండవని.. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నటువంటి రాజకీయ పార్టీలు, ఆ పార్టఈల నాయకుల మీద ఎప్పుడూ కత్తులు వేలాడుతూనే ఉంటాయని ఎద్దేవా చేశారు. అదే తరహాలోనే ఈ కేసులో కూడా 17ఏ వర్తిస్తదా? లేదా? అనే అంశం ఉంటుందన్నారు. న్యాయవ్యవస్థ కూడా ఒక రకమైన గేమ్‌ను ఆడుతుందని తాను అభిప్రాయ పడుతున్నట్టు తెలిపారు. ఇది ఒకరకమైన రాజకీయ బెదిరింపు ఒత్తిడి తప్ప.. మరొకటి కాదన్నారు.

# జనాభా లెక్కలు కులాలవారీగా కేంద్రం ఎందుకు చెప్పడం లేదు?

## ఆదివాసి కాంగ్రెస్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న జనాభా లెక్కలు కులాల వారీగా కేంద్రం ఎందుకు చెప్పడం లేదని ఆదివాసి కాంగ్రెస్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్ ప్రశ్నించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం 2గంటలకు కాంగ్రెస్ ఎస్టీ విభాగం కార్యవర్గ సమావేశం ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్టీ విభాగం చేసిన పనితీరు, పార్లమెంటు ఎన్నికలకు ఎలా పనిచేయాలన్న అంశంపై దిశానిర్దేశనం చేయడమే అజెండా అన్నారు. రాహుల్‌గాంధీ రెండో విడత భారత్ జోడో న్యాయ్ యాత్ర చేస్తున్నారన్నారు. జనాభా లెక్కలు కులాల వారీగా కేంద్రం చెప్పడం లేదని, అందుకే రాహుల్‌గాంధీ యాత్ర చేపట్టారన్నారు. రిజర్వేషన్లు అమలుకావడం లేదన్నారు. అధికారంలోకి వస్తే ఓబిసి గణన చేస్తామని రాహుల్ గాంధీ చెప్పారన్నారు. భారత్ జోడో యాత్ర లక్ష్యం, ఉద్దేశ్యాలు ఎస్టీ విభాగం నాయకులకు వివరిస్తామన్నారు. లంబాడీలు, గోండు, ఎరుకల గిరిజనులు 80శాతం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారన్నారు సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించారన్నారు.

# భార్యపై అనుమానంతో అతికిరాతకంగా హత్య

## కత్తి, బ్లేడ్‌తో దాడిచేసి తల, మొండెం వేరుచేశాడు!

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), జనవరి 16, ప్రభాతవార్త:** భార్యపై అనుమానంతో ఓ వ్యక్తి అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన కథనం ప్రకారం సికింద్రాబాద్‌లో నివసించే కె.విజయ్‌కుమార్ 2009లో పురానాపూల్‌లో నివసించే పుష్పవతి (42)తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. విజయ్‌కుమార్ ఆటో నడుపుతూ నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తూ గత 2 నెలల క్రితం నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్ జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం కాలనీకి వచ్చి స్థిరపడ్డారు. విజయ్‌కుమార్, పుష్పవతి దంపతులకు తరచుగా గొడవలు జరుగుతూ ఉండేవని స్థానికులు తెలిపారు. గతంలో మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో విజయ్‌కుమార్‌పై గృహ హింస చట్టం కింద కేసు నమోదు చేసారు. కాగా మంగళవారం మధ్యాహ్నం వీరు నివసించే బ్లాక్‌లో కాకుండా నూతనంగా నిర్మించిన మరో బ్లాక్‌లో విజయ్‌కుమార్ సోదరికి ప్లాట్ కేటాయించబడింది.

గదిని శుభ్రం చేసేందుకు విజయ్‌కుమార్, భార్య పుష్పవతి దంపతులు ఇద్దరు ఆటోలో నూతన ప్లాట్ వద్దకు వెళ్లారు. విజయ్‌కుమార్ పథకం ప్రకారం ప్లాట్‌లోకి వెళ్లిన అనంతరం తన వెంట తెచ్చుకున్న కత్తి, యాక్సో బ్లేడ్‌తో పుష్పవతిపై దాడి చేసి తల, మొండాన్ని వేరు చేసాడు. అక్కడే పని చేస్తున్న కొంతమందికి అరుపుల శబ్దం రావడంతో ప్లాట్ వద్దకు వెళ్లగా విజయ్‌కుమార్ ప్లాట్‌లోనుండి కిందకు వస్తుండగా రక్తపు మరకలు ఉండడంతో స్థానికులు అతనిని అడ్డగించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు విజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని పుష్పవతి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. కాగా పుష్పవతికి విజయ్‌కుమార్‌తో 3వ వివాహం అయినట్లు తెలుస్తుంది.

సంఘటనా స్థలానికి వనస్థలిపురం ఎసిపి భీంరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్‌స్పెక్టర్ మన్మోహన్, క్లూస్ టీం సిబ్బంది వచ్చి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ఘనంగా ఐలోని మల్లన్న జాతర

## సంక్రాంతి రోజున అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



**ఐనవోలు, జనవరి 15, ప్రభాతవార్త:** ఐలోని మల్లన్న దండాలో... మమ్మేలు మాస్వామి... సల్లంగా సూడు.. కోరిన కోర్కెలు తీరితే కోడెను కడుతాం.. గండాలు తీరితే గండా దీపం పెడుతాం..పంటలు పండితే పట్నాలు వేస్తాం... పిల్లజెల్లా సల్లంగుంటే మల్లెదొచ్చి శేవలు తీస్తాం..అంటు సంక్రాంతి పర్వదినం రోజున ఐనవోలు మల్లికార్జునస్వామిని భక్తులు వేడుకున్నారు.తెలంగాణ జాన పదుల జాతరగా పేరుగాంచిన ఐలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు (జాతర)కు మకర సంక్రాంతి రోజున రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకునే భక్తులు ఎప్పుడు లేనంతలా తగ్గుముఖం పట్టారు.భక్తులు దేవున్ని పూనుతు వల్లుబండపై వరం పట్టారు.గజ్జల లాగులు అల్లిన దుస్తులను ధరించి శివసత్తులు భక్తి తన్మయత్వంతో సర్వం మల్లన్నను తపిస్తూ శివం పూనకాలతో ఊగుతూ గంతులు వేస్తూ తమ భక్తిని చాటారు. ఆలయ పరిసరాలలో శివనామస్మరణతో శివసత్తుల పూనకాలు... డప్పుచప్పుళ్లు.. డమరుక నాదాలతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. భక్తులు బోనాలుచేసి ఎల్లమ్మ దేవతకు, మల్లికార్జునస్వామికి భక్తిశ్రద్ధ లతో నైవేద్యం సమర్పించారు.ఒగ్గ పూజారులు పట్నాలు వేసి మల్లన్నను స్తుతించారు. బోనాలపై దీపాలు వెలుగించి శివతాండవం చేస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేశారు.విఐపి దర్శనం టికెట్ ఒక్కరికి రూ.500లు చెల్లించాలని ఆలయ అధికారులు జారీ చేయగా ఒకే టికెట్ కౌంటర్ ఉండగా అందులో ఉత్సవ కమిటీ సభ్యుడు తిష్టవేసి పెత్తనం చెలాయిస్తూ వారి ఇష్టా రీతిలో నచ్చిన వ్యక్తులను పంపించి మిగితా వారితో టికెట్లు కొనుగోలు చేసేలా ఇబ్బందులకు గురి చేయడంతో అసహనం వ్యక్తం అయింది. కాగా కొంతమంది అధికారులు టికెట్లు లేకుండానే దర్శనాలు చేయించారు. విఐపి టికెట్ కొనుగోలులో కొందరికి ఒకలా మరికొందరికి ఇంకోలా ఉండేలా వ్యవహరించడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఆలయ అభివృద్ధి కోసం ఎన్నో ఏళ్లుగా శ్రమించి మల్లన్న సేవకులుగా ఉన్న ఐనవోలు, ఒంటిమామిడిపల్లి గ్రామస్తులకు ప్రాధాన్యత లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురి చెందారు.

# మంత్రి దామోదర రాజనరసింహ ఫేస్‌బుక్ హ్యాక్

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు బరితెగించి పోయారు. ఇప్పటికే అనేక మంది ప్రముఖుల సోషల్ మీడియా ఖాతాలను హ్యాక్ చేసి ఇష్టం వచ్చి నట్లు ప్రవర్తించిన సైబర్ నేరగాళ్లు తాజాగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహా ఫేస్‌బుక్‌ను హ్యాక్ చేయడంతో పాటు అడ్డగోలు పోస్టింగులు పెట్టారు. తన ఫేస్‌బుక్ హ్యాక్ అయిన విషయాన్ని మంత్రి దామోదర రాజనరసింహా స్వయంగా వెల్లడించడంతో పాటు దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే సమయంలో త న ఫేస్ బుక్ నుంచి వచ్చే మెసేజ్‌లకు స్పందించ వద్దని తన అనుచరులు, పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలి

## మల్టీజోన్-2లోని జిహెచ్‌ఎంలకు పదోన్నతులు కల్పించాలి

### విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు పదోన్నతుల కోసం ప్రత్యేకంగా టెట్ పరీక్షను నిర్వహించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంకు ఆయన మంగళవారం లేఖ రాశారు. అలాగే రాష్ట్రంలోని పాఠశాల విద్యశాఖ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మల్టీజోన్-2 పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ పోస్టులకు పదోన్నతులు నిర్వహించాలని, స్కూల్ అసిస్టెంట్ సమాన కేటగిరీ ఉపాధ్యాయుల బదలీలు మరియు పదోన్నతులు పూర్తి చేయాలన్నారు. అలాగే ఎస్‌జీటీ సమాన కేటగిరీ ఉపాధ్యాయుల బదలీలను పూర్తి చేసేలా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ సమాన కేటగిరి పోస్టుల్లో పదోన్నతులు ఇవ్వడానికి టెట్ పరీక్ష తప్పనిసరి అయినచో జనవరి 2024 చివరిలోగా ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేసి.. పరీక్షను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్య కార్యదర్శికి రాసిన లేఖలో పేర్కొన్నారు. అలాగే స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేయబడిన పండిట్, పీఈటీ పోస్టుల్లో పదోన్నతులు పూర్తి చేయాలని, మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులను పూర్తి చేయాలని.. ఆయా సమస్యలను పరిష్కరిస్తే పాఠశాల విద్యలో నెలకొన్న స్థబ్దత తొలగిపోతుందని నర్సిరెడ్డి లేఖలో పేర్కొన్నారు.

# సర్పంచ్‌ల హయంలో మారిన పల్లెల దశ



సర్పంచ్‌లతో కలిసి భోజనం చేస్తున్న కెటిఆర్

## వారికి సలాం.. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

## సిరిసిల్ల నియోజకవర్గ సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మానం

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 16, ప్రభాతవార్త:** ఒక మంచి సంప్రదాయానికి ఈ రోజు నాంది పలికాం..అందరు పదవులు వచ్చినపుడు దండలు వేస్తుంటారు..కానీ పదవులు పోయే సమయంలో సన్మానం చేయడం మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లయిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. నియోజకవర్గంలోని సర్పంచ్‌లకు సలాం అంటూ గ్రామాల్లో అద్భుతంగా పని చేస్తూ అభివృద్ధి చేశారని కొనియాడారు. సర్పంచ్‌ల హయంలోనే పల్లెల దశ మారిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల నియోజకవర్గంలోని సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్‌లతో కలిసి కెటిఆర్ బోజనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కెటిఆర్ మాట్లాడుతూ అద్భుతంగా పని చేస్తూ గర్వించే స్థాయిలో పల్లెలు ఎక్కడున్నాయి అంటే దేశంలో మా తెలంగాణ పల్లెలు అని చెప్పుకునే పరిస్థితి వచ్చిందన్నారు. పదవులు వస్తాయి పోతాయని శాశ్వతం కాదని వచ్చిన పదవి కాలంలో ఏం పని చేశామనేది ముఖ్యమన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినప్పటికి ఇంకా కెసిఆర్ సిఎంగా లేరనే విషయం చాల మందికి అర్థమవడం లేదన్నారు. కెసిఆర్ పరిపాలనలో ఉన్నన్నీ రోజులు పేదవారిని, రైతులను మంచిగా చూసుకోవడం పట్టణాలు, పల్లెలను మంచిగా తీర్చిదిద్దినందుకే ఇంకా గుర్తు చేస్తున్నారని తెలిపారు. దేశంలో ఏరాష్ట్రంలోనైనా ప్రతి పల్లెలో నర్సరీ, ట్రాక్టర్, ట్రాలీ, డంప్‌యార్డ్, వైకుంఠాదామం, క్రీడప్రాంగణం, మరుగుదొడ్లు ఉన్నాయా అని తాను గతంలో సవాల్ విసరడం జరిగిందన్నారు. తెలంగాణలో 3146 గిరిజన, ఆదవాసీలను సర్పంచ్‌లుగా, 1851 ఆవాసాలను తండా పంచాయితీలతో కలిపి 4,383 నూతన పంచాయితీలు ఏర్పాటు చేశామన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో గ్రామ పంచాయితీల భవనాలు, వైకుంఠాదామాలు, డంపింగ్ యార్డ్‌లు, రైతు వేదికలు, వ్యక్తిగత మరుగుదొడ్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. పల్లె ప్రకృతి వనాలు,నర్సరీలు, ప్లాంటేషన్‌లు ఏర్పాటు చేసుకోవడం పది శాతం గ్రీన్ బడ్జెట్‌ను కేటాయించుకోవడం జరిగిందన్నారు. సంసద్ ఆదర్శ గ్రామాణ యోజనలో దేశంలోని మొదటి స్థానం 20 గ్రామాలలో 19 తెలంగాణకే దక్కాయని కెటిఆర్ తెలిపారు. గతలో గ్రామాలలో కంపు యార్డులే తప్ప డంప్ యార్డులు, డ్రైనేజీలు, ఈగలు, దోమలు తప్ప అభివృద్ధి జాడలు లేవన్నారు.

# 13 జిల్లాల స్పౌజ్ బదలీలు చేపట్టాలి

## జిల్లాల్లో ముగ్గులతో వినూత్న నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

**హైదరాబాద్, జనవరి 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న స్పౌజ్ ఉపాధ్యాయుల బదలీలను చేపట్టాలని స్పౌజ్ ఫోరం డిమాండ్ చేసింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాల్లో ఉపాధ్యాయులు వారి పిల్లలతో కలిసి ముగ్గులు వేసి తమ నిరసనను తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అశాస్త్రీయమైన విధానాల వలన ఉద్యోగస్తులైన భార్య, భర్తలు వివిధ జిల్లాలకు విసిరివేయబడ్డారని స్పౌజ్ ఫోరమ్ ఆందోళన వ్యక్తం చేసింది.

మెమో నంబర్ 1655 ప్రకారం భార్యాభర్తలు ఒకే జిల్లాలో పనిచేయాల్సి ఉన్న 19 జిల్లాల్లో స్పౌజ్ బదలీలు చేపట్టి.. మరో 13 జిల్లాల్లో బ్లాక్ చేశారని స్పౌజ్ ఫోరమ్ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. 13 జిల్లాల్లో భార్య ఒక జిల్లాలో పనిచేస్తుంటే భర్త మరొక జిల్లాలో పిల్లలు ఒక దగ్గర వృద్ధులైన తల్లిదండ్రులు ఇంకో దగ్గర, దీని మూలంగా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్న మవుతుందన్నారు.

రెండు సంవత్సరాల నుంచి ధర్నాలు ర్యాలీలు పిల్లలతో సహా రోడ్డెక్కి పలుమార్లు మౌనదీక్షలను నిర్వహించిన కూడా గత ప్రభుత్వం కనికరించేలేదని ఈ సమస్యలో ముఖ్యంగా మహిళలే 85 శాతం మంది ఇబ్బందికి గురి అవుతున్నారని అన్నారు. 2023 జనవరిలో అప్పటి ప్రభుత్వం కేవలం 615 స్పౌజ్ బదలీలను మాత్రమే జరిపిందని.. ఇంకా 1500 స్పౌజ్ బదలీలు పెండింగ్‌లో ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ఆవేదనను అర్థం చేసుకొని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా తమ సమస్య తీరాలని కోరుతున్నారు.

# మెగా ఫాంటసీ అడ్వెంచర్ విశ్వంభర..

మెగాస్టార్ చిరంజీవి గత సంక్రాంతికి వాల్తేరు వీరయ్యతో తన అభిమానులకు, ప్రేక్షకులకు ఫుల్ మీల్ ఫీస్ట్ అందించారు..మెగాస్టార్‌కు ఈ ఏడాది పండుగకు థియేట్రికల్ రిలీజ్ లేనప్పటికీ మెగాస్టార్ మాగ్నమ్ ఓపస్ మెగా 156 మేకర్స్ సినిమా టైటిల్‌ను స్పెల్‌బైండింగ్ గ్లింప్స్‌ను లాంచ్ చేయటం ద్వారా పర్ఫెక్ట్ సంక్రాంతి ప్రజెంటేషన్ అందించారు. గ్లింప్స్ మనల్ని అద్భుత ప్రపంచంలోకి తెసుకెళ్తుంది... అక్కడ ఎవరో మ్యాజికల్ బాక్స్ చేస్తారు.. అది అనుకోకుండా పడిపోయింది... ఇది బ్లాక్ హోల్ గుండా వెళ్తుంది... ఒక గ్రహశకలంలోకి క్రాష్ అవుతుంది.. అటువంటి అనేక ఆటంకలు అడ్డంకులు తర్వాత, ఆ మ్యాజికల్ బాక్స్ చివరకు భూమికి చేరుకుంటుంది.. ఇది పెద్ద హనుమాన్



విగ్రహంతో సింబాలిక్‌గా చూపించారు.. ఒక బిలం భూమిపైకి దూసుకువస్తుంది... అయినప్పటికీ మ్యాజిక్ బాక్స్‌కు ఏమీ జరగదు... చివరిగా ఈచిత్రం టైటిల్ విశ్వంభరగా రివీల్ అవుతుంది.... మెగా మాస్ బియాండ్ ది యూనివర్స్ అనేది మన ఊహలకు అందనిది, మ్యాజికల్ బాక్స్ ప్రయాణం మనం చూడబోయే గొప్ప సినిమా అనుభవంపై కొంత స్పష్టతను ఇస్తుంది.. విఎఫ్ఎక్స్ వర్క్ అత్యున్నతంగా ఉంది... మరీ ముఖ్యంగా విశ్వంభర అనే టైటిల్ చాలా ఎఫెక్టివ్‌గా అన్పిస్తుంది.. బింబిసార ఫేమ్ వశిష్ట ఈ మెగా ఫాంటసీ అడ్వెంచర్‌కు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈసినిమా ఇప్పటి వరకు మెగాస్టార్‌చిరంజీవి కాస్లీయస్ట్ చిత్రంగా నిలుస్తోంది.. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. చోటాకెనాయుడు సినిమాటోగ్రాఫర్,, సినిమా షూటింగ్ ఇనీషియల్ స్టేజ్‌లో ఉంది. 2025 సంక్రాంతికి సినిమాను విడుదలచేస్తామని మేకర్స్ అనౌన్స్‌చేశారు.

# 'పతంగ్' న్యూ పోస్టర్ విడుదల

ఇప్పటివరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి ఉంటారు. కానీ తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం పతంగ్ సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈచిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో ఇన్‌స్టాగ్రామ్ సెన్సేషన్ ప్రీతీ పగడాల , జీ సరిగమన రన్నరన్ ప్రణవ్ కౌశిక్‌తోపాటు వంశీపూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన



నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్‌పి చరణ్ ఈచిత్రంలో కీలకమైన పాత్రలో కన్పించబోతున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ జరుపుకుంటోంది.. వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈసినిమా నుంచి సంక్రాంతి పండుగ పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలుపుతూ తాజాగా మేకర్స్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు.. సంక్రాంతి పండుగలో భాగమైన పతంగ్ సెలబ్రేషన్స్‌ను తెలియజేసేలా ఉన్న ఈ పోస్టర్‌లో ఇద్దరు హీరోలు పతంగులు, ఎగరవేస్తూ పోటీపడుతున్నట్టుగా ఉంటే, హీరోయిన్ చక్కగా నవ్వుకుంటోంది.. చూడగానే ఈ పోస్టర్ ఆకర్షిస్తోంది... ఈపోస్టర్ విడుదల సందర్భంగా నిర్మాతలు మాట్లాడారు.. ముందుగా అందరికీ సంక్రాంతి శుభా కాంక్షలు తెలుపుతూ, సికింద్రాబాద్ బస్తీ నేపథ్యంలో రూపొందుతున్న సినిమా అన్నారు. యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషన్ ఇలా అన్ని ఈచిత్రంలో ఉంటాయ న్నారు.ముఖ్యంగా ఈచిత్రంలో ప్రతి సన్నివేశం ఎంతో సహజంగా ఉంటుందన్నారు.. త్వరలోనే ఈచిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు. ఈచిత్రానికి జోస్ జిమ్మి సంగీతం అందిస్తున్నారు.

# సొగసైన అందం.



టాలీవుడ్‌లో చాలా మంది కొత్త ముఖాలు ఎప్పటికపుడు పరిచయం అవుతూ, తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. అందులో ఒకరు గెహ్నా సిప్పీ.. తన సొగసైన అందంతో యువతకు కిక్కిచ్చేస్తోంది.. ఆకాష్ పూరితో చోర్ బజార్, సుడిగాలి సుధీర్‌తో 'గాలోడు' చిత్రాల్లో కన్పించింది.. ప్రస్తుతం మరిన్ని ఆసక్తికంమైన సినిమాల కోసం వెయిట్ చేస్తోంది.. ఆమె మనోహ రమైన ఫొటో షూట్‌లతో అభిమానులకు అందాల విందు వడ్డిస్తోంది.. ఇదిలా ఉండగా, ఆమె సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుందనే సంగతి తెలిసిందే.. ఆకట్టుకునేలా పలు ఫొటోషూట్‌లతో అలరిస్తోంది.. సంప్రదాయం నుంచి ఆధునీకరణ వరకు వివిధ డిజైనర్లతో ఆమె నిత్యం ఫోజులిస్తూనే ఉంది. తాజాగా ఆమె పోస్ట్‌చేసిన కొన్ని ఫొటోలు వైరల్ అయ్యాయి.. ఆయా దుస్తుల్లో ఆమె అసాధారణంగా కన్పించింది.. స్కినషోతో కుర్రకారు కంటికి నిద్రలే కుండా చేసిందనే కామెంట్లు వచ్చిపడుతున్నాయి..



'రాజా సాబ్' ఫస్ట్‌లుక్

రెబల్‌స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీకి రాజా సాబ్ అనే టైటిల్ ఖరారుచేశారు. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర , టైటిల్‌ను తాజాగా ప్రకటించారు.. మోస్ట్ అవైటెడ్ మూవీగా రెబల్ ఫ్యాన్స్,ఫిల్మ్ లవర్స్ రాజాసాబ్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈసినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటి దాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో రాజా సాబ్ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈసినిమాపై అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది.. రాజాసాబ్ ఫస్ట్‌లుక్ పోస్టర్ కలర్‌ఫుల్‌గా డిజైన్‌చేశారు. ఈపోస్టర్‌లో వింటేజ్ లుక్‌లో లుంటీ కట్టుకున్న ప్రభాస్ ఆకట్టుకున్నారు. సరదాగా, రొమాంటిక్‌గా సాగే క్యారెక్టర్ లుక్‌లో ప్రభాస్‌ను చూడటం అభిమానులతో పాటు ఫిల్మ్ లవర్స్ అందరిలో ఫ్రెష్ ఫీలింగ్ కల్గిస్తోంది.. రాజాసాబ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌లోనే ఒక కలర్‌ఫుల్ సినిమాచూడబోతున్నామనే ఇంప్రెషన్ కల్గించారు దర్శకుడు మారుతి.. ఆయన పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్‌ను కొత్తగా వెండి తెరపై ప్రజెంట్ చేయనున్నారనే నమ్మకం అందరిలో పెరుగుతోంది... డార్లింగ్ ఫ్యాన్స్ ప్రభాస్‌ను ఎలా స్క్రీన్‌పీద చూడాలనుకుంటున్నారో, డైరెక్టర్ మారుతి అలా రాజాసాబ్ మూవీని డిజైన్ చేసి పిక్చరైజ్ చేస్తున్నారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రాజాసాబ్ సినిమాను భారీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్‌గా ప్రొడ్యూస్ చేస్తోంది.. రాజా సాబ్ సినిమా తమ సంస్థలో ఒక మెమొరబుల్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది.. ఈచిత్రం పాన్‌ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసినిమాకు ఇండియన్ టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈచిత్రం రెగ్యులర్ చిత్రీకరణ దశలో ఉంది.

# కాన్సెప్ట్ వీడియోకు అనూహ్య స్పందన



మెగాస్టార్ చిరంజీవి తాజా సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర.. కాన్సె ప్ట్ వీడియోకు దాని కాన్సెప్ట్ , ఎగ్జిక్యూ షన్‌కు సోషల్‌మీడియాలో భారీ స్పందన వస్తోంది.. అనిల్‌కుమార్ ఉపాధ్యాయుల కాన్సెప్ట్ వీడియోను రూపొందించారు.. అనిల్‌కుమార్, యూవీ క్రియేషన్స్‌లో చాలా సినిమాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు.. అనిల్‌కుమార్ ప్రభాస్ సాహో , రాధేశ్యామ్ చిత్రాలకు కూడ పనిచేశారు. రాధేశ్యామ్ సినిమాలోని నీ రాతలే.,పాట కాన్సెప్ట్ డిజైన్ , పిక్చరైజే షన్‌ను అనిల్ చేశారు. త్వరలో, యువి క్రియేషన్స్ నిర్మాణంలో అఖిల్ అక్కినేని భారీపీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రాని న్నచేయబోతున్నారు.. అనిల్ కుమార్ ఈ బిగ్గెస్ట్ మూవీతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో విడుదల కానుంది. అనిల్‌కుమార్ ఇండస్ట్రీకి పెద పీట వేస్తారని తెలుస్తోంది.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.


# ప్రపంచ వ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్

యువ కథానాయకుడు తేజ సజ్జ టైటిల్ పాత్రలో నటించిన క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి చిత్రం హను-మాన్... దేశీయ, విదేశీ మార్కెట్లలో భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌కు చెందిన కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మించారు. పాన్‌ఇండియాస్థాయిలో ప్రమో షన్స్ నిర్వహించారు. సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 11న ప్రీమియర్స్ బ్లాక్‌బస్టర్ టాక్‌తో విడుదలైన ఈచిత్రం అదే జోరును కొనసాగి స్తోంది.. ఈచిన్న సినిమా స్టార్ హీరో సినిమాగా అద్భుతాలు చేస్తూ రోజు రోజుకీ భారీ వసూళ్లు రాబడుతోంది.. ఈచిత్రం నిజానికి అన్ని చోట్లా టాప్ ట్రెండింగ్‌లో ఉంటూ ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్ల గ్రాస్‌మార్క్‌కు చేరుకుది.. ఈ స్కేల్ బడ్జెట్ సినిమాకు ఇది భారీ విజయంగా చెబుతున్నారు.. హను-మాన్ సినిమా ఓవర్సీస్‌లో 3 మిలియన్ మార్క్‌ను క్రాస్ చేసి అక్కడ ట్రిపుల్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.




# సూర్య 'కంగువ' సెకండ్ లుక్ రిలీజ్

నేషనల్ అవార్డు విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం కంగువ... ఈ సినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి.. దిశా పటానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. చారిత్రక నేపథ్యంతో బ్లాక్‌బస్టర డైరెక్టర్ శివ రూపొందిస్తున్నారు.. పాన్‌వరల్డ్ మూవీగా మొత్తం పది భాషల్లో తెరకెక్కుతున్న కంగువ త్రీడీలోనూ ప్రేక్షకులముందుకు రానుంది... సంక్రాంతి పండుగ శుభాకాంక్షలతో తాజాగా కంగువ సినిమా నుంచి సెకండ్ లుక్‌ను రిలీజ్ చేశారు.. ఈ సెకండ్ లుక్ పోస్టర్‌లో సూర్య యుద్ధవీరునిగా కన్పించారు.. ట్రెండీలుక్ క్యారెక్టర్ లోనూ సర్‌ప్రైజ్ చేస్తున్నారు. విధి కాలం కంటే బలమైనది, గతం, వర్తమానం, భవిష్యత్.. కాలం ఏదైనా నలుదిక్కులా మార్మోగే పేరు ఒక్కటే. కంగువ..అంటూ సెకండ్ లుక్ సందర్భంగా మేకర్స్ క్యాప్షన్ ఇచ్చారు. సెకండ్ లుక్ ఇంట్రెస్టింగ్‌గా ఉండి కంగువ పై మరింత హైప్ క్రియేట్ చేస్తోంది... హైక్వాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్, మెస్మరైజ్ చేసే సూర్యస్క్రీన్ ప్రజెన్స్‌తో కంగువ త్వరలోనే సిల్వర్ స్క్రీన్‌పై గ్రాండ్‌గా రాబోతోంది.



# ప్రముఖుల సమక్షంలో సిధ్ బర్త్‌డే సెలబ్రేషన్

అందాల ముద్దుగుమ్మ కియారా అద్వానీ.హబ్బీ సిధ్ బర్త్‌డే వేడుక ఘనంగా జరిగింది. సిద్ధార్థ్ మల్హోత్రా మంగళవారం తన 39వ పుట్టినరోజు వేడుకను జరుపుకున్నారు.. కియారా అద్వానీ పెళ్లిచేసుకున్న తర్వాత తన మొదటి పుట్టినరోజును జరుపుకున్నారు. ఆయన తన పుట్టినరోజును ముంబైలోని తన ఇంటిలో ఘనంగా చేసుకున్నారు. కియారా ఇపుడు అర్ధరాత్రి తన కేక్ కటింగ్ వేడుకకు సంబంధించిన ఫొటోలను షేర్‌చేసి సోషల్‌మీడియాలో సిద్ధార్థ్‌కు శుభాకాంక్షలు తెలియజేసింది. ఇన్‌స్టాలో కియారా హ్యాపీ బర్త్‌డే లవ్.. అని రాసి ఉన్న వీడియో మాంటేజ్‌ను షేర్‌చేసింది. ఇది సిద్ధార్థ్ -కియారా తన పుట్టినరోజు వేడుకల సందర్భంగా కౌగిలింతలు, ఘాడమైన ముద్దుకు సంబంధించినఫొటోలు షేర్‌చేయగా అవి అంతర్జాలంలో సునామీ సృష్టించాయి.. సిధ్ రంగురంగుల టీషర్ట్‌లో కన్పించగా, కియారా బ్లాక్ కలర్ దుస్తుల్లో కన్పించింది.. ఈ వేదికపై సిద్ధార్థ్ తన బర్త్‌డే కేక్‌ను కత్తించారు.. ఒక ఫిల్మ్‌రీల్ కూడ కేక్ చుట్టూ చుట్టి, దానిపై సిద్ధార్థ్ ఫొటోల పోస్టర్లు ముద్రించి ఉన్నాయి. ఈ ఫొటోల్లో కరణ్ జోహార్, శకున్ బాత్రా, కాస్టింగ్ డైరెక్టర్ షానూ శర్మ, కాజల్ ఆనంద్ తదితర స్నేహితులు కూడ హాజరయ్యారు..



సిద్ధార్థ్, కియా ముంబై ఇంటికి సంబంధించిన ఫొటోలు కూడ చూడవచ్చు... ఇల్లు తెలుపు, లేత గోధుమరంగు, గోధుమ రంగుల్లో అలంకరించి ఉంది.. షేర్షా చిత్రం సెట్స్‌లో ప్రేమలో పడిన తర్వాత సిద్ధార్థ్-కియారా గత ఏడాది ఫిబ్రవరిలో జైసల్మేర్‌లోని సూర్యగఢ్ ప్యాలెస్‌లో రాయల్ హిందూ స్టైల్‌లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.. కెరీర్ పరంగాచూస్తే సిద్ధార్థ్ త్వరలో స్ట్రీమింగ్ కానున్న వెబ్‌సిరీస్ ఇండియన్ పోలీస్ ఫోర్స్‌తో తన డిజిటల్ రంగం ప్రవేశం చేయనున్నారు. రోహిత్‌శెట్టి తెరకెక్కించిన ఈ సిరీస్‌లో వివేక్ ఓబెరాయ్, శిల్పాశెట్టి కీలకపాత్రల్లో నటించారు.. ఓటిటి ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్‌వీడియోలో ఇది ప్రసారం అవుతుంది.. కరణ్ జోహార్ ప్రొడక్షన్‌లో యోధాలోను సిధ్ నటిస్తున్నారు. ఈచిత్రం మార్చి 15న థియేటర్లలో విడుదల కానుంది.. సాగర్ అంబ్రే, పుష్కర్ ఓజా దర్శకత్వం వహించారు, ఈచిత్రంలో సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యాన్స్ గర్వపడేలా 'కృష్ణ విజయం'

సూపర్‌స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం కృష్ణ విజయం.. అంబుజా మూవీస్ పతాకంపై మధుసూదన్ హవల్దార్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం ప్రస్తుతం సెన్సార్ పనులు జరుపుకుంటోంది... నాగబాబు, సుహాసిని,యశ్వంత్ , ఆలీ, సూర్య గీతాసింగ్ తదితరులు నటించారు.. త్వరలో విడుదల కానున్న ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.. చిత్ర యూనిట్‌తోపాటు ప్రముఖ దర్శకుడు ముప్పలనేనిశివ, సంజీవ్‌కుమార్ మేగోటి, ప్రముఖ దర్శక,నిర్మాత లయన్ సాయివెంకట్, ప్రముఖ నిర్మాతలు ఎస్‌పి శోభారాణి,జెవి మోహన్ గౌడ్, గిడుగు క్రాంతి కృష్ణ, బిజినెస్ కోఆర్డినేటర్ నారాయణ, ఆలిండియా కృష్ణ, మహేష్ సేన అధ్యక్షుడు ఖాద్ ఘోరి, పద్మాలయ శర్మ తదితరులు చిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.దీనికి ముందు కృష్ణ విజయం చిత్రాన్ని కృష్ణ, మహేష్ ఫ్యాన్స్‌కు ప్రదర్శించారు. ఈసందర్భంగా గుంటూరు కారం సాధిస్తున్న సంచలన విజయాన్ని పురస్కరించుకుని సక్సెస్ కేట్ కట్ చేశారు. కన్నడలో ప్రముఖ దర్శకుడు మధుసూదన్ దర్శకత్వంలో సూపర్‌స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం చాలా బాగుందని, ఈచిత్రం కచ్చితంగా ఘనవిజయం



సాధిస్తుందని ఆకాంక్షించారు.. సూపర్‌స్టార్ కృష్ణ ,మహేష్ ఫ్యాన్స్ అంతా గర్వపడేలా కృష్ణ విజయం చిత్రాన్ని తీర్చిదిద్దిన మధుసూదన్ అభినందనీయులని పేర్కొన్నారు. సూపర్‌స్టార్ కృష్ణను దర్శకత్వం వహించే రావటం తనకు దక్కిన అదృష్టమని చిత్ర దర్శకుడు మధుసూదన్ పేర్కొన్నారు. శ్రీలేఖ సంగీతం అందించారు. ఈచిత్రానికి అన్ని పాటలు భాస్కరభట్ల రాశారని, ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుగుతున్నాయని , త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని మధుసూదన్ తెలిపారు.

# ప్రతి విషయానికి ముడిపెట్టొద్దు !



దాంపత్య జీవితంలో ప్రతి అడుగులోనూ ఎన్నో సవాళ్లు ఎదురవుతాయి. సమస్యలూ పలకరిస్తాయి. ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించుకుంటే ముందుకు సాగితేనే ఆ సంసారం సంతోషంగా ఉంటుంది. ఇందుకోసం ఈ సూత్రాలు మీకు ఉపయోగపడతాయి.

- వేర్వేరు నేపథ్యాలు, అభిప్రాయాలూ, అభిరుచులూ ఉన్నప్పటికీ.. జీవితాన్ని సంతోషంగా గడపాలంటే ఒకరినొకరు గౌరవించుకోవాలి. ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. ఇందుకోసం ఎదుటివారు చెప్పేది పూర్తిగా వినడం, భాగస్వామిలోని సానుకూలతల్ని గమనించడం వంటివి చేయడం వల్ల ఒకే బాటలో నడవగలరు.
- సంసారంలో కీచులాటలు సహజమే. ఏ సందర్భంలో అయినా ఎదుటివారి పొరపాటు గుర్తిస్తే.. దాన్నే పదే పదే ఎత్తి చూపుతూ, ప్రతి విషయానికీ ముడిపెడుతూ నిందించకండి. ఒకసారి జరిగితే మరోసారీ అలానే జరగాలనేం లేదు. దాన్ని ఎలా సరిదిద్దుకోవచ్చో చెప్పండి. అవసరమైతే మీ సాయం అందించండి. అప్పుడే మీపై వారికి నమ్మకం ఏర్పడుతుంది. మీ బంధం బలపడుతుంది.
- మీ అనుబంధం ఎప్పుడూ అపనమ్మకాలతో, వాదులాటలతో సాగుతుంటే ఒక్కసారి ప్రశాంతంగా కూర్చుని ఆత్మపరిశీలన చేసుకోండి. మీ లోపాలను కప్పి పుచ్చుకోవడానికి ప్రయత్నించొద్దు. మిమ్మల్ని మీరు మోసం చేసుకోవద్దు. సరిదిద్దుకోవాల్సిన విషయాలను నిస్సందేహంగా మార్చుకోగలిగితేనే మీరు జీవితాంతం హాయిగా ఉండగలరు.
- భాగస్వామి మానసిక పరిస్థితిని అంచనా వేయడం నేర్చుకోండి. కోపతాపాల్నీ, ప్రేమ, ఆపాయతలను ప్రదర్శించే తీరుని అర్థం చేసుకోండి. దాన్ని బట్టి మీ ప్రతి స్పందన ఉంటే.. పొరపొచ్చాలు రాకుండా ఉంటాయి. మీ ఇద్దరి మధ్య అభద్రతకు స్థానం ఉండదు.
- ఆలుమగలు ఇరువురూ ఒకరితో ఒకరు నిజాయితీగా ఉండాలి. తమ సమస్యలను, ఆలోచనల్ని వారితో చర్చించినప్పుడే వారు మరింత దగ్గర అవ్వడానికి అవకాశం ఉంది. నమ్మకం అనే పునాదిపైనే ఇద్దరి జీవితం ఆధారపడి ఉంటుందనే విషయం గుర్తించాలి. ❑

# గోధుమ వ్యర్థాలతో చిరుతిళ్లు..




ఎలిజబెత్

ప్రపంచవ్యాప్తంగా తయారవుతోన్న ఆహారంలో మూడింట ఒక వంతు వృథాగా మారుతోంది. మరో పక్క వ్యర్థం అనుకుని పారేస్తున్న పదార్థాల్లో ఎన్నో కీలక పోషకాలూ ఉంటున్నాయి. ఈ విషయం తెలిశాకే.. బ్రూవరీ తయారీకి వాడే గోధుమ, బార్లీల నుంచి వచ్చే పిప్పితో ప్రయోగాలెన్నో చేశారు. నోరూరించే బిస్కెట్లు, బ్రెనీలు, చిక్కీలు.. ఒకటేమిటి ఎన్నో రకాల చిరుతిళ్లను తయారు చేసి కోట్ల ఆదాయం అందుకుంటున్నారు. ఆమే బెంగళూరుకి చెందిన ఎలిజబెత్ యార్క్. ఆమె ప్రయాణమిది.

'జిహ్వాకో రుచి, పుర్రెకో ఆలోచన' అన్నట్లు ఎవరి ఆసక్తికి తగ్గ రంగాల్లో వారు స్థిరపడుతుంటారు. ఎలిజబెత్ యార్క్‌కి చిన్నప్పటి నుంచీ వంట చేయడమంటే మహా ఇష్టం. అందుకే తన కెరియర్ అందులోనే సాగాలని కలలు కనేది. ఆ అభిప్రాయాన్ని ఎందరు కాదన్నా.. తను మాత్రం ఆ దిశగానే అడుగులు వేశారు. మణిపాల్ యూనివర్సిటీ నుంచి పాకశాస్త్రంలో పట్టా అందుకుంది. తర్వాత ఇంటర్న్‌షిప్ ఆ తర్వాత తన దృక్పథమే మారిపోయింది. 2018లో ఇటలీలోని 'ఫ్యూచర్ ఇన్‌స్టిట్యూట్ టోలోగ్నాల్ ఫుడ్ ఇన్నోవేషన్'లో రిసెర్చ్ ఫెలోగా చేరారు. ఈ అంశంపై పరిశోధనలు చేపట్టి మరెన్నో మెలకువలు ఒంట పట్టించుకున్నారు. ఈ క్రమంలోనే మెక్సికో, కాలిఫోర్నియాతో పాటు ప్రపంచంలోని అనేక రెస్టారంట్లలో చెఫ్‌గా పనిచేసిన అనుభవం సొంతం చేసుకున్నారు.

**కోట్ల ఆదాయం...** ఆపై ఇండియాకు తిరిగి వచ్చిన ఎలిజబెత్ బ్రూవరీ వ్యర్థాల నుంచి కుకీలు, బిస్కెట్లు, ఇతర చిరుతిళ్లను తయారు చేయాలనుకున్నారు. ఇందుకోసం 2021లో 'సేవింగ్ బ్రెయిన్స్' పేరుతో ఓ స్టార్టప్‌ని ప్రారంభించారు. బెంగళూరులోని 60కిపైగా మైక్రోబ్రూవరీ సంస్థల నుంచి రోజూ ఉత్పత్తి అయ్యే 12000 కేజీల గోధుమలూ, బార్లీ పిప్పిని సేకరిస్తున్నారు. సాధారణంగా బీర్ తయారీలో బార్లీ, గోధుమలను వినియోగిస్తుంటారు. వీటి వ్యర్థాలను పశువులకు మేతగా వేస్తుంటారు. పోషకాలు పుష్కలంగా ఉండే వీటితోనే చిరుతిళ్లు తయారీ చేయాలనుకున్నా. ఇందుకోసం ఎన్నో పరిశోధనలూ, ప్రయోగాలూ చేశా. వంటల్లో ఎంత అనుభవం ఉన్నా.. కొత్త రకాన్ని ప్రయత్నించేటప్పుడు చాలా ఓపిక ఉండాలి. రుచీ, నాణ్యత, నిల్వ వంటి వాటికి ఎటువంటి ఢోకా లేదనుకున్నాక ముందడుగు వేశా. వీటి నుంచి చపాతీ పిండి, కుకీలు, బిస్కెట్లు, చిక్కీ, గ్రనోలా, లడ్డూల వంటి రకాలెన్నింటినో అప్‌సైకిల్ విధానంలో తయారు చేసి అందించడం ప్రారంభించా' అని గుర్తు చేసుకుంటారు ఎలిజబెత్, వీటిని దేశవిదేశాలకు ఎగుమతి చేస్తూ కోట్ల రూపాయల ఆదాయాన్నీ అందుకుంటున్నారు. ❑

చేయడానికని కాలిఫోర్నియాలో అడుగుపెట్టారు. ఆసమయంలోనే బ్రెడ్ స్పెషలిస్ట్ విలియం రూబెల్‌తో కలిసి పనిచేస్తుంది. ఆ సమయంలో పూర్వం బ్రూవర్లు, రొట్టెల తయారీ తర్వాత మిలిగిపోయిన ధాన్యం పిప్పిని బేకర్లకు ఇచ్చేవారనీ, వారు వాటితో రుచికరమైన పదార్థాలెన్నో తయారు చేసేవారనీ తెలుసుకున్నారామె. వీటిల్లో పోషకాలు నిండుగా ఉంటాయనీ అర్థం చేసుకున్నారు. ప్రపంచంలో చాలా ఆహారం వ్యర్థంగా మారుతున్న వైనాన్ని గుర్తు చేసుకున్నారు.



# లక్ష్మిలా మెరిసిపోదాం !

పండుగల, వేడుకలల్లో అమ్మాయిలు ఒక్కొక్కరూ పదహారణాల తెలుగింటి అమ్మాయిలా ముస్తాబై లక్ష్మిని తలపిస్తారంటే అతిశయోక్తి కాదు. అయితే ఇలా మెరిసిపోవాలంటే సౌందర్య పరంగా, డ్రెస్సింగ్ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు.

**ప్రకాశవంతమైన..** అందాన్ని ద్విగుణీకృతం చేసుకోవాలంటే ముందు ముఖ సౌందర్యంపై దృష్టి పెట్టాలి. ఇందుకోసం ఈ సింపుల్ చిట్కా మేలు చేస్తుంది.

**చెంచా నారింజ తొక్కల పొడిలో..** రెండు చెంచాల కాచి చల్లార్చిన పాలు పోసి బాగా కలపాలి. ఒకవేళ మొటిమల సమస్య బాధిస్తుంటే ఈ ప్యాక్‌లో పాలకు బదులుగా రోజ్‌వాటర్ ఉపయోగించచ్చు. ఈ రెండింటినీ మిక్స్ చేసి మెడ, ముఖంపై ప్యాక్‌లా వేసుకోవాలి. తర్వాత 15 నుంచి 20 నిమిషాలు ఆరనిచ్చి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఈ ప్యాక్ వల్ల చర్మం మీద ఉండే నల్లమచ్చలు, మృత కణాలు.. తొలగిపోయి ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.





**ఎత్తుకు తగ్గట్లు డ్రెస్సింగ్..** ఇక డ్రెస్సింగ్ విషయానికొస్తే పొడవుగా ఉన్న వారు కింది భాగంలో కనీసం 5 అంగుళాల బోర్డర్ ఉన్న డిజైనర్ చీర, లంగావోణీని ఎంపిక చేసుకోవాలి. నిలువు చారల జోలికి అస్సలు పోకూడదు. అవి మరింత సన్నగా, పొడవుగా కనిపించేలా చేస్తాయి. తద్వారా లుక్ దెబ్బతింటుంది. అదే కాస్త తక్కువ ఎత్తున్న వారు హెవీ ప్రింట్స్, బోర్డర్స్ ఉన్నవాటి జోలికి అస్సలు పోకూడదు. వీటి వల్ల ఎత్తు మరింత తక్కువ ఉన్నట్లుగా, బొద్దుగా కనిపించే అవకాశం ఉంటుంది. అలాగే బోర్డర్ ఎంత సన్నగా తీసుకుంటే అంత ఎత్తుగా కనిపించే వీలు ఉంటుంది. నిలువు గీతలు ఉన్న డిజైన్స్ తక్కువ ఎత్తుఉన్నవారికి చక్కటి ఎంపిక. బ్లౌజ్ కూడా సింపుల్‌గా కుట్టించుకుంటే లుక్ సింప్లీ సూపర్బ్ అనిపించేలా ఉంటుంది.

**మేకప్‌తో కళగా...**

- పండక్కి, వేడుకలకు కళగా మెరిసిపోవాలంటే మేకప్‌దీ ప్రధాన పాత్రే! ఈ క్రమంలో ముందుగా ముఖం, మెడ, వీపు.. ఇలా మేకప్ వేసుకునే చోట కొద్దిగా మాయిశ్చరైజర్ అప్లై చేసుకోవాలి. అది చర్మంలోకి ఇంకిన తర్వాత చర్మం రంగుకు సరిపడే ఫౌండేషన్ తీసుకుని అప్లై చేసుకోవాలి.
- ఆపై చర్మరంగుకు మ్యాచయ్యే కాంపాక్ట్ పౌడర్ రాసుకోవాలి.
- డ్రెస్‌కు మ్యాచయ్యే విధంగా ఐ-షాడో వేసుకోవాలి. ఒకవేళ ఏ కలర్ వేసుకోవాలో తెలియకపోతే బేబీ పింక్, మెజెంటా, ఆరెంజ్ పీచ్.. వంటివి దాదాపు అన్ని రంగుల దుస్తుల మీదకు నప్పుతాయి.
- తర్వాత ఐ-లైనర్, కాటుక, కనురెప్పలకు మస్కారా అప్లై చేసుకొని కళ్లను తీర్చిదిద్దుకోవాలి.
- ఇక ఆఖరుగా చర్మ ఛాయకు సూటయ్యే రంగు లిప్‌స్టిక్ వేసుకుంటే మేకప్ పూర్తవుతుంది. ఈ మేకప్ లుక్ సింపుల్‌గా కనిపిస్తూనే మిమ్మల్ని మెరిపిస్తుంది.

**ఆభరణాలు ఇలా ! ...** డ్రెస్సింగ్‌కు తగినట్లుగా యాక్సెసరీస్ ఎంపిక చేసుకోవడమూ ముఖ్యమే! దుస్తులు హెవీగా ఉంటే ఆభరణాలు సింపుల్‌గా ఉండేలా, అదే దుస్తులు సింపుల్‌గా ఎంచుకున్న వారు ఆభరణాలు కాస్త హెవీగా ఉండేలా ఎంచుకుంటే లుక్ ఇనుమడిస్తుంది. డ్రెస్ ట్రెడిషనల్‌గా ఉన్నా.. వాటిపై మ్యాచయ్యేలా ప్రస్తుతం విభిన్న రకాల ఆర్టిఫీషియల్ ఆభరణాలు మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఎంచుకుంటే ట్రెడిషనల్‌కే కాస్త మోడ్రన్ టచ్ ఇచ్చినట్లూ అవుతుంది. ❑

# తక్కువ సమయంలో..



పూజలు, వేడుకలలో అందంగా కనిపించాలి. అదీ తక్కువ సమయంలో! ఎలాగని ఆలోచిస్తున్నారా? ఇదిగో.. ఇలా!

- మాయిశ్చరైజర్ రాసి, ఫౌండేషన్ లేదా బిబి క్రీమ్ రాయడానికి సమయం పడుతుంది కదా! బదులుగా ఈ రెంటినీ కలిపి రాసేయండి. ముఖం డల్‌గా అనిపిస్తోంటే లిక్విడ్ హైలైటర్‌నీ కొన్ని చుక్కలు కలపొచ్చు. దాంతో ముఖం మెరుస్తుంది.
- మచ్చలు, కళ్ల కింద నలుపు ఉన్నాయనిపిస్తే కన్సీలర్ వాడండి.
- చలికాలమే కాబట్టి, పౌడర్ మేకప్ పెద్దగా అవసరం ఉండదు. మరీ జిడ్డుగా అనిపిస్తోంటే గడ్డం, నుదురు, బుగ్గలకు కాంపాక్ట్ లేదా పౌడర్ మేకప్‌ను పైపైన అద్దితే సరిపోతుంది.
- అందమైన కళ్లు మరింత అందంగా కనిపించాలంటే కాటుక తప్పనిసరి. కాజల్ పెన్సిల్ వాటర్‌ప్రూఫ్‌ది ఎంచుకొని కళ్లంతటా మరీ మందంగా కాకుండా పెడితే చాలు. ఇక తీరైన కను బొమ్మలకు ఐబ్రో తప్పని సరి. దీన్నే ఐలైనర్‌గానూ వాడేయండి. షేప్ రాలేదన్న కంగారు ఉండదు. కనుర్బొలకు తేలిగ్గా శుభ్రం చేయగల, వాటర్ ప్రూఫ్ మస్కారా వేస్తే లుక్ మారిపోతుంది.
- నచ్చిన రంగు లిప్‌స్టిక్ లేదా లిప్‌గ్లాస్ వేసుకోండి. దీన్నే వేలిపై రాసి, బుగ్గలు, కనురెప్పలపై అద్దితే సరి. బ్లష్, ఐమేకప్ కూడా పూర్తయిపోతాయి. ❑

# ఇవి తల స్నానానికే కాదు..

ఒకప్పుడు తలస్నానం చేయడానికి కుంకుడు కాయలనే ఉపయోగించేవారు. అయితే మార్కెట్లోకి షాంపూలు అందుబాటులోకి వచ్చాక వాటి వాడకం బాగా తగ్గిపోయింది. అయితే కేవలం జుట్టును శుభ్రపరచుకోవడానికే కాకుండా ఇంట్లో ఇతరత్రా పనులకు కూడా కుంకుడు కాయల్ని ఉపయోగించవచ్చు. అదెలాగో తెలుసుకుందాం. రండి. .



**లిక్విడ్ సోప్‌గా...** కప్పు నీటిలో రెండు కుంకుడు కాయలు వేసి అరగంట పాటు మరగబెట్టాలి. ఆ తర్వాత పూర్తిగా చల్లారనిచ్చి వడకట్టుకోవాలి. దీనికి మీకు నచ్చిన ఫ్లేవర్ అరోమా ఆయిల్‌ని కొన్ని చుక్కలు వేసి కలుపుకోవాలి. అనంతరం శుభ్రంగా కడిగి పొడిగా ఆరబెట్టుకున్న బాటిల్‌లో ఈ మిశ్రమాన్ని పోసి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. దీన్ని స్నానం చేసేటప్పుడు సబ్బుకి బదులుగా ఉపయోగించవచ్చు.

**గ్లాస్ క్లీనర్‌గా..** కిటికీల అద్దాలను తుడవడానికి సాధారణంగా మార్కెట్లో దొరికే క్లీనింగ్ లిక్విడ్‌లను ఉపయోగిస్తాం. అయితే వీటికి బదులుగా కుంకుడు కాయలను ఉపయోగించి కూడా ఇంట్లోనే గ్లాస్‌క్లీనర్‌ను తయారు చేసుకోవచ్చు. దీని కోసం కుంకుడు కాయలతో తయారుచేసుకున్న లిక్విడ్ సోప్ ఒక టేబుల్ స్పూన్, రెండు టేబుల్ స్పూన్ల వైట్ వెనిగర్, అరకప్పు నీటిని తీసుకొని బాగా కలుపుకోవాలి. దీన్ని ఒక స్ప్రే బాటిల్‌లో పోసి బాగా షేక్ చేయాలి. అనంతరం దీన్ని కిటికీ అద్దంపై స్ప్రే చేసి మెత్తటి వస్త్రంతో తుడిచేయాలి. ఇలా చేస్తే కిటికీ అద్దాలపై పేరుకున్న దుమ్ము తొలగిపోయి అవి కొత్త వాటిలా మెరుస్తాయి. ❑

# బ్రెడ్ దహివడ



దహివడ.. పెరుగుతో చేసే ఈ టేస్టీ రెసిపి అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. దీనిని ఇంట్లోనే ఎలా టేస్టీగా చేసుకోవాలో తెలుసుకుదాం.

**కావలసిన పదార్థాలు :**
- బ్రెడ్ స్లైసెస్
- 3/4 కప్పు నీళ్లు
- కొత్తిమీర చట్నీ
- తరిగిన పచ్చిమిరపకాయలు
- చింతపండు చట్నీ
- 1 టీ స్పూన్ పంచదార
- వేయుంచుకున్న జీలకర్రపొడి 1 టీ స్పూన్
- కారం
- ఉప్పు
- 1/2 అమ్చుర్ పౌడర్
- ఎండు ద్రాక్ష
- మజ్జిగ
- కొత్తిమీర
- 2 ఉడికించిన బంగాళా దుంపలు
- నల్ల ఉప్పు

**తయారు చేయు విధానం :** బ్రెడ్ స్లైసెస్‌ని తీసుకుని అంచులను కట్‌చేసి పక్కన పెట్టుకోండి. ఒక గిన్నె తీసుకోని దానిలో బంగాళ దుంపలను మాష్ (మెదిపి) చేయండి. పచ్చిమిరప కాయలు, అమ్చూర్ పౌడర్, ఎండుద్రాక్ష, వేయుంచుకున్న జీలకర్ర పొడి మరియు ఉప్పువేసి అన్నిటికి బాగా కలిపి ఒక పక్కన ఉంచుకోండి. పెరుగులో పంచదారను బాగా కలపి పెట్టుకోండి. బ్రెడ్ స్లైసెస్‌ని మజ్జిగలో కొంచెం తడిపి పెట్టుకొని అంతకముందు చేసుకున్న మసాలాను ఉండలుగా చేసి బ్రెడ్ మీద పెట్టి బాల్ లారా రోల్ చేసుకోండి. ఫ్రై చేసుకునే ఆన్ని వాడండి అందులో కొంచెం నెయ్యిని వేసుకోండి. నెయ్యి వేడెక్కిన తరువాత దానిలో బంగాళా దుంపలు ఫిల్లింగ్ కనిపించే వైపుగా బ్రెడ్ వడని వేసుకోండి. దీనిని మెల్లిగా వేయించడం ఎంతో ముఖ్యమైనది ఇది పిల్లింగ్‌ని బయటకు రానివ్వొద్దు. రెండు వైపులా మీడియం మంటపై వేయించండి. బ్రెడ్ వడలను ప్లేట్‌లోకి తీసుకోని దానిపై తీయటిపెరుగు, ఇంతపండు చట్నీ కొత్తిమీర చట్నీ, వేయించిన జీలకర్ర పొడి, కారం వేసుకున్న తరువాత మళ్లి కొద్దిగా పెరుగు, నల్లఉప్పు, కొత్తివీర వేసి బాగా సర్వ్ చేయండి. ❑

**చెలి చిట్కా**

పంచ దార పాకం పట్టాక అయిదారు చుక్కల నిమ్మరసం కలపండి .

# జయగురుదత్త..

అత్రి, అనసూయలు ఋషి దంపతులు. రూక్ష పర్వతం మీద తపస్సు చేసే వారు. అత్రి ఇంద్రియాలను, మనస్సును నిగ్రహించి తపస్సు చేశాడు. త్రిమూర్తులు ప్రత్యక్షమై వారి కళలతో కుమారుడు పుట్టునట్లు అత్రికి వరమిచ్చారు. అలా జన్మించినవాడే దత్తాత్రేయుడు. ఇప్పటి నేపాల్ ప్రాంతంలోని చిత్రకూటం వద్ద 'అనసూయా పహాడ్' అని ఉంది. అత్రి పుత్రునిగా దత్తాత్రేయుడు జన్మించినదానికి గుర్తుగా యిప్పటికీ అక్కడ ఒక దత్త చెందిన మందిరముంది. దత్తాత్రేయుడు 'వాతరశన' అను ఋషి సాంప్రదాయానికి చెందినవాడని, మౌనప్రియుడని, పరిశుద్ధ హృదయుడని భాగవతం చెబుతుంది. దత్తాత్రేయుడు ఎక్కువగా కావేరీ లోయలలో తిరుగుతూ, సహ్యాద్రి పర్వతంలో ఆశ్రమాన్ని నెలకొల్పి అక్కడ యోగ నిష్ఠలో నిమగ్నులయ్యారని మార్కాండేయ పురాణం చెబుతుంది. గోరక్ష నాథునికి 'అవధూతగీత', 'శ్రీగురుగీత'అను దత్తాత్రేయుడే స్వయంగా బోధించినట్టు స్వామి సమర్ధ రామదాసు తన 'దాస బోధ'లో వ్రాశారు. ప్రహ్లాదునికి దత్తాత్రేయుడు యోగమును ఉపదేశించారు. కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయున్ని భక్తితో కొలిచాడు. 'నేనుస్త్రీలోలుడను, నన్నేల కొలుస్తావు' అని దత్తాత్రేయుడు అడిగాడు, అంతేకాక తన శరీరంనుంచి ఒక అగ్ని జ్వాలను పంపి కార్తవీర్యార్జునుని బాహువులు కాలిపోయేట్టు చేశాడు. అయినా కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయుని వీడక భక్తితో సేవించాడు. ఆ భక్తికి మెచ్చి వెయ్యి చేతులను వరంగా అతనికి ఇచ్చాడు దత్తాత్రేయుడు. పరశురామునికి, మదాలస కుమారుడైన అలర్కునికి కూడా జ్ఞాన బోధ చేశాడు దత్తాత్రేయుడు. దత్తాత్రేయుని లీలలు ఎన్నెనో! యదు మహారాజుకు దిగంబరుడై దర్శనమిచ్చి జ్ఞానాన్ని బోధించాడు. భక్తుల భక్తిని పరీక్షించటానికి వారి ఎదుట సరస్సులో మునిగి, తర్వాత ఒక వనితను తోడ్కొని మద్యం సేవిస్తూ బయటికి వచ్చాడు. మరొక్కసారి బ్రహ్మణులు రాగా తనపై ఉన్న స్త్రీని ముద్దాడుతూ మద్య, మాంసి, సంగీతాలతో ప్రొద్దుపుచ్చాడు దత్తాత్రేయుడు. ఆయన పతితుడని వారు వెళ్ళి పోయారు. చెదరని భక్తి శ్రద్ధలున్నవారికి అపారకృపను పంచాడు దత్తాత్రేయుడు.

- రాచమడుగు శ్రీనివాసులు



ఆధ్యాత్మికం

# ఉపయోగపడే బహుమతులు..

కొత్త సంవత్సరంలో ఆత్మీయులకీ, అయిన వారికీ బహుమతులు ఇస్తుంటాం కదా! ఏదో ఒకటి ఇవ్వడం కాకుండా.. అవతలివారికి ఉపయోపడేవి ఇస్తే బాగుంటుంది. అందుకే.. వీటిని ఓసారి చూసేయండి.

**మసాజ్ గన్ :** ఇల్లు, ఆఫీస్ పని. పిల్లలతో తరచూ అలసిపోతుంటాం. ఆపై ఒళ్లు నొప్పులు, ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించే పరికరమే మసాజ్‌గన్. ఇది వైబ్రేషన్స్ సాయంతో శరీరంలో రక్తప్రసరణను పెంచుతుంది. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే దీనిని సూచించిన మేరకు మాత్రమే ఉపయోగించాలి. అమ్మ, అమ్మమ్మల్లాంటి వారికి మంచి బహుమతి.



**ఎయిర్ ప్యూరిఫయర్ :** వైరస్‌లు, కాలుష్యం దాడిచేస్తుంటే ఎప్పుడు ఏ అనారోగ్యం వస్తుందో తెలియదు. మీరు బహుమతి ఇవ్వాలనుకుంటున్న వ్యక్తికి ఆరోగ్య స్పృహ ఎక్కువగా ఉంటే ఎయిర్ ప్యూరిఫయర్‌ని ఎంచుకోండి. ఇవి అలర్జీలకు కారణమయ్యే సూక్ష్మక్రిములని, గాల్లోని ఇతర కాలుష్య కారకాలనీ వడకట్టేస్తాయి. ఈ ఏడాది ఎక్కువమంది ఆసక్తి చూపించిన వాటిల్లోవివే ఎక్కువ అట.

**మినీ ఎలక్ట్రిక్ కుక్కర్ :** మీ స్నేహితురాలు ఉద్యోగిని. సమయం సరిపోక ఇబ్బంది పడుతోంది. అలాంటి అమ్మాయికి సరిగ్గా సరిపడే కానుక ఈ బుజ్జి కుక్కర్. దీన్లో అన్నంతోపాటు నూడుల్స్, పాస్తా ఉడికించుకోవచ్చు. బిర్యానీ కూడా వండేసుకోవచ్చు. ఇందుకు వీలుగా స్టీల్‌గ్రిల్, బౌల్, స్టీమ్‌పాట్ వంటివి ఉంటాయి. వండుకొనే సమయాన్నే కాదు, శ్రమనూ తగ్గిస్తుంది.



**ఫిట్‌నెస్ ట్రాకర్ :** కొత్త ఏడాదిలో మనం చేసుకొనే తీర్మానాల్లో ముందుండేది బరువు తగ్గడమేగా. మీ స్నేహితురాళ్లలో ఎవరైనా ఫిట్‌నెస్ అభిమానులుంటే వాళ్లకోసం ఈ మెటల్ చెయిన్ ఫిట్‌నెస్ ట్రాకర్‌ని బహుమతిగా ఇవ్వండి ఇది వ్యాయామ వివరాలు అందివ్వడంతోపాటు స్టైలిష్ లుక్‌నీ ఇస్తుంది.



**మగ్ :** వేడివేడిగా తాగితేనే కాఫీ రుచి తెలుస్తుంది అనుకొనే కాఫీ ప్రియుల సంఖ్య తక్కువేం కాదు. అలాంటి కాఫీ లవర్స్ మీ ఆత్మీయుల జాబితాలో ఉన్నారా? అయితే వారికి ఉపయోగపడే పరికరమే ఈ టెంపరేచర్ మగ్. యాప్ సాయంతో పనిచేసే ఈ పరికరం ఛార్జింగ్‌తో పనిచేస్తుంది కాఫీ వేడెక్కాక దానంతట అదే ఆఫ్ అవుతుంది. దీని శుభ్రతా సులభమే. ❑



# బంగ్లా క్రికెటర్‌పై ఐసిసి వేటు

**ధాకా:** బంగ్లాదేశ్ క్రికెటర్ నాసిర్ హొసేన్‌కు అంతర్జాతీయ క్రికెట్‌మండలి షాకిచ్చింది. రెండేళ్లపాటుక్రికెట్ ఆడకుండా ఆతడిపై వేటువేసింది. ఐసిసి అవినీతి నిరోధక నియమావళిని ఉల్లంఘించాడని ఈ నిర్ణయంప్రకటించింది. అబుదాబి టి10 లీగ్‌లో 2020-21 సీజన్‌కు గాను పూణె డెవిల్స్‌కు ఆడిననాసిర్ హుసేన్ మరో ఏడుగురితోకలిసి మ్యాచ్‌ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచానచయి. ఈ నేపథ్యంలో ఐసిసి అవినీతినిరోధక విభాగం



సెప్టెంబరు 203లో అభియోగాలు నమోదు చేసింది. విచారణలో నాసిర్ తప్పుచేసినట్లు తేలింది.
ఖరీదైన ఐఫోన్12ను బహుమతిగా పొందడంతోసహా ఫిక్సింగ్‌కు సంబంధించి ఆఫోన్‌లో బుకీలతో మాట్లాడటం ఈ విషయాలపై ఐసిసి అవినీతినిరోధక విభాగంతో మాట్లాడకపోవడం విచారణలో సహకరించకపోవడం ఆతడిపై వేటుకు కారణంఅయింది. మళ్లీ 2025 ఏప్రిల్ ఏడో తేదీ తర్వాతనే నాసిర్ హుసేన్ అంతర్జాతీయ క్రికెట్ ఆడే అవకాశం ఉంటుంది. ఇక స్పిన్ ఆల్‌రౌండర్ అయిననాసిర్ హుసేన్ బంగ్లాదేశ్ తరపున 19 టెస్టులు, 65 వన్డేలు, 31 టి20లు ఆడాడు. చివరిసారిగా ఈ 32 ఏళ్ల ఆల్‌రౌండర్ 2018లో బంగ్లాజట్టుకు ప్రాతినిథ్యం వహించాడు.

# ఆస్ట్రేలియా ఓపెన్‌లో సుమిత్‌నగాల్ సంచలనం!

ఆట



**సిడ్నీ:** ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారత్‌ప్లేయర్ సుమిత్ నగాల్ సంచలనం నమోదు చేసాడు. మెన్స్ సింగిల్స్‌లో కజికిస్థాన్‌కు చెందిన దిగనగజ ఆటగాడు అలెగ్జాండర్ జబ్లిక్‌ను ఓడించాడు. 6-4, 6-2, 7-6తో వరుస సెట్లలో గెలిచి చరిత్ర సృష్టించాడు. 1989 తర్వాత ఆసీస్ ఓపెన్‌లో ఓ సెడెడ్ ప్లేయర్‌ను భారత ఆటగాడు ఓడించడం ఇదే తొలిసారి. అంతకుముదు ఈ ఘనత రమేష్ కృష్ణన్ సాధించాడు. 1989లో అప్పటి ప్రపంచనంబర్‌వన్ మ్యాట్స్ విలాండర్‌ను రెండోరౌండ్‌లో ఓడించడం విశేషం. అయితేసుమిత్ నగాల్ ర్యాంక్ 139 కాగా అలెగ్జాండర్ జబ్లిక్ ర్యాంక్ 27 కావడం గమనార్హం. జబ్లిక్‌ను ఓడించిన రెండో రౌండ్‌లో దూసుకెళ్లిన సుమిత్ తర్వాత మెకెంజీ మెక్‌డొనాల్డ్, షాంగ్‌జున్‌చెంగ్‌లతో తలపడతాడు.
అస్ట్రేలియా ఓపెన్‌లో సుమిత్ నగాల్‌చివరిగా 2021 సీజన్‌లో మెయిన్‌డ్రా ఆడాడు. కానీ తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టాడు. ఇక 2019, 2020లో యుఎస్ ఓపెన్ మెయిన్‌డ్రాలోను సుమిత్ పోరాడాడు. 2020 సీజన్‌లో ఆతడు రెండోరౌండ్‌వరకూ చేరుకున్నాడు. అయితే ఆస్ట్రేలియా ఓపెన్‌లో మెన్స్ సింగిల్స్‌లో భారత క్రీడాకారులు మంచి ప్రదర్శన మూడో రౌండ్‌కు చేరుకోడం మాత్రమే.
రమేష్‌కృష్ణన్ గతంలో ఐదుసార్లు మూడో రౌండ్‌కు చేరుకున్నాడు. 1983, 1984 సీజన్లతోపాటు 1987నుంచి వరుసగా మూడుసార్లు మూడో రౌండ్‌కు చేరుకోవడం విశేషం. ఇండియన్ ప్లేయర్లు లియాండర్‌పేస్, విజయ్‌అమృత్‌రాజ్ ఆసీస్ ఓపెన్‌లో రెండోరౌండ్‌కే పరిమితం అయ్యారు.

## మళ్లీ టీమిండియాలో రీ ఎంట్రీ అవుతా!
-అజింక్యా రహానె

**న్యూఢిల్లీ:** టీమిండియా సీనియర్ బానయటర్ అజింక్య రహానె ప్రస్తుతం చిక్కుల్లో ఉన్నాడు. 202-21 సీజన్‌లో ఆసీస్ గడ్డపై భారత్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ టెస్ట్ సిరీస్ విజయం సాధించింది. ఈ సిరీస్‌కు రహానె కెప్టెన్‌గా ఉన్నాడు. చాలా మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్‌లో టీమిండియాను ఆదుకున్న ఆతడు కొత్తకుర్రాళ్ల రాకతో టెస్టుజట్టురేసులో వెనకబడిపోయాడు. చివరిగా 2023లో రెండు టెస్టుల సిరీస్‌కోసం వెస్టిండీస్‌కువెళ్లాడు. ఆ సిరీస్‌లో విఫలం కావడంతో అప్పటినుంచి పక్కనపెట్టాడు. త్వరలో ఇంగ్లండ్‌తో జరగబోయే టెస్టు సిరీస్‌కూ ఎంపికచేయలేదు. తిరిగిభారత జట్టులో చోటు సంపాదించాలనే లక్ష్యంతో రహానె ప్రస్తుతం రంజీట్రోఫీలో ఆడుతున్నాడు. ముంబయికి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న రహానె ఆంధ్రపై విజయం తర్వాత మాట్లాడాడు. ముంబయి తరపున మెరుగైన ప్రదర్శన చేయడంపై దృష్టిపెట్టా. మేం ఈసీజన్‌ను గొప్పగా ప్రారంభించాం. ట్రోఫీని గెలవాలంటే టోర్నీ ఆసాంతం నిలకడగా ఆడాలి. అది సవాలుతోకూడుకున్నది. ఒక్కోమ్యాచ్‌పై దృష్టిపెట్టి ముందుకు సాగుతున్నామని అన్నాడు. రంజీట్రోఫీ గెలవడంతోపాటు 100 టెస్టుమ్యాచ్‌లు ఆడటం నా లక్ష్యం అన్నాడు. అజింక్య ఇప్పటివరకూ భారత్ తరపున 85 టెస్టులు ఆడి, 5077 పరుగులుచేసాడు. ఇందులో 12 సెంచరీలు 26 అర్ధసెంచరీలున్నాయి. 102 క్యాచ్‌లు కూడా పట్టాడు.



## విరుష్క జోడీకి అయోధ్య ఆహ్వానం

**ముంబయి:** టీమిండియా రన్‌మెషిన్ విరాట్‌కోహ్లీ ఆతని సతీమణి బాలివుడ్ నటీ అనుష్కశర్మలు అయోధ్యరాముని ఆహ్వానం అందుకున్నారు. 22వ తేదీ జరిగే అయోధ్య రామమందరి ప్రారంభోత్సవానికి హాజరుకావాలని శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టుసభ్యులు విరుష్కదంపతులను ఆహ్వానించారు. ఇందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఈఆహ్వానపత్రిక అందుకోవడంకోసం కోహ్లీ ఆఫ్ఘన్‌తో ఆడే రెండో టి20 ముగిసిన అనంతరం ముంబయికి వచ్చాడుఏ. సతీమణితోకలిసి స్వీకరించిన అనంతరం మళ్లీ చివరి టి20 జరిగే బెంగళూరుకు చేరుకున్నాడు. క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్‌తోపాటు మహేంద్రసింగ్‌ధోనీ, హర్భజన్‌సింగ్,గౌతమ్ గంభీర్‌లకు కూడా అయోధ్యరాముని ఆహ్వానాలు అందాయి. అలాగే బాలివుడ్, టాలివుడ్‌కు చెందిన పలువురు అగ్రహీరోలకు కూడా ఈ ఆహ్వానాలు అందాయి. చిరంజీవి, ఆయన తనయుడు రామ్‌చరణ్, ప్రభాస్, మోహన్‌బాబు, అక్కినేని నాగార్జునలు కూడా ఈ ఆహ్వానాలు అందుకున్నారు.



## శివమ్‌దూబే, జైస్వాల్‌కు బిసిసిఐ బంపరాఫర్

**న్యూఢిల్లీ:** ఆఫ్ఘన్ సిరీస్‌లో చెలరేగిన యశస్విజైస్వాల్, శివమ్‌దూబేకు బిసిసిఐ గుడ్‌న్యూస్ చెపుతోంది. వారిద్దరిపేర్లను సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో చేర్చాలని బిసిసిఐ నిర్ణయించింది. 2023-24 సీజన్‌కోసం 26 మంది ఆటగాళ్లకు గత ఏడాది మార్చిలో బిసిసిఐ కాంట్రాక్టు ఇచినచంది. తాజాగా ఈజాబితాలోజైస్వాల్, దూబెల పేర్లను చేర్చాలని బిసిసిఐ యోచనచేస్తోంది. ఆఫ్ఘన్ సిరీస్‌లో ఈ ఇద్దరు యువప్లేయర్లు సత్తాచూపుతున్నారు. తొలిమానయచ్‌లో అనారోగ్యంతో జట్టుకు దూరం అయిన జైస్వాల్ రెండో టి20లో మెరుపుప్రదర్శనచేసాడు. 34 బంతుల్లో 68 పరుగులుసాధించి టీమిండియా విజయంలో కీలకం అయ్యాడు. ముందునుంచే దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టాడు. ఐదుఫోర్లు, ఆరుసిక్సర్లతో సత్తాచూపాడు. టి20 ప్రపంచకప్‌లో రోహిత్‌కు జతగా జైస్వాల్‌ను పంపించేయోచనలో ఉన్నారు. రైట్‌లెఫ్ట్ హ్యాండర్స్ జోడీని ఓపెనింగ్ భాగస్వామ్యానికి ప్రాధాన్యత ఇస్తామని ద్రవిడ్‌అన్న సంగతి తెలిసిందే. గత ఏడాదే యశస్వి అరంగేట్రంచేసాడు. నాలుగు టెస్టులు 16 టి20లు ఆడాడు. మరోవైపు శివమ్‌దూబె సంచలనం చేస్తున్నాడు. తొలిమ్యాచ్‌లో 40 బంతుల్లో 60 పరుగులుచేసాడు. రెండు ఓవర్లు బౌలింగ్‌చేసి ఒక వికెట్‌తీసాడు. ఇండోర్ వేదికగాజరిగిన రెండో టి20లోనూ అర్ధశతకంతో చెలరేగాడు. 32 బంతుల్లో 63 పరుగులుచేసాడు. మూడుఓవర్లువేసి 36 పరుగులిచ్చి ఒక వికెట్‌తీసాడు. రెండుమ్యాచ్‌ల్లోనూ దూబె నాటౌట్‌గా నిలిచాడు. హార్దిక్‌కు ప్రత్యామ్నాయంగా జూన్‌లో జరిగే టి20ప్రపంచకప్‌కు బ్యాకప్‌గా దూబెపేరును పరిశీలిస్తున్నారు.

## సెలక్టర్ పోస్టుకోసం బిసిసిఐ నోటిఫికేషన్



**న్యూఢిల్లీ:** పురుషుల సీనియర్ జాతీయ సెలక్షన్ కమిటీలో ఒక సెలక్టర్‌పోస్టుకోసం బిసిసిఐ దరఖాస్తులు కోరింది. గత ఏడాది జులైలో చేతన్‌శర్మ స్థానంలో అజిత్ అగార్కర్ సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుత సెలక్షన్‌ప్యానెల్‌లో సలీల్ అంకోలా వెస్ట్‌నుంచి శివసుందర్‌దాస్ ఈస్ట్‌నుంచి శ్రీదరన్‌శరత్ దక్షిణాదికి, సుబ్రతో దెనర్జీ సెంట్రల్‌జోన్లనుంచి ప్రాతినిద్యం వహిస్తున్నారు. అజిత్ అగార్కర్‌కూడా వెస్ట్‌జోన్‌నుంచే సభ్యుడిగా ఉన్నాడు. ఒకజోన్‌నుంచి ఒక్క సెలోక్టర్‌మాత్రమే ఉండాలనే నిబంధన బిసిసిఐ రాజానయంగంలో ఉంది. దీంతో సలీల్ అంకోలాను తప్పించి ప్రస్తుతం ప్రాతినిధనయంలేనినార్త్‌జోన్‌నుంచి ఒకరిని తీసుకోవాలని బిసిసిఐ భావిస్తోంది. ఈనెల 26వ తేదీ సాయంత్రం ఆరుగంటల్లోపు దరఖాస్తులు చేయాలని బిసిసిఐ ప్రకటించింది. కనీసం ఏడు టెస్టుమ్యాచ్‌లు లేదా 30 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, పది వన్డేలు 20 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడి ఉండాలి. క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి దాదాపు ఐదేళ్లు పూరినత కావాలి. ఐదేళ్లపాటు ఏదైనా క్రికెట్‌కమిటీలో సభ్యుడుగా ఉన్న వ్యక్తి దరఖాస్తుచేసుకునేందుకు అర్హత ఉండదని బిసిసిఐ ప్రకటించింది.

# వాణిజ్యం


## జియో ఫైనాన్షియల్ రాబడులు రూ.608 కోట్లు

**ముంబై, జనవరి 16:** నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ తన మూడవ త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్-ఆధారిత కంపెనీ వారి క్వార్టర్-ఆన్-క్వార్టర్ నికర లాభాలలో 56శాతం క్షీణతను నమోదు చేసింది. సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ త్రైమాసిక ఆదాయం రూ.608.04 కోట్ల నుంచి రూ.413.61 కోట్లకు చేరింది. అంటే 32శాతం పడిపోయింది. డిసెంబర్ 2023తో ముగిసిన తొమ్మిది నెలల కాలంలో మార్చి 2023తో ముగిసే ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ ఆర్థిక పనితీరులో గణనీయమైన వృద్ధిని సాధించింది. తొమ్మిది నెలల కాలంలో కంపెనీ నికర లాభం రూ.32.25 కోట్ల నుంచి రూ.1,293.92కి పెరిగింది. ఆదాయంపరంగా జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ మార్చి 2023తో ముగిసిన సంవత్సరంలో రూ.41.63 కోట్ల ఆదాయం నుంచి డిసెంబర్ 2023 నాటికి రూ.1,435.78 కోట్లకు గణనీయంగా పెరిగింది. సెప్టెంబర్ 2023తో ముగిసిన త్రైమాసికంలో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ నికర వడ్డీ ఆదాయం 44శాతం పెరిగింది. తొమ్మిది నెలల వ్యవధిలో కంపెనీ ఎన్ఐఐ పెరిగింది. ఇది మార్చి 2023లో రూ.38.34 కోట్ల నుంచి 2023 డిసెంబర్‌లో రూ.657 కోట్లకు చేరింది. ఆగస్టు 2023లో స్టాక్ ఎక్స్ఛేంజ్ లిస్టింగ్ తర్వాత ఇది జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ రెండవ ఆర్థిక నివేదిక. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి డీమెర్జ్ తర్వాత జియో ఫైనాన్షియల్ వినియోగదారుల ఫైనాన్స్, అసెట్ మేనేజ్‌మెంట్, బీమా వంటి బహుళ రంగాలలో విస్తరించాలని చూస్తోంది. రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, కంపెనీ డైరెక్టర్ల బోర్డు రూపాలీ అధికారి సావంతను గ్రూప్ హెడ్ ఆఫన ఇంటర్నల్ ఆడిట్‌గా సుధీర్ రెడ్డి గోవుల గ్రూప్ చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌గా నియామకానికి ఆమోదం తెలిపినట్లు తెలిసింది. జియో ఫైనాన్షియల్ షేరు ధర బిఎస్‌ఇలో 4.55 శాతం పెరిగి ఒక్కో షేరుకు రూ.266.80 వద్ద ముగిసింది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 199 క్షీణించి 73,128 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 65 పాయింట్లు నష్టపోయి22,032 పాయింట్ల వద్ద నిలిచింది. టైటాన్, టాటా స్టీల్, టిసిఎస్, మారుతిసుజుకి, ఐటిసి, ఎల్‌అండ్‌టి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హిందుస్థాన్ యూనిలీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎస్‌బిఐఎన్, బజాజ్ ఫైనాన్స్, భారతీఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్ సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎంఅండ్ఎం, టిసిఎస్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్,ఎన్‌టిపిసి, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అల్ఫా జిసిసి హోల్డింగ్స్‌కు గల్ఫ్ కో-ఆపరేషన్ కౌన్సిల్ (జిసిసి) వ్యాపారంలో వాటా విక్రయం ముగింపు దశకు చేరుకోవడంతో ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ షేర్లు 10శాతం పెరిగాయి. నిఫ్టీలో టాటా లూజర్స్‌లో దివీస్ లేబొ రేటరీస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, విప్రో, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఉన్నాయి. అయితే బిపిసిఎల్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఐటిసి, హిండాల్కో ఇండస్ట్రీస్ లాభపడ్డాయి. మెటల్, చమురు, గ్యాస్ సూచీలు దాదాపు ఒక శాతం పెరగ్గా, పవర్, రియాల్టీ, హెల్త్‌కేర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఒక్కొక్కటి 0.5-1.5 శాతం తగ్గాయి. బిఎస్‌ఇ మిడ్ క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.3శాతం చొప్పున నష్టపోయాయి. 2023లో దుబాయ్‌కి చెందిన ఆస్టర్ డిఎం హెల్త్‌కేర్ జిసిసిప్రాంతంలో తనవ్యాపారాన్ని ఆల్ఫా జిసిసి హోల్డింగ్స్‌కు 1.01 బిలియన్లకు విక్రయించడానికి ఆమోదించింది. ఇందులో 903 మిలియన్ డాలర్లు డీల్ ముగింపు సమయంలో అందుతాయి.



## జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ లిస్టింగ్ భేష్

**ముంబై, జనవరి 16:** కొత్త సంవత్సరంలో ఐపిఒకి వచ్చిన తొలి కంపెనీ జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ షేర్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర రూ.331తో పోలిస్తే బిఎస్‌ఇలో షేరు 12.38 శాతం లాభంతో రూ.372 వద్ద ట్రేడింగ్ మొదలు పెట్టింది. ఎన్ఎస్ఇలో 11.78 శాతం ప్రీమియంతో రూ.370 వద్ద అరంగేట్రం చేసింది. గత గురువారం ముగిసిన ఈ ఐపిఒకి 38.53 రెట్ల స్పందన లభించింది. రూ.వెయ్యి కోట్ల సమీకరణ లక్ష్యంతో జ్యోతి సిఎన్‌సి ఐపిఒకి వచ్చింది. ధరల శ్రేణిని రూ.315-331గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 45 షేర్లకు రూ.14,895 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన షేర్లు అలాట్ అయిన వారు లిస్టింగ్‌లో ఒక్కోలాట్‌పై రూ.1,755 లాభం పొందారు. ఈపబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ చేశారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లను అందుబాటులో ఉంచలేదు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. 'కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్' యంత్రాలను తయారు చేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంత పురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేస్, ఎంబిడిఎ, యూనిపార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, టాటా సికోర్స్కి ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టెక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యోతి సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి.




## ఎప్యాక్ డ్యూరబుల్ ఐపిఒ

**ముంబై, జనవరి 16:** ఉత్తరప్రదేశ్ ఆధారిత ఎప్యాక్ డ్యూరబుల్ ఐపిఒ శుక్రవారం ప్రారంభం కానుంది. ఈ ఐపిఒ ద్వారా మొత్తం రూ.640.05 కోట్లను సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో రూ.400 కోట్ల విలువైన తాజా షేర్లు జారీ చేయనున్నారు. రూ.240.05 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జారీచేస్తారు. యాంకర్ ఇన్వెస్టర్లు జనవరి 18న షేర్లు కేటాయించనున్నారు. కంపెనీ షేర్ కేటాయింపు తేదీని జనవరి 24, 2024గా నిర్ణయించింది. విజయవంతం కాని పెట్టుబడిదారులు జనవరి 24న వాపసు పొందుతారు. జనవరి 25న మాత్రమే డీమ్యాట్ ఖాతాకు షేర్లు బదలీ చేస్తారు. జనవరి 29న బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో షేర్లు లిస్ట్ కానున్నాయి. మంగళవారం ఐపిఒ ప్రైస్ బ్యాండ్‌ను కంపెనీ నిర్ణయించింది. ప్రైస్ బ్యాండ్ రూ.218 నుంచి రూ.230 మధ్య ఉంటుంది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒకేసారి కనీసం 65 షేర్లను కొనుగోలు చేయవచ్చు. గరిష్ఠ పరిమితి 13 లాట్‌లు అంటే 845 షేర్లుగా నిర్ణయించారు. అటువంటి పరిస్థితిలో రిటైల్ పెట్టుబడిదారులు ఈ ఐపిఒలో రూ.14,950 నుంచి గరిష్టంగా రూ.1,94,350 వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఇష్యూలో రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం కేటాయించారు. అదే సమయంలో గరిష్టంగా 50శాతం వాటా క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ కొనుగోలుదారుల కోసం రిజర్వ్ చేశారు. మొత్తం 15శాతం షేర్ అధిక నికర విలువ కలిగిన వ్యక్తుల కోసం రిజర్వ్ చేశారు. ఎప్యాక్ డ్యూరబుల్ బ్లూస్టార్, డైకిన్ ఎయిర్‌కండిషనింగ్, వోల్టాస్, హెయిర్ అప్లయెన్సెస్ వంటి అనేక ఎసి తయారీ కంపెనీలకు విడిభాగాలను తయారుచేస్తుంది. ఇది కాకుండా ఇది ఇండక్షన్ కుక్‌టాప్‌లు, మిక్సర్-గ్రైండర్, వాటర్ డిస్పెన్సర్ మొదలైన భాగాలను కూడా తయారు చేస్తుంది. కంపెనీ ఐపిఒ ద్వారా సేకరించిన డబ్బును రుణాన్ని తిరిగి చెల్లించడానికి అలాగే దాని కార్పొరేట్ లక్ష్యాలను నెరవేర్చడానికి ఉపయోగిస్తుంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ లాభం 83.40 శాతం పెరిగి రూ.32 కోట్లకు చేరుకుంది.




## మెడి అసిస్ట్ ఐపిఒకు భారీ స్పందన..

**ముంబై, జనవరి 16:** మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ కు భారీ స్పందన వస్తోంది. రెండవ రోజు నిమిషాల్లోనే మెడి అసిస్ట్ ఐపిఒ రిటైల్ విభాగం పూర్తిగా సబ్‌స్క్రైబ్‌అయింది. మెడి అసిస్ట్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ స్టేస్ 68 రెట్లుగా ఉంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ మొదటి రోజున నెమ్మదిగా ప్రారంభమైంది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ జనవరి 12న రూ.351.47 కోట్లను సమీకరించింది. 35 యాంకర్ ఇన్వెస్టర్లకు 84,08,449 ఈక్విటీ షేర్లను కేటాయించింది. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ రూ.5 ముఖ విలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేర్‌కు రూ.397 నుంచి రూ.418 వరకు నిర్ణయించారు. మెడి అసిస్ట్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ సోమవారం ప్రారంభమైంది. ఇది బుధవారంతో ముగుస్తుంది. 2వ రోజు మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల భాగం 1.11 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ భాగం 57శాతం సబ్‌స్క్రైబ్ అయింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులు పోర్షన్ ఇంకా పూర్తికాలేదు. మెడి అసిస్ట్ ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల భాగానికి ఈ విభాగంలో ఆఫర్‌పై 98,09,859 షేర్లకు వ్యతిరేకంగా 1,08,51,190 షేర్లకు బిడ్లు వచ్చాయి. మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపిఒ యొక్క నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగానికి ఈ విభాగంలో ఆఫర్‌పై 42,04,226 నుంచి 23,95,400 షేర్లకు బిడ్లు వచ్చాయి.




## రెండు కంపెనీలను కొనుగోలు చేసిన టాటా

**ముంబై, జనవరి 16:** టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ లిమిటెడ్ తన రూ.7వేల కోట్ల కేపిటల్ ఫుడ్స్, ఆర్గానిక్ ఇండియా కొనుగోళ్లకు నిధులు సమకూర్చడానికి రూ.3,500 కోట్ల హక్కుల ఇష్యూను ప్రకటించే అవకాశం ఉందని ఒక నివేదిక తెలిపింది. టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ తన పోర్ట్‌ఫోలియోను పెంచుకోవడానికి మెగా కొనుగోళ్లను ప్రకటించిన విషయం విదితమే. కేపిటల్ గూడ్స్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేటగిరీల మొత్తం పరిమాణం రూ.21,400 కోట్లుగా అంచనా వేశారు. ఆర్గానిక్ ఫుడ్స్, ప్రధానంగా సేంద్రీయ ఆహారం, పానీయాల ఉత్పత్తులలో ఆరోగ్యం, సంరక్షణ వేదికను రూపొందించడానికి వీలు కల్పిస్తుందని టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ లిమిటెడ్ తెలిపింది. చింగ్స్ సీక్రెట్, స్మిత్ అండ్ జోన్స్ బ్రాండ్‌ల యజమాని కేపిటల్ ఫుడ్స్ 100 శాతం ఈక్విటీ షేర్లను 5,100 కోట్ల రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ప్రకటించిన విషయంవిదితమే. లక్ష్య కంపెనీలో 75శాతం వాటాను కొనుగోలు చేసేందుకు కంపెనీ అంగీకరించింది. 25శాతం వాటాను 3 సంవత్సరాల లోగా స్వాధీనం చేసుకోనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సంస్థ 2025-26 ఆడిట్ చేయబడిన ఫైనాన్షియల్స్‌తో లింక్ చేయబడిన షేర్‌హోల్డర్‌లకు అదనపు సంపాదనతో పాటు, రూ.1,900 కోట్ల ఎంటర్‌ప్రైజ్ విలువతో, ఫాబిండియా-మద్దతుగల ఆర్గానిక్ ఇండియాలో 100 శాతం వాటాను మొత్తం నగదు ఒప్పందంలో కొనుగోలు చేస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd